





epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం | fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

31-7-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 182 పేజీలు: 12 వెల: 6.50





ఒలింపిక్స్‌లో భారత్‌కు మరో పతకం

మనూ, సరబ్ జోడీకి కాంస్యం



## వయనాడులో ప్రకృతి విలయం

# 120 మందిపైగా వరద సమాధి

అటు కుండపోత.. ఇటు విరిగిపడిన కొండ చరియలు

నిశిరాత్రిలో ఏం జరుగుతుందో అర్థం కాని భయంకర పరిస్థితి

వందలాది ఇళ్లు నేలమట్టం

శిథిలాల కింద కొన్ని డజన్ల మంది

ఇంకా ఆచూకీ తెలియని వారు 600 మంది

వరదల్లో కొట్టుకుపోయిన టీ, కాఫీ తోటల కార్మికులు

సహాయక చర్యల్లో నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

రాష్ట్రపతి, ప్రధాని, పలు రాష్ట్రాల సిఎంల దిగ్భ్రాంతి

**వాయనాడు, జులై 30:** పచ్చని కనుమలతో కళకళలాడే కేరళ కకా వికలం అయింది. తేయాకు, రబ్బరుతోటలతో పాటుయాలకులు ఎక్కువగా పండించే రాష్ట్రంలో కురిసిన అతిభారీ వర్షాలు ఇపుడు జనజీవనాన్ని స్తంభింపచేసాయి. వందకుపైగా దినసరి కూలీనాలీ కుటుంబాలను ఛిద్రంచేసాయి. వాయనాడు జిల్లాలోనిమెప్పాడి, ముండక్కై, చురల్‌మలప్రాంతాల్లో హటాత్తుగా కొండచరియలు విరిగిపడటంతో దిగువభాగంలో ఉన్న ఇళ్లన్నీ నేలమట్టం అయ్యాయి. దీనికితోడు కురుస్తున్న భారీ వర్షాలకు భారీ వరదలు సంభవించడంతోప్రాణనష్టం అధికంగా ఉంది. వరదనీటిలో కొట్టుకుపోయిన మృతదేహాల ఆచూకీని గుర్తించేందుకు వైమానిక, నావికా, సైనిక దళాల సిబ్బంది రంగంలోకి దిగారు. మరోపక్క స్థానిక ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అదేపనిలో నిమగ్నంఅయ్యాయి. >>2



మంగళవారం శ్రీశైలం పదిగేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# శ్రీశైలం 10 గేట్లు ఎత్తివేత

భారీ వరదతో సాగర్‌వైపు దూసుకుపోతున్న కృష్ణమ్మ

పొంగిపొర్లుతున్న జూరాల, తుంగభద్ర

**శ్రీశైలంప్రాజెక్టు,జులై30,ప్రభాతవార్త:** శ్రీశైల మల్లన్న శీగన గంగమ్మ తల్లి ఎగిసి పడుతుంది. జలప్రవాహం బిరబిర తిరుగూతు రిజర్వాయర్‌కు చేరుతుంది. లక్షాలాది క్యూసెక్కుల నీరు పరుగు పరుగున జలసవ్వడి చేసుకుంటూ సాగివస్తుంది. ఎగువ జలాశయాలు నిండుకుండలను తలపించడంతో ఎగువన ఉన్నా జూరాల, తుంగభద్రలు పొంగిపొర్లాయి. ఈక్రమంలోనే నీటి ప్రవాహం పెరగడంతో శ్రీశైలం డ్యాంకు నీటిని విడుదల చేసారు. అత్యదిక క్యూసెక్కుల నీరు జలశయంకు వచ్చిచేరడంతో ఇంజనీర్లు ఎట్టకేలకు రెడియల్ క్రస్ట్‌గేట్లను సోమవారంనాడు తేరచి నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరిగింది. శ్రీశైలం డ్యాం నుండి గంగమ్మ ఉప్పొంగతూ యాత్రికులను కట్టిపడేస్తుంది. కదలిపోతున్న జల దారాలతో రిజర్వాయర్ పరిసర ప్రాంతాలన్ని వర్షపు జల్లుతో తడిసి ముద్దవతున్నాయి. ఈ సుందర దృశ్యం చూసేందుకు యాత్రికులు శ్రీశైలండ్యాం వద్దకు తరలివస్తున్నారు. వడివడిగా >>2

# గిరిజన సంక్షేమమే సర్కార్ లక్ష్యం



మంగళవారం గిరిజన,మహిళ సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

వారి ప్రాంతాల్లో డోలి మోతలు ఇక వినిపించకూడదు..

గిరిజన గర్భిణులకు వసతి గృహాలు

విద్య, వైద్యసదుపాయాలు పెంచుతాం

గిరిజన, మహిళాసంక్షేమంపై సిఎం చంద్రబాబు సమీక్ష

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** గిరిజనులను సామాన్య జీవనానికి దూరంగా ఉంచే పరిస్థితులు ఇక ముందు రాష్ట్రంలో ఉండవని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. గిరిజనుల సంక్షేమానికి నిర్దేశించిన ప్రతి సంక్షేమ పథకం అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు కనిపించకూడదన్నారు. వారి అత్యంత అందుబాటులో వైద్య,ఆరోగ్య వ్యవస్థలు అందుబాటులో ఉంచుతామన్నారు. గిరిజన,మహిళా సంక్షేమ శాఖలపై సీఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గిరిజనులకు విద్యా.వైద్యం.,సంక్షేమ పథకాలు అందించడంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ వ్యవస్థల విధ్వంసంతో గిరిజన ప్రజల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయాయన్నారు. అవసరమైన మౌళిక వసతులు కల్పించడం ద్వారా ఫీడర్ అంబులెన్స్‌లను తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలు లేకుండా చూడాలన్నారు. నిండు గర్భిణీలను ఆస్పత్రులు తీసుకుని వెళ్ళాలంటే తగిన రవాణా లేని దుస్థితుల్లో డోలీలపై మోసుకుని తీసుకుని వచ్చే పరిస్థితులున్నాయి. ఇక అవి ఉండవన్నారు. నెలలు నిండిన గర్భిణీల కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన గర్భిణీల వసతి గృహాలు మళ్ళీ ప్రారంభించాలన్నారు. తద్వారా గిరిజన మహిళలకు మేలు జరుగుతుందని చంద్రబాబు చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 2014 నుంచి 2019 మధ్య అమల్లో ఉన్న పథకాలను వైకాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గిరిజన విద్యార్థుల కోసం తెచ్చిన ఎన్టీఆర్ విద్యోన్నతి ,అంబేద్కర్ ఓవర్‌సీస్ విద్యానిధి, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్ పథకాలను నిర్వీర్యం చేసారని అన్నారు. అలాగే గిరిజనులకు వైద్యం కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్స్‌లను కుడా లేకుండా చేసారని పేర్కొన్నారు. అరకు కాఫీ అమ్మకాలు, మార్కెటింగ్‌పై సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాడు అరకు కాఫీని ప్రమోట్ చేసేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. తరువాత వచ్చిన ప్రభుత్వం అరకు కాఫీతో పాటు గిరిజనుల ఉత్పత్తుల అమ్మకాలపై దృష్టి పెట్టలేదన్నారు. ఈ విషయంలో సమగ్రమైన మార్పులు రావాలని గిరిజన ఉత్పత్తులకు జాతీయ.అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉందన్నారు. దాన్ని ఉపయోగించుకుంటే గిరిజను జీవితాల్లో మార్పులు తేవచ్చునన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఎంతో సారవంతమైన భూములు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాల్లో ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. తేనే, హార్టికల్చర్,కాఫీని ప్రోత్సహిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. గంజాయి అనేది గిరిజన ప్రాంతాలల్లో ఎక్కడా కనిపించకుండా చూడాలనది సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ట్రైకార్, జీపీసీ, ఐటిడిఎలు పూర్తిగా యాక్టివేట్ కావాలని సీఎం చంద్రబాబు >>2



జగన్ పిటిషన్‌పై

# విచారణ 3 వారాలు వాయిదా

ప్రతిపక్ష హోదా కేసు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కోసం ఎైకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది. ప్రతిపక్ష నేత హోదా ఇవ్వాలని స్పీకర్‌ను కోరినట్లు జగన్ తరపు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఈ మేరకు వివరాలు ఇవ్వాలని స్పీకర్ కార్యదర్శి, అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఏపీ అసెంబ్లీకి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 175 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 11 ఎంఎల్ఏలు వైకాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. మిగిలిన 164 స్థానాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు గెలుపొందారు. మొత్తం అభ్యర్థుల్లో 10శాతం స్థానాలు సంపాదించుకున్న వారికి మాత్రమే ప్రతిపక్ష హోదా లభిస్తోందని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. స్పీకరుసైతం ఇదే విషయాన్ని స్పష్టం చేసారు. చట్టసభల నిబంధనలను అనుసరించి వైకాంగ్రెస్‌కు ఫ్లోర్‌లీడరు అవకాశం లభిస్తోందని తెలిపారు. ఈ క్రమంలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలంటూ వైకాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం ఈ కేసును విచారించిన హైకోర్టు తదుపరి విచారణను >>2

# గంజాయిపై గట్టి నిఘా

అక్రమ రవాణా అరికట్టడానికి సిసి కెమెరాల ఏర్పాటు

ఐదు జిల్లాల్లో నియంత్రణకు చర్యలు

జిల్లా ఎస్పీలతో సమీక్ష జరిపిన హోంమంత్రి అనిత

గంజాయి వివరాలు చెప్తే బహుమతి ఇస్తాం: మంత్రి




మంగళవారం విశాఖలో జిల్లా ఎస్పీలతో సమీక్ష జరిపిన హోంమంత్రి అనిత

**విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త:** ఎక్కడ ఏం జరిగినా దాని వెనుక గంజాయి ఉందని ఏజెన్సీలో గంజా పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టాం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళవారం విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మీడియాతో మాట్లాడుతూ విశాఖ నుంచి అన్ని జిల్లా ఎస్పీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గంజాయి నివారణ మీద సమీక్ష నిర్వహించారు. గంజాయి నివారణకు అనేక చర్యలు తీసుకున్నామని వివరించారు. పోలీసు సంక్షేమం మీద సమీక్ష నిర్వహించారు. పోలీసు విభాగం ఇన్వెస్టిగేషన్ టూల్ లేవు ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉంటుందని తెలిపారు. ఈ ఐదు జిల్లాలో గంజా నియంత్రణకు కృషి చేస్తున్నాం అని , ఏజెన్సీలో గంజా పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టామని దానివలన కొంత క్రైమ్ రేటును తగ్గించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు రేపు జరుగుతున్న క్రైమ్‌లో గంజాయి ప్రధాన పాత్ర పోషిస్తున్నాదని తెలిపారు. గంజా నివారణ పై మంత్రి, గిరిజన శాఖమంత్రి, అబ్కారీ మంత్రి కలిసి ఈ ఉపసంఘం పని చేస్తుందన్నారు. గంజా వివరాలు ఇస్తే వారికి బహుమతి కూడా ఇస్తాం అని ప్రకటించాము అని తెలిపారు. అన్ని జిల్లాలో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం, మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం చాలా సీరియస్ గా అమలు అవుతోందన్నారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలు గుర్తించి వాటిని మీద పోలీసు దృష్టిపెట్టారు అన్నారు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి డ్రగ్స్ సేవించిన వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు లేవు అని తెలిపారు. గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం చేశారని అన్నారు. ఐదేళ్లలో ఆధునాతన పరికరాలు వాహనాలు నిర్వహణ లేదు అని అన్నారు. పోలీసు వ్యవస్థ మళ్ళీ పటిష్టంగా పని చేస్తున్నారని వివరించారు. సోషల్ మీడియాలో హోంశాఖ మీద , హోం మంత్రి నాపై బురద జల్లు కార్యక్రమం చేపట్టారని ఆవేదన వ్యక్తం >>2

# ఓటాన్ అకౌంట్‌పై ఆర్డినెన్స్ జారీ

రూ.1.30లక్షల కోట్ల మేర ప్రతిపాదనలు

ఆగస్టు 15 నుంచి అన్నా క్యాంటీన్లు, రోడ్లు మరమ్మతులకు రూ.1100కోట్లు

40 విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లు ఆమోదం వచ్చే విధంగా ఆర్డినెన్స్

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను మంగళవారం రాత్రి జారీ చేసింది. సీఎం చంద్రబాబు నాయుడు అన్‌లైన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ప్రతిపాదించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం మంత్రులను ఆమోదం తీసుకుంది. సుమారు రూ.1.30లక్షల కోట్ల మేర ప్రతిపాదనతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు ఆర్డినెన్స్‌కు జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వం నాలుగునెలల కాలపరిమితి శాసనసభలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్టుకు ఈ నెల31(రేపటికి) ముగియనుండటంతో ఓటాన్ అకౌంట్ ఆర్డినెన్సు జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం ఏపీ గవర్నర్ జస్టిస్‌అబ్దుల్ నశీర్‌కు పంపుతుంది. బహుశా ఈ రాత్రికే ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు రాష్ట్ర గవర్నర్ ఆమోదం లభించే అవకాశం ఉంది. రాష్ట్ర చరిత్రలో ఒకే ఏడాది వరుసగా రెండు పర్యా >>2



ప్రజల సమస్యలు స్వయంగా వింటున్న పవన్

# డిప్యూటీ సీఎం పవన్ బిజీ,బిజీ

ప్రజాసమస్యల పరిష్కారంలో తలమునకలు

**విజయవాడ,,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీజీబీజీగా ఉంటున్నారు. ఆయనకు సమస్యలు చెప్పుకొనేందుకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన బాధితులను స్వయంగా కలిసి వారి బాధలు వినిపించారు. వైసీపీ నాయకుల కబ్జాలు, గత ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ఒప్పంద ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ పవన్ కళ్యాణ్ కి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యల సత్వర పరిష్కారానికి సం బంధిత విభాగాల అధికారులతో మాట్లాడుతానని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి.కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులను తమను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఐదుగురు స్టాఫ్ నర్సులను నియమించేలా చూడాలని కోరారు. కాంట్రాక్ట్ నర్సింగ్ ఉద్యోగులకు బీమా కల్పించడంతో పాటు పరస్పర అంగీకార బదిలీలు అమలు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. వైసీపీ నాయకులు తన తండ్రికి చెందిన ఎకరన్నర >>2



వయనాడ్‌లో ప్రకృతి విలయానికి ఒరిగిపోయిన భవనాలు



వయనాడ్‌లో మృతదేహాలను తరలిస్తున్న ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు

# 120 మందిపైగా వరద సమాధి

>> ఇప్పటివరకూ 107 మంది మృతిచెందినట్లు రాష్ట్ర రెవెన్యూశాఖ అధికారికంగా ప్రకటించింది. తొలిసారిగా అర్ధరాత్రి దాటాక ఒంటిగంట ప్రాంతంలోముండకై ప్రాంతంలో కొండచరియలు విరిగి పడ్డాయి. సమాచారం అందుకున్న సహాయ సిబ్బంది వెంటనే అక్కడకువెళ్లి బాధితులను సమీపంలోని చురల్‌మల స్కూలువద్దకు సహాయ శిబిరానికి తరలించారు. తెల్లవారుజామున నాలుగు గంటలకు ఈస్కూలు సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి, దీనితో ఈశిబిరంతో పాటు పరిసరాల ఇళ్లు, దుకాణాలు కూడా భారీ వర్షాలకు బుర దనీటిలో కొట్టుకునిపోయాయి. ఇళ్లు నేలమట్టం కావడం తోపాటు అనేక వాహనాలు కొట్టుకునిపోయాయి. చురల్ మలలో కొంతభాగం తుడిచిపెట్టుకునిపోయింది. అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని సాయం కోసం ఆర్తనాదాలు చేస్తున్నారు. వీరిని కాపాడేందుకు సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. ఇదిలా ఉంటే ముండకైలో మంగళవారం మధ్యాహ్నాం మరోసారి కొండచ రియలు విరిగిపడ్డాయి. దీనితో వరదలు, సంబంధిత బురదలో వందలమొది కొట్టుకునిపోయినట్లు సమాచారం. వారి ఆచూకీ కోసం సహాయ బృందాలు గాలిస్తున్నాయి. డ్రోన్లు, జాగి లాలతో అన్వేషణ సాగిస్తున్నారు. ఒకేరోజు అర్ధరాత్రి, తెల్ల వారుఝామున రెండుసార్లు విరిగిపడటంతో 400కుపైగా కుటుంబాలపై ఈ ప్రభావం పడింది. చాలామంది ఆచూకీ తెలి యడంలేదు. విపత్తుపై ఇంకా పూర్తి అంచనాకు రాలేమని అధికారులు చెపుతున్నారు. ఒక వంతెన కూలిపోవడంతో అత్తమల, చురల్‌మలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆగ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

**వరదల్లో 600 వలసకార్మికులెక్కడ?**

కేరళలోని కొండప్రాంతాల్లో సాగుచేసే తేయాకు, కాఫీ తోటల్లో పనులకోసం పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాలనుంచి ఎక్కువమంది కార్మికులు పనులకోసం వచ్చి ఇక్కడే స్థిరనివాసాలు ఏర్పాటుచేసుకుని జీవిస్తారు. స్థానిక హారిసన్ మలయాళీ ప్లాంటేషన్‌లో పనిచేయడానికి 600 మంది కార్మికులు వచ్చారు. వీరంతా ముండకై ప్రాంతంలోనే ఉంటున్నారు. కంపెనీ జనరల్‌మేనేజర్ బెనిల్‌జోన్స్ మాట్లాడుతూ మా కార్మికులతో ఇప్పటివరకూ సంప్రదించలేక పోయామని దీనికితోడు మొబైల్‌ఫోన్ నెట్‌వర్క్‌లు కూడా పనిచేయడంలేదని ఆందోలన వ్యక్తంచేసారు. ఈప్రాంతంలోని నాలుగు వీధుల్లో 65 కుటుంబాలు నివాసం ఉంటాయని, వీటిపైనే కొండచరియలు విరిగిపడ్డాయని స్థానికులు చెపుతున్నారు. ఆ మొత్తం ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ఈప్రాంతంలో మొబైల్‌నెట్‌వర్క్ కూడా పనిచేయకపోవడంతో వారిఆచూకీ కష్టం అవుతున్నట్లు చెపుతున్నారు. అలాగే వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో చాలా మృతదేహాలు మలప్పురం చలియార్‌నదిలో తేలియాడుతూ వస్తున్నట్లు స్థానికులు చెప్పారు. సంఘటన ప్రాంతానికి కొద్దిదూరంలో 11 మృతదేహాలను స్వాధీనంచేసుకున్నారు. వీరిలో ఒక మూడేళ్ల నేపాలి పాప కూడా ఉండటం అందరినీ కలిచివేసింది. అలాగే అటవీప్రాం తంలోకి ఐదు మృతదేహాలు కొట్టుకువచ్చాయి. ముండకై ప్రాంతంలో ఊహించిన పరిస్థితికంటే మరింత భయానకంగా ఉందని ఎమ్మెల్యేలు ఐసి బాలకృష్ణన్, టి.సిద్ధిఖీలు తెలిపారు.



బాధితులను తరలిస్తున్న సైనికుడు



సహాయక చర్యల్లో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్



సహాయక చర్యల్లో ఆర్మీ జవాన్లు

## 3 వారాలు వాయిదా

>> మూడు వారాలకు వాయిదావేసింది.

**విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి హైకోర్టులో చుక్కెదురు:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైంది. విశాఖ జిల్లా భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో నిర్మించిన కాంక్రీట్ ప్రహరీ కూల్చివేత విషయంలో స్టేటస్‌కో ఇవ్వాలని నేహ హైకోర్టును ఆశ్రయించారు.విచారించిన కోర్టు ఈ దశలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. అక్కడి నిర్మాణాలను నిలుపుదల చేస్తూ,అక్రమ కట్టాడాలపై చర్యలు తీసుకోవాలంటూ ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులు అమలులో ఉన్నంత కాలం తాము మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని జస్టిస్.బి.కృష్ణమోహన్ నేతృత్వంలోని ఏక సభ్య ధర్మాసనం తెల్చి చెప్పింది.,గత ఉత్తర్వుల సవరణ కోసం అభ్యర్ధన చేసుకోవచ్చని సూచించింది.నేహారెడ్డి వ్యాజ్యంలో విశాఖ జనసేన కార్పోరేటర్ మూర్తి యాదవ్ ప్రతివాదిగా చేరేందుకు అనుమతి నిచ్చిన న్యాయస్దానం కౌంటన్ దాఖలుకు ఆదే శిస్తూ విచారణను వారం రోజులు వాయిదా వేసింది.





మంగళవారం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో యుఎస్ కాన్సల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ భేటీ దృశ్యం

## డి.సిఎం పవన్ తో యుఎస్ కాన్సల్ జనరల్ భేటీ

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో యూ.ఎస్. కాన్సల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినందున అభినందనలు తెలియచేసి జ్ఞాపిక అందచేశారు. మంగళవారం ఉదయం మంగళగిరిలోని పవన్ కళ్యాణ్ నివాసంలో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జెన్నిఫర్ లార్సన్‌నీ, ఆమె బృందాన్ని పవన్ కళ్యాణ్ సత్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులకు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వంతో కూడిన ప్రభుత్వ పాలన ఉందని, పెట్టుబడులను ప్రోత్సహించే సానుకూల దృక్పథం తమ ప్రభుత్వంలో ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకునే నైపుణ్యం కలిగిన యువత రాష్ట్రంలో ఉన్నారని, వారి ప్రతిభకు తగిన అవకాశాలు అందించడంలోనూ, ఉన్నత విద్యకు అమెరికా వెళ్లేవారికీ తగిన సహకారం, మార్గనిర్దేశనం అందించాలని కోరారు. పర్యావరణహితమైన కార్యక్రమాలకు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో యూ.ఎస్, కాన్సల్ పొలిటికల్, ఎకనామిక్స్ విభాగం చీఫ్ ఫ్రాంక్ టాలుటో, ఆ విభాగం ప్రతినిధులు మాలి కారే, సీబప్రసాద్ త్రిపాఠి పాల్గొన్నారు.

## ఓటాన్ అకౌంట్‌పై ఆర్డినెన్స్ జారీ

>> యాలు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆమోదించడం ఇదే ప్రథమం.నాలుగునెలల కాలానికి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సులో సుమారు 1.30లక్షల కోట్లు ప్రతిపాదనలు చేసారు.40 విభాగాలకు చెందిన డిమాండ్లు, గ్రాంట్లుకు ఆమోదం వచ్చే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆర్డినెన్సు జీవో జారీ చేసింది.అన్న క్యాంటీన్లు నిర్మాణం, రోడ్లు మరమ్మత్తులు సహా కొన్ని అత్యావసర విభాగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు. రోడ్లు మరమ్మత్తులకు రూ.1100కోట్లు మేర ఖర్చు అవవుతుందని అధికారులు అంచనా వేసారు.ఆగస్టు 15 ఉంచి అన్నా క్యాంటీన్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుంది. కొన్ని కీలక పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లుకు నిధులు కేటాయించినట్లు సమాచారం.ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వచ్చేందుకు మరో రెండు నెలలు సమయం పడుతుందని ప్రభుత్వం భావి స్తోంది. అందువలన సెప్టెంబరులో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది.

## డిప్యూటీ సిఎం పవన్ బిజీ,బిజీ

>>భూమిని కబ్జా చేయడంతో పాటు సగానికి పైగా అమ్మేసి సొమ్ము చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం భావరాజుపాలెం కు చెందిన కృష్ణవేణి అనే మహిళ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. తమ భూమి తమకు వచ్చేలా న్యాయం చేయాలని కోరారు.తమ కుమారుడిని తన స్నేహితులే హత్య చేసి రోడ్డు మీద పడేశారని అయితే పోలీసులు దానిని అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి క్లోజ్ చేశారని చోడవరానికి చెందిన శ్రీమతి సోమాదుల కృప అనే మహిళ తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపేలా పోలీసులను ఆదేశించాలని పవన కళ్యాణ్‌ని కోరింది. విజయవాడ రాజరాజేశ్వరిపేటకు చెందిన పలువురు మహిళలు తమకు సొంత ఇల్లు లేదని, రేషన్ కార్డు లేదని, ఒంటరి మహిళ పెన్షన్ రావడం లేదని శ్రీ పవన్ కళ్యాణ్ ని విన్నవించుకున్నారు. అంతకు ముందు విజయవాడలోని క్యాంపు కార్యాలయం దగ్గరా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలకు చెందిన శ్రీమతి నిమ్మగడ్డ అనురాధ అనే మహిళ స్థానిక పంచాయతీలోని అవకతవకలపై ఆర్టీఐ ద్వారా సేకరించిన సమాచారాన్ని అందించారు. సీనియర్ సిటిజన్స్ తమ సమస్యలను వివరించారు.

## గిరిజన సంక్షేమమే సర్కార్ లక్ష్యం

>> అన్నారు.ఈ సంస్థల కార్యకలపాల వేగం పెంచాలని సూచించారు.వచ్చే నెలల్లో జరిగే అంతర్జాతీయ గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. కేంద్రం గిరిజనుల కోసం అమలు చేసే సథకాలపై కసరత్తు చేసి, రాష్ట్రానికి నిధులు సాధించే ప్రణాళికలతో రావాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశిం చారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములు ఆయా సంటలకు వస్తున్న ఆదాయం, అలాగే గిరిజన ఉత్పత్తుల ఇతర పనుల ద్వారా తలసరి ఆదాయంపై సమగ్ర వివరాలతో రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. గిరిజన ప్రాంతాల నుంచి గంజాయి ఉత్పత్తిని,రవాణాను నియంత్రించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు.ఉత్పత్తిదారులను, రవాణాదారులను ఉక్కుపాదంతో అణచివేయాలన్నారు.గిరిజన ప్రాంతాల్లో రహస్యంగా కొందరు చేస్తున్న గంజాయిపంట సాగు ఉత్పత్తిపై అధికారులు దృష్టిపెట్టాలన్నారు.టాస్క్‌ఫోర్సు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ గంజాయిని పూర్తిగా నిర్మూలించాలన్నారు.గిరిజన ప్రాంతాల మహిళలకు, శిశువులకు పోషకాహారం కచ్చితంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ ప్రాంతాల్లో రవాణా వ్యవస్థను మెరుగుపర్చడంతో పాటుగా,విద్యాసంస్థల పనితీరును మెరుగుపర్చాలన్నారు.గిరిజన గ్రామాల్లో విద్యా వ్యవస్థ పటిష్టంగా ఉండాలన్నారు. గిరిజనుల సంక్షేమానికి తాము అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామన్నారు.ఎక్కడా వారి సంక్షేమం విషయంలో అలసత్వం చోటు చేసుకుంటే సహించమన్నారు.వారికి విద్యా,వైద్యం,ఆరోగ్యం విషయంలో నిర్దేశిత కార్యక్రమాలన్ని పకడ్బందిగా జరగాలన్నారు.మహిళా సంక్షేమ కార్యక్రమాలను ఒక నిర్దిష్ట ప్రణాళికతో అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా గర్భిణీలకు పోషకాహారం,మహిళల్లో కీలకంగా గమనించిన రక్తహీనత ఇతర సమస్యలను పరిష్కరించే దిశలో చర్యలుండాలన్నారు.ఎక్కడా ఆయా సంక్షేమ పథకాల విష యంలో రాజీ జరగకూడదన్నారు.గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి తదితరులు ఈ సమీక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంజాయిపై గట్టి నిఘా

>> చేశారు. మా ప్రభుత్వం వచ్చాక శాఖ పని తీరు మీద గత ఐదేళ్ల ప్రభుత్వ విఫల విధానం మీద నేను మాట్లాడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పోలీసులకు సం క్షేమం పై దృష్టి పెట్టాం అని , పోలీసు అంటే భయం కాదు పోలీసు అంటే భద్రత అని భరోసా రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మా కూటమి ప్రభుత్వ నేర నియంత్రణ చేస్తుందని, మహిళా భద్రత మీద మరింత పట ిష్టంగా పనిచేస్తున్నాం అని అన్నారు. తిరిగి మళ్ళీ గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందని వివరించారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తాం, గత ప్రభుత్వంలో సరెండర్ లీవ్లు ఇవ్వకుండా చేశారని ఆక్షేపిం చారు. మా కూటమి ప్రభుత్వంలో సరెండర్ లీవ్లు నిధులిస్తాం అని అన్నారు. చివరికి ఎన్నిక సమయంలో పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకునే సంప్రదాయాన్ని అలవరుచుకున్నాం అని అన్నారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం మన రాష్ట్రమే నని తెలిపారు. వైకాపా ప్రభుత్వం హాయంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టంలేక కట్టడం మానేశారని అన్నారు. సోషల్ మీడియాపై దృష్టి పెడతాం అని తెలిపారు. ఢిల్లీలో ప్రతిపక్ష నేతను దాడి జరిగిన 36మంది పేర్లు అడిగితే పారి పోయారని వివరించారు. వైకాపా ప్రభుత్వ హయంలో రఘురామకృష్ణరాజు మీదు గౌతు శిరీష మీద రాజద్రోహం కేసులు పెట్టారని గుర్తుచేశారు. ఇప్పటికి ఇంత తప్పులు మాట్లాడుతున్న ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రజలే నిర్ణయించాలని కోరారు.

## శ్రీశైలం పది గేట్లు ఎత్తివేత

>> నాగార్జునుని చెంతకు తరలి వెళ్తు సందర్శకులను చిరుజల్లులతో పలరిస్తుంది. సోమవారంనాడు ఇంజనీర్లు మూడు గేట్లను తెరచి నీటిని విడుదల చేయడం జరిగితే అదికాస్త మంగళవారం రోజుకు ఎగువ పరివాహక ప్రాంతాల నుండి వరద నీరు మరింత పోటేత్తడంతో జలశయం అధికారుల క్రస్ట్‌గేట్ల సంఖా ్యను పెంచి నీటిని దిగువకు సాగనంపుతున్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి ఒక్కొక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 1,91,387 క్యూసెక్యూల నీరు,రెండు విధ్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 60,999 క్యూసెక్యుల నీరు మొత్తం 2,52,386 క్యూసెక్యుల నీటిని దిగువకు విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎగువ పరివాహ ప్రాంతమైన జూరాల గేట్ల ద్వారా 2,61,543 క్యూస్యెక్యుల నీరు,విద్యుత్ ఉత్పత్తి గుండా 19,653 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి 1,07,246 క్యూసెక్యుల నీరు,మొత్తం శ్రీశైలం డ్యాంకు ఇన్‌ఫ్లోగా 3,88,460 క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుంది. కాగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు డ్యాం నీటిమట్టం 883.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్ధ్యం 207.4103 టియంసిలుగా నమొదు అయింది.లక్షాలాది క్యూసెక్యుల నీరు జలశయంకు వచ్చిచేరుతుండడంతో ఇంజనీర్లు ఎప్పటికప్పుడు అంచన వేస్తు డ్యాం క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచుతున్నారు.డ్యాంకు వస్తున్న ఇన్‌ఫ్లో 3,88,460 క్యూసెక్యుల నీరు ఉండగా,నీటి విడుదల 2,52,386 క్యూసెక్యుల నీరు విడుదల అవుతుంది.

## వారం - వర్జ్యం

తేది : 31-07-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
ఏకాదశి మ.3.56
రోహిణి ఉ.10.12
వర్జ్యం మ.3.50-5.27
దు.ఉ.11.56-12.48
శుభసమయం : ఉ.9.15-9.50, సా.5.40-6.10
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**వృషభం:** ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తాయి. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మిథునం:** ఆస్తి తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :**కొత్త మిత్రుల పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:**కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. రుణాలు తీరుస్తారు.

**కన్య :** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు.

**తుల :** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**వృశ్చికం:** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. వాహన యోగం. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 236629
2nd Prize Rs.7000/- 96766
3rd Prize Rs.3500/-
08080 38731 52774 63691 74771
78907 81870 83179 89102 89275
4th Prize Rs.200/-
0076 0104 0602 1406 2427
3684 3736 4243 6028 6112
5th Prize Rs.100/-
0721 1701 3170 4852 6130
6206 6624 7586 7655 8473
6th Prize Rs.50/-
0091 1812 3164 4529 5771 7756
0264 1868 3425 4571 5924 7982
0578 2064 3567 4720 5971 8114
0581 2069 3739 4812 5979 8260
0596 2209 3771 5025 6105 8354
0633 2342 3826 5046 6261 8550
0697 2518 3854 5050 6314 8716
0714 2563 3948 5199 6908 8800
0753 2588 3961 5255 6933 8842
0775 2825 4002 5263 6958 8850
0897 2846 4042 5300 6974 9074
0955 3061 4187 5328 7168 9453
1005 3079 4203 5443 7257 9704
1006 3081 4229 5555 7293 9799
1026 3082 4277 5600 7316 9864
1282 3098 4394 5686 7391
1567 3129 4465 5760 7581

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 529734
2nd Prize Rs.7000/- 31531
3rd Prize Rs.3500/-
01999 04291 27328 34341 41225
42713 57728 61222 63662 95740
4th Prize Rs.200/-
2039 2451 3032 3974 4218
4495 4511 7891 8419 8629
5th Prize Rs.100/-
0550 1204 1636 1952 2777
3826 4275 8258 8507 9697
6th Prize Rs.50/-
0346 1880 3614 5436 7389 8608
0489 2078 3628 5598 7465 8639
0536 2198 3629 5697 7467 8826
0543 2215 3733 5836 7502 8855
0545 2385 3762 6233 7534 8929
0615 2543 3983 6261 7578 8967
0718 2804 4015 6314 7589 9023
0762 2856 4582 6483 7621 9115
0794 2863 4598 6660 7797 9472
0843 2873 4680 6715 7841 9550
0888 2910 4682 6758 7886 9706
1021 2988 5031 7063 8000 9732
1211 3084 5105 7068 8299 9805
1612 3178 5188 7095 8312 9873
1666 3180 5239 7131 8322 9922
1677 3221 5263 7292 8498
1702 3423 5355 7350 8560

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 547796
2nd Prize Rs.7000/- 03841
3rd Prize Rs.3500/-
04974 07684 11582 24248 24707
45978 49229 81060 83915 98321
4th Prize Rs.200/-
1558 2347 4489 4915 5938
6307 6871 7240 9170 9290
5th Prize Rs.100/-
0123 1016 1488 3041 3294
5949 6895 7794 8167 8623
6th Prize Rs.50/-
0168 1838 4056 5955 7234 8331
0252 1890 4264 5979 7293 8407
0315 2278 4295 6076 7409 8593
0343 2468 4416 6270 7416 8661
0501 2514 4614 6278 7419 8869
0658 2518 4622 6342 7467 8930
0671 2552 4982 6369 7470 8947
0676 2660 5111 6508 7495 8952
1412 2665 5128 6523 7668 9416
1428 2756 5304 6716 7702 9527
1429 2928 5375 6746 7823 9534
1530 3196 5385 6818 7866 9578
1597 3586 5506 6848 8074 9631
1605 3651 5522 6890 8114 9741
1725 3786 5587 6964 8119 9966
1775 3810 5735 6968 8134
1786 4031 5770 7130 8327

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 869233
2nd Prize Rs.7000/- 86980
3rd Prize Rs.3500/-
09330 34550 34618 46183 50244
66209 67019 91812 93342 96606
4th Prize Rs.200/-
1439 2311 2331 4736 7022
8269 8777 9318 9426 9982
5th Prize Rs.100/-
1076 5007 5833 7112 7411
7533 7681 7747 8877 9322
6th Prize Rs.50/-
0133 1626 3774 5242 7408 8925
0194 1678 3979 5366 7424 8964
0290 1830 4011 5611 7431 8976
0331 2058 4020 6178 7940 9259
0487 2073 4152 6214 7952 9275
0492 2152 4258 6287 8085 9288
0496 2223 4260 6438 8105 9435
0605 2315 4482 6696 8282 9497
0652 2439 4505 6782 8319 9512
0780 2640 4507 6789 8322 9634
1095 2695 4617 6802 8385 9736
1225 2786 4934 6876 8597 9760
1356 2864 4938 7062 8603 9833
1504 3362 5017 7136 8677 9852
1521 3448 5112 7245 8835 9918
1603 3682 5143 7253 8882
1621 3684 5233 7260 8923

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 444204
2nd Prize Rs.7000/- 65993
3rd Prize Rs.3500/-
01662 07633 43261 61120 61797
71285 76346 79251 84329 94337
4th Prize Rs.200/-
0261 2109 5876 6178 6258
6730 7271 7804 7909 9058
5th Prize Rs.100/-
1104 3341 3670 4008 4496
4808 6338 7845 7911 8208

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 135171
2nd Prize Rs.7000/- 80185
3rd Prize Rs.3500/-
00498 07816 19193 23209 28871
59252 68300 69605 70216 85088
4th Prize Rs.200/-
0663 0785 0846 2405 5802
7075 7082 7884 7962 9877
5th Prize Rs.100/-
0051 0240 1447 1787 3872
4680 4791 4820 6019 6151

THE GOVERNMENT OF BODOLAND
Results of 30/07/2024
M.R.P. ₹.2/-

6th Prize Rs.50/-
0014 1845 3854 5883 7041 8607
0274 1980 4019 5902 7049 8685
0333 2011 4046 5990 7170 8754
0488 2777 4048 6026 7197 8784
0493 2849 4344 6077 7389 8842
0620 2880 4595 6124 7391 8871
0794 2971 4623 6153 7563 8883
0818 3004 4726 6377 7568 8927
0955 3012 4806 6386 7600 8980
1039 3048 4918 6494 7604 9348
1200 3056 4930 6632 7631 9373
1293 3105 4949 6742 7661 9569
1338 3113 4983 6756 7780 9648
1483 3289 5114 6806 8207 9701
1698 3506 5330 6842 8228 9918
1733 3533 5599 6913 8321
1762 3668 5611 6926 8418

6th Prize Rs.50/-
0005 1820 3205 4506 6056 8079
0355 1837 3311 4533 6431 8107
0408 1919 3383 4687 6515 8226
0470 2051 3404 4796 6717 8309
0520 2060 3556 4801 6808 8372
0603 2062 3621 4902 6814 8393
0751 2308 3645 5026 6845 8533
0790 2345 4031 5036 6986 9024
0840 2507 4114 5074 7187 9303
0878 2610 4128 5191 7390 9397
0945 2634 4225 5422 7559 9556
1118 2646 4248 5653 7646 9561
1196 2680 4258 5752 7709 9718
1305 2774 4286 5763 7805 9773
1592 2882 4287 5783 7832 9786
1776 3143 4453 5930 7869
1784 3155 4489 5995 8014

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 754185
2nd Prize Rs.7000/- 56939
3rd Prize Rs.3500/-
23508 28910 29144 48818 53965
57708 58166 58776 62659 88686
4th Prize Rs.200/-
1769 3529 4145 6718 7039
7277 7692 8204 8343 9121
5th Prize Rs.100/-
0773 2208 2363 5676 6680
7181 8016 8180 9646 9720
6th Prize Rs.50/-
0175 1721 3388 6347 7646 8960
0205 1803 3498 6623 7687 9010
0253 1979 3676 6694 7837 9059
0494 2116 3895 6765 7853 9218
0606 2461 4621 6785 7908 9339
0613 2492 4679 6790 7932 9363
0679 2498 4680 6844 7980 9418
0766 2528 4718 7051 8025 9424
0787 2561 4739 7244 8079 9426
0815 2644 4944 7252 8347 9475
0817 2756 5181 7323 8368 9488
0943 2766 5367 7364 8556 9571
1031 2872 5508 7423 8591 9677
1057 2908 5571 7511 8647 9874
1353 3045 5601 7571 8700 9923
1612 3119 6104 7600 8797
1677 3181 6176 7619 8805

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 673942
2nd Prize Rs.7000/- 01070
3rd Prize Rs.3500/-
12414 18996 22404 60957 69190
78926 79128 80470 81217 92233
4th Prize Rs.200/-
0403 1149 1545 2116 4076
4662 4898 6560 7159 9495
5th Prize Rs.100/-
0052 0083 1333 1349 1398
2426 3673 4697 7934 8512
6th Prize Rs.50/-
0055 2106 4626 6048 7176 8644
0125 2343 4652 6063 7251 8711
0161 2380 4712 6075 7273 8930
0230 2667 4752 6171 7298 9035
0400 3252 4819 6225 7308 9085
0442 3293 4865 6228 7382 9226
0640 3333 4973 6248 7392 9315
0677 3440 5083 6257 7656 9373
0920 3698 5206 6292 7941 9547
1038 4059 5222 6341 8072 9713
1145 4151 5232 6480 8274 9809
1208 4224 5385 6773 8290 9828
1350 4364 5407 6825 8401 9841
1470 4373 5439 6907 8402 9915
1516 4472 5809 6927 8424 9962
1700 4614 5882 6992 8530
1938 4616 6011 7070 8557

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 657189
2nd Prize Rs.7000/- 57964
3rd Prize Rs.3500/-
13397 24419 35102 35439 35883
46211 68265 68776 81649 92826
4th Prize Rs.200/-
1523 2102 2903 2969 4107
4365 4392 4701 7824 9793
5th Prize Rs.100/-
0135 0322 1744 1925 3756
6378 7785 8465 9066 9977
6th Prize Rs.50/-
0084 2134 3739 5220 6310 8602
0146 2135 3769 5332 6356 8654
0167 2181 3852 5385 6357 8759
0441 2289 3890 5433 6456 8804
0500 2361 3979 5546 6685 8966
0594 2444 4114 5599 6810 8994
0617 2617 4190 5725 6903 9087
0813 2671 4199 5785 6985 9222
0953 2746 4277 5806 7236 9256
0979 2795 4356 5862 7357 9406
1038 2887 4470 5893 7668 9513
1101 2943 4513 5905 7767 9562
1133 2962 4541 6094 7910 9628
1244 3089 4628 6106 7918 9642
1435 3256 4707 6108 8059 9741
1481 3311 5048 6290 8150
1769 3714 5110 6301 8396

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 178452
2nd Prize Rs.7000/- 67603
3rd Prize Rs.3500/-
12726 23636 34928 45105 56946
89234 89339 89820 91248 91540
4th Prize Rs.200/-
0491 1297 1445 1787 2721
3531 4094 4261 5346 6763
5th Prize Rs.100/-
1866 2114 2279 3139 4560
4747 5606 6367 7995 9700
6th Prize Rs.50/-
0298 1400 2885 4810 6442 8259
0357 1413 3227 4839 6480 8277
0489 1432 3240 4913 6497 8362
0527 1458 3264 4915 6673 8606
0850 1506 3275 4947 6755 8639
0893 1514 3339 5054 7259 8840
0919 1561 3807 5101 7300 8867
0928 1624 3904 5249 7406 8943
0933 1750 4387 5252 7430 9002
0958 1784 4474 5459 7835 9282
0988 1796 4498 5460 7852 9297
1029 1805 4576 5701 7881 9501
1045 1977 4623 5969 7885 9685
1065 2117 4693 6098 7922 9723
1237 2443 4716 6138 8195 9817
1347 2586 4730 6229 8212
1370 2638 4784 6429 8216

31-7Pg3exHMNWJQELKT.qxd:31-7Pg3exHMNWJQELKT.qxd 1/1/02 5:42 AM Page 1



# ఆహారపదార్థాలలో సింథటిక్ రంగులు వాడొద్దు

**- హోటళ్లలో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలి**
**- టిటిడి ఇఒ శ్యామలరావు ఆదేశం**



**తిరుమల, జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలలనుండి శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులకు ఇక్కడి హోటళ్ళు, జనతాక్యాంటీన్లలో సింథటిక్ రంగులు, నిషేధిత రంగులు కలిపిన ఆహారపదార్థాలు తయారు చేయరాదని టిటిడి ఇఒ జె. శ్యామలరావు హెచ్చరించారు. ఇలాంటి వాటితో తయారుచేస్తున్న ఆహార పదార్థాల వల్ల భక్తులు పలు రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని, రుచికోసం కలుపుతున్న వాటిని పూర్తిగా నిషేధించాలన్నారు. తిరుమలలోని హోటళ్ళు, జనతాక్యాంటీన్ల వద్ద పరిశుభ్రమైన వాతావరణం ఉండాలని, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. పద్మావతి విశ్రాంతి భవనంలో మంగళవారం మధ్యాహ్నం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, జెఇఒలు వీరబ్రహ్మం, గౌతమితో కలసి ఇఒ శ్యామలరావు పెద్ద హోటళ్ళు, జనతాక్యాంటీన్లు, పర్యాటకశాఖ నిర్వహించే హోటళ్ళపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇఒ మాట్లాడుతూ తిరుమలలోని అన్ని హోట ళ్లలో వ్యర్థాలను పారవేయడానికి రెండు బిన్ల వ్యవస్థ తప్పని సరి అని ఆదేశించారు. హోటళ్లలో తినుబండారాలపై ఫిర్యాదులు, సూచనలకు పెట్టెలను ఏర్పాటుచేయాలని సూచించారు. నిత్యం తిరుమలకు వస్తున్న లక్షమంది భక్తులకు పరిశుభ్రమైన వాతా వరణంలో, నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దే శ్యంతో పలు చర్యలు తీసు కుంటున్నా మ న్నారు. అన్ని హోట ళ్ళలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. 12సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పిల్లలు టేస్ట్ ఎంహేన్సర్‌తో చేసిన పదార్థాలు తినరాదని, హోటల్ లైసెన్స్ పొందిన వాళ్ళు వాటిని ఎటువంటి సబ్‌లీజ్‌కు ఇవ్వరాదని ఆదేశించారు. పెద్ద, జనతా హోటళ్ళు తప్పనిసరిగా తమ హోటళ్ళ పేర్లను ప్రదర్శించాలని , సవరించిన ధరలను రెవెన్యూ విభాగానికి సమర్పించాలని సూచించారు. తిరుమలలోని అన్ని క్యాంటీన్‌ల వారికి ఆగస్టు 5వతేదీ తరువాత ఆహారభద్రత విభాగం శిక్షణ ఇస్తుందని, ఆ తరువాత క్యాంటీన్లు, తినుబండారాలను తనిఖీ చేస్తామన్నారు. తాగునీటి సీసాలను 20రూపాయలకు మించి అమ్మకూడదని స్పష్టం చేశారు. అన్నప్రసాదం, దాతల విభాగం, ఆరోగ్యశాఖకు సంబంధించిన కార్యకలాపాలు, సమస్యలపై ఇఒ శ్యామలరావు సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఇఒలు రాజేంద్రకుమార్, సెల్వం, ఆశాజ్యోతి, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్‌కుమార్, క్యాటరింగ్ అధికారి శాస్త్రి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి పాల్గొన్నారు.

## జాతీయ మూట్ కోర్టు కాంపిటీషన్‌లో... ప్రతిభ చాటిన ఎస్వీయూ న్యాయ విద్యార్థులు

**తిరుపతి విద్య, జులై 30 ప్రభాతవార్త :** శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐదవ సంవత్సరాల న్యాయ విభాగం విద్యార్థులు హైదరాబాద్‌లోని అంబేద్కర్ లా కళాశాలలో నిర్వహించిన కాకా వెంకటస్వామి మెమోరియల్ జాతీయ స్థాయి మూట్ కోర్టు కాంపిటీషన్‌లో ఉన్నతమైన ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 16 టీంలు పాల్గొనగా అందులో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఐదు సంవత్సరాల న్యాయ విభాగం విద్యార్థులు యుయు దివాకర్, వియు జ్యోతి కుమార్, కె. ఉమా ఆశ్రిత అందులో పాల్గొని ఉత్తమ మెమోరియల్ అవార్డు గెలుపొందారు. అందుకు గాను ముఖ్య అతిధిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. సుధా సర్టిఫికేట్, ఐదు వేల నగదు బహుమతితో విద్యార్థులను సత్కరించారు. ఈ ప్రతిభ కనబరచిన విద్యార్థులను విశ్వవిద్యాలయం ఇన్చార్జి ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం, న్యాయ విభాగం డీన్ ఆచార్య, విఆర్‌సి కృష్ణయ్య, అధ్యాపకులు అభినందించారు.

# కుప్పానికి విచ్చేసిన రాజస్థాన్ రైతులు, అధికారులు

**- ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం !**



వ్యవసాయ పొలాలు పరిశీలిస్తున్న రాజస్థాన్ బృందం

**కుప్పం,శాంతిపురం,రామకుప్పం, జులై 30 ప్రభాతవార్త** రాజస్థాన్ రాష్ట్రంకు చెందిన అటల్ భూజల్ యోజన పథకంకు సంబంధించిన ఏడుమంది వ్యవసాయ అధికారులు, ఆరు మంది రైతులు కుప్పానికి విచ్చేశారు. ఈ బృందం ఆగస్టు 3వతేది వరకు చిత్తూరు జిల్లాలో పర్యటించనుంది. ఈ బృందం కుప్పం ప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై అధ్యయనం చేసేందుకు విచ్చేసింది. మంగళవారం కుప్పం మున్సిపల్ పరిధి చీగలపల్లిలో రైతు కృష్ణమూర్తి సాగు చేస్తున్న కూరగాయలు, వేరుసెనగ సాగు, సమీకృత వ్యవసాయం ఎటిఎంలను పరిశీలించారు. డ్వాక్రా మహిళలు, క్షేత్రస్థాయి సిబ్బందితో ప్రకృతి వ్యవసాయంపై అడిగి తెలుసుకున్నారు. అలాగే శాంతిపురం మండలం జంగాలపల్లిలో సత్యనారాయణ అనే రైతు పొలంలో ఎ గ్రేడ్ మోడల్ కూరగాయల సాగు విధానం, కనమలదొడ్డిలో అమృతమ్మ పొలంలో ఉద్యానవన పంటలసాగు, ముత్తమ్మ పొలంలో అరటిపంటలో కూరగాయలు, ఆకుకూరల సాగు విధానం అడిగి తెలుసుకున్నారు. రామకుప్పం మండలం అంకిరెడ్లపల్లిలో మల్బరీ పంటలో అంతరపంటలుగా 42 రకాల కూరగాయలు, పళ్ల మొక్కల నమూనాలను పరిశీలించారు. పిడిఎంఎస్, ఎన్‌పిఎం షాప్, కేటిల్ షెడ్ వాటి ఉపయోగాలు,

వరిలో డ్రమ్ సీడర్ విధానాలను పరిశీలించారు. కార్యక్రమాల్లో స్టేట్ టి.ఎల్ శ్రీనివాసులు, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, ఎన్ఎఫ్ఒ గురు ప్రసాద్, పరిశోధకురాలు పుష్ప, రాష్ట్ర అధికారిణి కల్పన, రైతులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల అభివృద్ధితోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి : కేశన శంకరరావు



సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్‌ను కలసిన బిసి సంఘం అధ్యక్షుడు కేశన శంకరరావు

**సచివాలయం,జూలై 30,ప్రభాతవార్త :** దేశ జనాభాలో 54శాతం పైబడి ఉన్న,ఉత్పత్తి కులాలైన,బలహీన వర్గాల సంక్షేమం-అభివృద్ధి సక్రమంగా జరిగితేనే, రాష్ట్ర సర్వతో ముఖాభి వృద్ధికి దోహద పడుతుం దని,ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు అన్నారు. అమరావతి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను కేశన,తన బిసి నాయక బృందంతో మర్యాద పూర్వకంగా ఆయన కార్యాల యంలో కలిశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బలహీన వర్గా లకు చెందిన ఒక బిసి వ్యక్తి,రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ అధినేతగా ఎంపిక కావడం సమాజానికి గర్వ కారణమన్నారు.చీఫ్ సెక్రటరీగా ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రజలందరి సమస్యలపై వచ్చే విజ్ఞప్తులను సక్రమంగా పరి ష్కరించేలా, ప్రజలందరి ప్రశం సలు పొందేలా,రాష్ట్ర ఉద్యోగి స్వామ్యాన్ని తీర్చి దిద్దాలని ఆకాంక్షించారు. ఇంకా వారు మాట్లా డుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీస్ యాక్టును, కొందరు స్వార్థపూరిత పెత్తందారీ రాజకీయ శక్తులు కుట్రలు, కుతంత్రాలతో దుర్వినియోగం చేస్తూ,బలహీన వర్గాలకు చెందిన బీసీలపైనే గత పదేళ్ళుగా ఎక్కువ కేసులు నమోదవుతున్నాయన్నారు. ఈ దురాగతాలపై దృష్టి పెట్టి,ఆ విధంగా అన్యాయానికి గురువుతున్న బీసీల నాదుకోవాలని కోరారు.ఎసీ ్స,ఎస్టీల వలెనే బీసిలకు కూడా రక్షణ చట్టాన్ని ప్రభుత్వం రూపొందించేలా సహకరించాలని కోరారు.ఎసీ ్స, ఎస్టీల వలెనే,బీసీ ఉద్యోగులకు కూడా ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలయ్యేలా కృషి చేయాలని కోరారు.అలాగే ఎసీ ్స,ఎస్టీల వలెనే బిసీలకు సబ్‌ప్లాన్ ఏర్పరచి,బీసీల జనాభా దామాషా మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ద్వారా పథకాల అమలుకు కృషిచేయాలన్నారు.

బిసి ఉద్యోగులపై అనవసరపు వేధింపులు ఆపించాలని, అవినీతి రహిత పాలనకు కృషి చేయాలన్నారు. తప్పక బీసీల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషిచేయడం ద్వారా సామాజిక న్యాయానికి తోడ్పాటు నందిస్తానని సిఎస్ తెలిపారు.ఇంకా సిఎస్‌ను అభినందించి

ఘనంగా సన్మానించిన బిసి నాయకుల్లో రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీనివాస్, అక్కినపల్లి బాలయ్య, గేదెల సూర్యప్రకాష్ తదితరులు ఉన్నారు.

## దాయ్ యాప్ కేసులో దర్యాప్తు ముమ్మరం

**- ఇప్పటి వరకు 372 మంది బాధితులుగా గుర్తింపు**

**పలమనేరు, జూలై 30 ప్రభాతవార్త:** పలమనేరులో జరిగిన దాయ్ యాప్ మోసాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండు రోజులలో పలమనేరుకు చెందిన 372 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో మొదటి రోజు 224 మంది, రెండవ రోజు 148 మంది ఫిర్యాదు చేశారు.ఈ మేరకు మెప్మా పిడి రాదమ్మ మాట్లాడుతూ పలమనేరులో మెప్మా సిబ్బంది రాజేష్ సూచనలతో ఆర్‌పిలు వారి నుండి గ్రూపు మహిళలు ఈ యాప్‌లో పెట్టుబడులు పెట్టడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు 224 మంది రూ.46,085, 404లు కోల్పోయినట్లు ఫిర్యాదు చేశారని, రెండవ రోజు 148 మంది రూ.1.99కోట్లు కోల్పోయినట్లు ఫిర్యాదు చేశారని మొత్తం రూ.6.6 కోట్లు బాధితులు ఈ ద్వారా కోల్పోయారని తెలిపారు.

# నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు తరలివస్తున్న ప్రజలు



**మంగళగిరి,జూలై 30,ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కారం కాక వైసీపీ ఐదేళ్ళ పాలనలో కష్టాలు,కన్నీళ్ళతో కాలం వెళ్ళదీసిన బాధితులకు విద్య,ఐటి,ఎలక్ట్రానిక్ ్స శాఖల మంత్రి నారా లోకేష్ "ప్రజాదర్బార్" భరోసా ఇస్తుంది.ప్రజల విన్నపాలకు తక్షణమే స్పందిస్తున్న యువనేత పలు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరిస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరూ అధైర్య పడాల్సిన పనిలేదని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామంటూ బాధితులకు భరోసా ఇస్తున్నారు. ప్రజల వినతులపై వారానికోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే మంత్రి వెల్లడించారు. దీంతో తమ సమస్యలను,కష్టాలను విన్నవించేందుకు ప్రజాదరా ్బర్‌కు వేలాదిగా తరలి వస్తున్నారు. ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలసి తమ కష్టాలను చెప్పుకుంటున్నారు. 20వ రోజు ప్రజాదరా ్బర్ కార్యక్రమానికి వేకువజాము నుంచే బారులు తీరారు. ప్రతిఒక్కరిని నేరుగా కలసిన మంత్రి వారి నుంచి విజ్ఞాపనలు స్వీకరించారు.ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి చర్యలుతీసుకోవాని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. సిద్ధాపురానికి చెందిన ఇరుగుదిండ్ల నాగమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గ్రామంలో దశాబ్దాలుగా తన భర్త పేరుపై ఉన్న 5.73 ఎకరాల డి-పట్టా భూమిని వైసీపీ నేతలు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని కన్నీటీ పర్యంతమయ్యారు.తప్పుడు దస్తావేజులతో నకిలీ పాసు పుస్తకాలు,రెవెన్యూ రికార్డులు సృష్టించారని తెలిపారు. కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.సదరు ఫిర్యాదుపై స్పందించిన మంత్రి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుండ్లకొండ గ్రామానికి చెందిన వడ్డే తిరుపాలు మంత్రి లోకేష్‌ను కలిశారు. 2014-19 మధ్య గ్రామంలో అంగన్‌వాడీ పాఠశాల భవనం,సిసి రోడ్డు,ప్రభుత్వ పాఠశాల మరుగుదొడ్లు నిర్మించానని తెలిపారు.వైకాపా ప్రభుత వ్ంలో బిల్లులు మంజూరు కాక ఇబ్బందులు ఎదుర్కొన్నామని,ప్రజా ప్రభుత్వం లో బిల్లులు మంజూరయ్యేలా చర్యలీ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. కానిస్టేబుళ్ళుగా పనిచేస్తున్న తమకు 11వవేతన సవరణ ద్వారా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని ఏపిఎస్ఆర్టీసి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ స్టాఫ్ వెల్ఫేర అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు. ఆర్ ్టసీని ప్రభుత్వంలో విలీనం చేసినతర్వాత కానిస్టేబుళ్ళ వేతనం తగ్గిందని యువనేత దృష్టికి తీసుకొచ్చారు.పరిశీలించి తగన న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## డిప్యూటీ సిఎం పవన్‌కు హైకోర్టులో ఊరట

విజయవాడ.జూలై30,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్ర హైకోర్టులో మంచి ఊరట లభించింది.ఎన్నికల ప్రచారం సందర్భంలో ఆయన గ్రామవాలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ పలు పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేసారు.ఇటువంటి కేసును క్వాష్ చేయాలని పవన్ కల్యాణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.మంగళవారం

ఈ కేసును హైకోర్టు విచారించింది.స్టేను విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసు మాత్రమే కాకుండా ఇలాంటి మరి కొన్ని కేసులను ప్రభుత్వం రివిజన్ చేస్తోందని అడ్వోకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ ఏపీ హైకోర్టుకు తెలిపారు.ఆయన తెలిపిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని కేసు విచారణపై స్టే విధిస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రామలింగంపై ప్రభుత్వం బదలీ వేటు

**విజయవాడ,జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ రామలింగంపై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమలల్లోకి వస్తాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ పార్వతికి జాయింట్ డైరెక్టర్‌గాను అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో నిబంధనలు ఉల్లంఘించారంటూ రామలింగంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు వచ్చాయి.ఆయన పర్యవేక్షణలో జరిగిన బదిలీల వ్యవహారంపై విచారణ జరపాలని కొన్ని ఉపాధ్యాయ సంఘాలు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆయనపై వచ్చిన అభియోగాలపై ప్రభుత్వం శాఖాపరంగా విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే రామలింగంను బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ దశలోనే ఆయనను బదిలీ చేసింది.

## నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లుతో మద్యం సరఫరా : విజిలెన్స్ విచారణలో బయటపడ్డ మరో అవినీతి!

**విజయవాడ.జూలై30,ప్రభాతవార్తప్రతినిధి:** ఎక్సైజ్‌శాఖలో గత అయిదేళ్ళలో భారీగా ఆర్థిక అరాచకత్వం జరిగినట్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం అభియోగిస్తోంది.ఈ శాఖలో జరిగిన అవినీతిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది.ఈ శాఖలో అవినీతిపై సీఐడీ విచారణ జరిపిస్తామని సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రకటించారు. ఇప్పటికే ఈ శాఖలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుంది.ఈ నేపథ్యంలో నకిలీ హోలో గ్రామ్ స్టిక్కర్లుతో మద్యం సరఫరా జరిగినట్లు విజిలెన్స్ అనుమానిస్తుంది. మద్యం డిపోల నుంచి కాకుండా నేరుగా మద్యం ఉత్పత్తి కంపెనీల నుంచే దుకాణాలకు లిక్కరుబాటిళ్ళను తరలించినట్లు అభియోగాలు వెలువెత్తున్నాయి. ఏడాదికి 13.68 లక్షల మద్యం,బీరు బాటిళ్ళకు హోలో గ్రామ్ స్టిక్కర్ల టెండర్లలోను,గోల్‌మాల్ చేసారని విజిలెన్స్‌శాఖ తన విచారణలో గుర్తించింది. హోలో గ్రామ్‌పేరిట భారీ స్థాయిలో స్కామ్ జరిగిందని విజిలెన్స్ అధికారులు చెబుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్ళకు వేసే హోలో గ్రామ్ టెండర్లును అవకాశం కల్పించినట్లు విజిలెన్స్ అధికారులు చెబు తున్నారు. ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ లేకుండానే ఆయా కంపెనీలకు బెవరేజెస్ కార్పోరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి టెండర్లు ఇచ్చినట్లు స్పష్టమైందని విజిలెన్స్ శాఖ చెబుతుంది.

జీఎస్టీ లావాదేవీల సమాచారాన్ని అనుసరించి గతంలో చేసిన వ్యాపారం వివరాలు లేకుండానే టెండర్లుకు అనుమతినిచ్చేసారని వెల్లడైంది. హోలో గ్రామ్ టెండర్లుకు సంబంధించిన కీలక సమాచారాన్ని అందుబాటులో లేకుండా చేసినట్లు విచారణలో స్పష్టమైంది.

# తిరుమల సమాచారం

## కపిలేశ్వర ఆలయంలో వైభవంగా ఆడికృత్తిక



**తిరుమల, జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో కొలువైన వల్లీదేవసేన సుబ్రమణ్య స్వామికి ఆడికృత్తిక అభిషేకాలు జరిగాయి. సోమవారం ఉదయం ఆడికృత్తిక పర్వదినం సందర్భంగా కపిలేశ్వరుని ఆలయంలోని సుబ్రమణ్యస్వామి ఉత్సవమూర్తులకు పాలు, పెరుగు,తేనె, చందనం, విభూధి, కొబ్బరిజలం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఉత్సవర్లు తిరువీధి ఉత్సవంలో భక్తుల నుండి కర్పూర హారతులు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, ఎఇఒ సుబ్బరాజు, ఆలయ సూపరిం టెండెంట్ కృష్ణవర్మ, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## టిక్కెట్లు కోటా తక్కువ - డిమాండ్ ఎక్కువ


**- శ్రీవాణి బ్రేక్ భక్తుల కష్టాలు**



**తిరుమల, జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల్లో స్వామివారిని దగ్గరగా వీక్షించేందుకు జారీచేస్తున్న శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ టిక్కెట్లు పరిమితం చేయడంతో భక్తుల నుండి డిమాండ్ ఎక్కువగా ఉంది. రోజువారీగా గతంలో అపరిమితంగా జారీచేసిన శ్రీవాణి బ్రేక్ దర్శనాలు (10,500 రూపాయలు)ఇప్పుడు పరిమితంగా రోజుకు ఆఫ్‌లైన్‌లో వెయ్యిటిక్కెట్లు మాత్రమే మంజూరుచేస్తున్నారు. ఈ టిక్కెట్లలో 100 టిక్కెట్లు రేణిగుంట విమానాశ్రయంలో జారీ చేస్తుండగా మిగిలిన 900 టిక్కెట్లు తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో జారీ అవుతున్నాయి. ఈ టిక్కెట్లు ముందు వచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన కేటాయిస్తుండటంతో మధ్యాహ్నం తరువాత శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లకు డిమాండ్ ఏర్పడింది. శ్రీవారి ఆలయంలోపల కులశేఖరపడి వరకు స్వామివారు కొలువైన సన్నిధికి సమీపం వరకు ఈ భక్తులను అనుమతించి దర్శనం చేయిస్తుండటంతో డిమాండ్ ఎక్కువగా ఉంది. సాధారణరోజుల్లోనే తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుండగా వీరిలో 20వేలమంది సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ కలిగిన భక్తులు, 15వేల మంది దివ్యదర్శనమ్ టోకెన్ భక్తులు, ఐదువేల వరకు విఐపి బ్రేక్ ,ఆర్జితసేవలు, కల్యాణోత్సవం, చిన్నపిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక దర్శనాలు భక్తులు ఉంటున్నారు. మరో 1,500మందివరకు శ్రీవాణి బ్రేక్ భక్తులు ఉన్నారు. ఆఫ్‌లైన్‌లో రోజువారీగా జారీచేసే వెయ్యి టిక్కెట్లు బొటాబొటీగా సరిపోతున్నాయి. మధ్యాహ్నం 2-3గంటల తరువాత తిరుమలకు వచ్చిన భక్తులకు శ్రీవాణి టిక్కెట్లు దొరకడంలేదంటే డిమాండ్ ఏ మేరకు ఉందో అర్థమవుతుంది. ఇక్కడ అదనపు ఇఒ కార్యాలయంలో కూడా ఈ టిక్కెట్లు జారీచేసే కౌంటర్ల వద్ద భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. రోజువారీగా 2వేలమంది వరకు దాతలైన భక్తులు ఈ శ్రీవాణి దర్శనానికి సుముఖత చూపుతున్నారు. సామాన్యభక్తులకు సత్వర,సంతోషకర దర్శనాల పేరుతో శ్రీవాణి బ్రేక్‌టిక్కెట్ల కోత విధించిన టిటిడి అధికారులు సిఫార్సులేఖలపై జారీచేసే విఐపి బ్రేక్‌లు సరాసరి 2వేలవరకు జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

భక్తుల నుండి శ్రీవాణి బ్రేక్ దర్శనాలకు వస్తున్న డిమాండ్‌తో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు, సాఫీగా టిక్కెట్లు పొందేందుకు ప్రత్యేకంగా కౌంటర్లప్రాంతాన్ని విశాల ప్రాంగణంలోకి మార్చేందుకు టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దృష్టి సారించారు. ఇదే సమయంలో శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు డిమాండ్‌కు తగ్గట్లు జారీచేస్తే ఆదాయం కూడా సమకూరుతుందని పలువురు భక్తులు అభిప్రాయం వెల్లడించారు.

## టిటిడి ధర్మప్రచారానికి వేదిక కావాలి: మాజీ సిఎస్ ఎల్‌వి



**తిరుమల,జులై 30ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ హిందూ ధర్మప్రచారానికి వేదిక కావాలని విశ్రాంత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం అన్నారు. దాతల నుండి విరాళాలు సేకరించడమే కాకుండా స్వామివారి ఉత్సవాలు, సంప్రదాయాలను చక్కగా నిర్వహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తిరుమలలో శ్రీవారి కైంకర్యాలు, భక్తులకు సదుపాయాలను టిటిడి ఇఒ, అదనపు ఇఒ జాగ్రత్తగా అమలుచేసి,అందించాలన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుంతకల్లు-కాచిగూడ ప్యాసింజర్ సహా తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్లు మరో నెలరోజులపాటు రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 30 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో జరుగుతున్న రైలు మార్గం కారిడార్ పనులు కారణంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య తిరిగే రైళ్ల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను మరోనెల రోజులపాటు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపారు. రాయలసీమ జిల్లాల మీదుగా గుంతకల్లు-కాచిగూడ-బోధన్‌ల మధ్య తిరిగే నెంబర్ 07671 ప్రత్యేక పాసింజర్ రైలును ఆగస్టు 01 నుంచి 31 వరకు రద్దు చేశారు. బోధన్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07275 ప్రత్యేక ప్యాసింజర్‌తోపాటు, కాచిగూడ నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్07670 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను ఆగస్టు 02 నుంచి సెప్టెంబర్ 01 వరకు రద్దు చేశారు. అలాగే కాచిగూడ నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్07596, నిజామాబాద్ నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07593 ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఆగస్టు 01 నుంచి 31 వరకు రద్దు చేశామన్నారు. నిజామాబాద్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07593, మేడ్చల్-లింగంపల్లి-మేడ్చల్‌ల మధ్య తిరిగే నెంబర్ 47222/25, మేడ్చల్- సికింద్రాబాద్-మేడ్చల్‌ల మధ్య తిరిగే నెంబర్ 47235/36, 47237/38, 47242/45 సర్వీసులను కూడా ఆగస్టు 01 నుంచి 31 వరకు రద్దు చేశామన్నారు.

**నర్సాపూర్-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీ ఏర్పాటు :** నర్సాపూర్-ధర్మవరం-నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17247/48 ఎక్స్‌ప్రెస్‌కు ప్రయాణికుల రద్దీ కారణంగా వెయిటింగ్ సంఖ్య అధికంగా ఉ న్నందున ఆగస్టు మాసంలో ఈ రైలుకు అదనంగా మరో ఏసి మొదటి-కమ్-ఏసి సెకెండ్ క్లాస్ బోగీని ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

నర్సాపూర్ నుంచి ధర్మవరంల మధ్య తిరిగే నెంబర్ 17247 ఎక్స్‌ప్రెస్‌కు ఆగస్టు 01 నుంచి 31 వరకు, తిరుగు ప్రయాణంలో ధర్మవరం నుంచి నర్సాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 17248 ఎక్స్ ప్రెస్‌కు ఆగస్టు 02 నుంచి సెప్టెంబర్ 01 వరకు అదనంగా మరో ఏసీ మొదటి ఏసి సెకండ్ క్లాస్ బోగీని ఏర్పాటు చేశామన్నారు.

వార్త


వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# మాటలకందని విషాదం


నిత్యం పచ్చని తోటలతో అలరారే తీరప్రాంత రాష్ట్రం ఇపుడు ప్రకృతి ఆగ్రహంతో విలవిల్లాడి పోయింది. ప్రకృతి కోపానికి ఇళ్లకు ఇళ్లు నేల మట్టం అయిపోయాయి. వందలాది మంది ఆచూకీ కూడా గల్లంతయింది. మృతుల సంఖ్య ఎంతమందో ఇప్పటికీ ప్రకటించలేని దుస్థితి. అయినవారిని వదిలేసి జీవనోపాధికోసం సుదూర ప్రాంతాలనుంచి వచ్చిన కార్మికుల బతుకులు దుర్భరంగా ముగిసిపోయాయి. ప్రకృతి ఒడిలోకి వారంతా ఒదిగిపోయారనే సమాచారం కలిచివేస్తోంది. వరద ఉధృతిలో కొట్టుకునిపోయిన అభాగ్యుల మృతదేహాల్లో కొన్ని భాగాలు కూడాలేవు. వారిని దరికి చేర్చిన రక్షణ సిబ్బందిసైతం కంటతడిపెడుతున్న దృశ్యాలు ఇపుడు కేరళ రాష్ట్రంలో కోకొల్లలు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు, మరోపక్క నదులకు పొంగి ప్రవహిస్తున్న వరదలు ఇవన్నీ ఒక్కసారిగా కేరళను చుట్టుముట్టాయి. భారీ వర్షాలకు వాయనాడు జిల్లాలోని మెప్పాడి, ముండక్కై, చురల్‌మల ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడటంతో కిందిభాగంలో నివసిస్తున్న తేయాకు తోటల కార్మికుల ఇళ్లపై పడి భీభత్సం సృష్టించాయి. దీనితో ఇళ్లు నేలమట్టం కావడమే కాకుండా వారంతా వరదనీటిలో కొట్టుకుని పోవడంతో ఒకరూ ఇద్దరూ కాదు ఇప్పటివరకూ 600 మంది కార్మికుల ఆచూకీ గల్లంతయింది. వారికోసం ఇపుడు కేంద్రరాష్ట్ర సహాయక బృందాలు అనితర సాధ్యమైన రీతిలో సహాయక చర్యలు, గాలింపు చర్యలుచేపట్టినా వారి ఆచూకీగుర్తించడం కష్టంగానే మారిపోయింది. మొదటిసారి ముండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటంతో సహాయక బృందాలు అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. తెల్లవారుఝామున మళ్లీ కొండచరియలు విరిగిపడ్డాయి. దీనితో సహాయకశిబిరంతోపాటు పరిసరాల్లోని దుకాణాలు కూడా బురదలో కొట్టుకునిపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అనేక మంది శిథిలాల కింద చిక్కుకుని ఆర్తనాదాలు చేస్తున్నారు. మరికొందరయితే ఛాతీవరకూ బురదలో కూరుకునిపోయి సాయం కోసం పొలికేకలు పెడుతున్నారు. వరుసగా మూడు పర్యాయాలు కొండ చరియలు విరిగిపడటం కేవలం భారీ వర్షాల కారణంగానే అని తెలుస్తోంది. ఏటవాలు కొండప్రాంతాల్లో తేయాకు, కాఫీ తోటలను పెంచుతుంటారు. కేరళలోని ఈమూడు జిల్లాల్లో తేయాకు, కాఫీ యాలకుల తోటల్లో పనిచేసేందుకు పశ్చిమబెంగాల్, ఒడిశా, అస్సోం ప్రాంతాలనుంచి వందలమంది కార్మికులు కేరళకు వస్తుంటారు. వారక్కడే స్థిరనివాసం ఏర్పాటుచేసుకుంటారు. వారికి టీఎస్టేట్స్, టీగార్డెన్స్ యాజమాన్యాలు కూడా తగినంతగా ఏర్పాట్లు చేస్తుంటాయి. దేశంలో ఎక్కడైనా ఈ ఏర్పాట్లు సహజమే. ఈ ప్రమాదంతో ఇపుడు టీతోటల కార్మికుల జీవనం అస్తవ్యస్తం అయింది. ఇపుడు కేరళలో భారీ ఎత్తున జరిగిన ఈ విపత్తు వందలమంది ప్రాణాలను బలితీసుకుంది. అధికారిక లెక్కలప్రకారమే 108 మంది చనిపోయినట్లు తేలింది. ఈ సంఖ్య రాను రాను మరింతగా పెరుగుతోంది. నౌకాదళం, కేంద్ర, రాష్ట్రాల విపత్తు సహాయక బృందాలు ఈప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలుచేపట్టాయి. కానీ నివాసితుల ఆచూకీ మాత్రం తెలియరావడంలేదు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నావికా దళాలు ఉమ్మడి కార్యాచరణ అమలవుతున్నా బాధిత కుటుంబాలకు జరిగిన ఘోరం ఎవ్వరూ పూడ్చలేనిది. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ఈ విపత్కర సమయంలో కేరళకు వెన్నుదన్నుగా నిలవాల్సిన పరిస్థితి. తీరప్రాంత రాష్ట్రం కావడం, తరచూ తుఫాన్లు, ఉప్పెనలకు గురవుతుండటం సహజంగానే జరుగుతూ వస్తోంది. కానీ ఈసారి కురిసిన భారీ వర్షాలు, నదులకు సంభవించిన వరదలు టీ ఎస్టేట్ కార్మికుల ప్రాణాలను బలితీసుకున్నాయనే చెప్పాలి. తీర ప్రాంతంలోని అతిచిన్న రాష్ట్రంగా ఉన్న కేరళలో తరచూ వరదలు సంభవిస్తూనే ఉన్నాయి. మళయాళ కేలండర్ ప్రకారం 1099సంవత్సరంలో కూడా ఇలాంటి వరదలే వచ్చాయి. 1924 సంఘటనను అతిపెద్ద భారీ వరదగా భావిస్తారు. కుండపోత వర్షాలకు ఒకప్పటి కరింతిరి కొండ పూర్తిగా కోతకు గురయింది. మున్నార్‌పట్టణం ఆనాడు పూర్తిగా నీటిలోమునిగిపోయింది. ఆనాటి వరదల్లో 483 మంది చనిపోయారు. 15 మంది ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు. శతాబ్దకాలంలో ఇదే అత్యంత తీవ్రస్థాయి ప్రకృతి వైపరీత్యంగా ఇప్పటికీ వాతావరణ నిపుణులు చెపుతున్నారు. నాడు కేంద్ర జలపరిశోధన సంస్థ, ఐఐఎస్ సంస్థల సంయుక్త అధ్యయనంలో కేరళలోని డ్యామ్‌లలో నీటిమట్టాలను సరైన రీతిలో నిర్వహించకపోవడంవల్లనే భారీ వరదలకు కారణం అయిందని ఆనాడు నివేదిక ఇచ్చాయి. కేరళ రాష్ట్రంలోని సరిహద్దుప్రాంతాల్లో 80కిపైగా ఉన్న డ్యామ్‌ల నిర్వహణ పర్యవేక్షణ కూడా లోపభూయిష్టంగా ఉంటున్నందువల్లనే తీవ్రస్థాయి తుఫాన్లు, భారీ వర్షాల కారణంగా సంభవించే వరదలకుప్రజలు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారన్న అధ్యయన నివేదికలు కూడా లేకపోలేదు. ఏది ఏమయినా ప్రస్తుతం సంభవించిన ప్రకృతి విలయం, జననష్టం కేరళ సర్కారుకు విషమ సమస్యగానే పేర్కొనాలి. వీటినుంచి బయటపడేందుకు అటు కేంద్రంతోపాటు ఇటు రాష్ట్రాలు కూడా ఇతోధిక సాయం అందించి ధనవస్తురూపేణాను, మానవ వనరుల సేవల్లోను ఉదారంగా ముందుకు వస్తే కొంతలోకొంత కేరళకు ఊరట కలిగించనట్లవుతుంది. అలాగే కొండప్రాంతాల్లో నివసించే వారికి ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారికి ప్రభుత్వమే ఆవాసాలు నిర్మించాలిలేదా సంబంధిత యాజమాన్యాలతో చర్చించి వారికి జీవన రక్షణ ఏర్పాట్లు చేయకపోతే ఇలాంటిప్రకృతి విపత్తుల్లో వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకునే కూలినాలి చేసుకోవాల్సి ఉంటుంది. ఆ దిశగా కేంద్ర రాష్ట్రాలు కార్యాచరణకు దిగాల్సిన తరుణం ఇదే. •

పోగొట్టుకున్న ధనాన్ని తిరిగి సంపాదించుకోవచ్చు. కానీ పోగొట్టుకున్న కాలాన్ని తిరిగి సంపాదించలేం. కనుక ధనం కన్నా కాలం విలువైనది.



సైరస్

పోటీని ఎప్పుడూ తక్కువ అంచనా వేయకూడదు. పోరాటం లేకపోతే అభివృద్ధి ఉండదు.



ఫ్రెడరిక్ డగ్లస్

# ప్రజావాక్కు



### జగన్ తీరు సరికాదు!

ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత కూడా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వ్యవహారశైలిలో మార్పులేకపోవడం విచారకరం. ఓటమికి తన పథకాల ద్వారా లబ్ధి పొందినవారు ఓట్లు వేయకుండా ద్రోహం చేశారని ఆక్రోశం వెళ్లగక్కారు. ఆపైన ప్రతిపక్ష హోదా కావాలంటూ కోర్టుకి వెళ్లారు. ఇది చాలదన్నట్లు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ముప్ఫై ఐదు రోజుల్లో ముప్ఫై ఆరు హత్యలు జరిగాయని ఆరోపణలతో ఢిల్లీ వెళ్లి ధర్నా నిర్వహించారు. జాతీయ మీడియా వారు హత్యకు గురైన వారి వివరాలు అడిగితే మొహంచాటేశారు. ఒక ప్రజాప్రతినిధిగాఏదైనా అన్యాయం జరిగినా, తప్పు జరిగినా అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీయాలి. అందుకు భిన్నంగా కుంటిసాకులతో అసంబద్ధ విన్యాసాలతో ప్రజల్లో చులకన అవడమే కాకుండా రాష్ట్రానికి కూడా నష్టం జరుగుతుంది. నిజానికి ఆయన వైఖరి పార్టీ కార్యకర్తలకే మింగుడు పడటం లేదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆధార్ కార్డు అప్‌డేట్‌లో జాప్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం చాలా సంతోషకరం. చిన్న పిల్లలయినా బాలికలు వారి ఆధార్ కార్డు అప్‌డేట్ 2024 ఫిబ్రవరిలో మీసేవ కేంద్రంలో చేయించిన కూడా నేటికీ ఆధార్ కార్డులు అప్‌డేట్ కావడంలో ఆలస్యం అవుతుంది. దరఖాస్తుదారులు నిత్యం మీసేవ కేంద్రాలకు వెళ్లి అడుగుతున్నారు. కనుక సంబంధిత అధికారులు ఆధార్ కార్డు అప్‌డేట్ చేసి దరఖాస్తుదారులకు పంపించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ఏకధాటిగా పడుతున్న వర్షాలకు చెరువులు, కుంటలు, వాగులు వంకలుడ్యామ్‌లు నిండి అలుగులు పారుతున్నాయి. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో సంబంధితఅధికారులు అప్రమత్తతో ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. మారుమూల ప్రాంతాలలోవాగుల ఉధృత ప్రవాహన్ని గమనిస్తూ వచ్చిపోయే వారు జాగ్రత్తగా ఉండాలి. వారికిప్రభుత్వం రవాణాసౌకర్యం కల్పించే విధంగా చూడాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ వర్షాలకు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

### నదుల అనుసంధానమే మేలు

వానాకాలంలో నదులలో నీటి ప్రవాహం ఎక్కువైతే వాటిని సముద్రంలోకి వదిలివేయడం, వేసవికాలంలో నీటి కరవు ప్రతీ సంవత్సరంలో అందరికీ అనుభవమే. దేశంలోని నదులన్నీ అనుసంధానం చేస్తేవేసవిలో నీటిఎద్దడిని లేకుండా చేయవచ్చని, పొలాలకు నీటిని అన్ని కాలాలకు సరఫరా చేయవచ్చని ఆనాటి కేంద్రమంత్రి ప్రముఖ సివిల్ ఇంజినీర్ కె.ఎల్ రావు ఒక ప్లాన్ తయారు చేసి అప్పటి ప్రధానికి నివేదించారు. దీని మొత్తం ఖర్చు కేవలం కొన్ని వేల కోట్ల రూపాయలు మాత్రమే. ఏ కారణంచేతనో ఈప్రణాళిక కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడయినా నదుల మీద ఎత్తయిన ఆనకట్టలు కట్టి చుట్టుపక్కల గ్రామాలకుముంపు లేకుండా చర్యలు తీసుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గతంలో గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశారు. దేశంలోని నదులను అనుసంధానం చేస్తే అనేక ఆర్థిక, సామాజిక ప్రయోజనాలు సమకూరుతాయి.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిబంధనలకు దూరంగా సెల్లార్లు

నగరాలు, పట్టణాలలోని వాణిజ్య సముదాయాలు, కార్పొరేట్ వైద్యశాలలు, బహుళ అంతస్తుల భవనాల్లో నిర్మిస్తున్న సెల్లార్లు నిబంధనలకు దూరంగా ఉంటున్నాయి. కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వీటిని ఉపయోగించుకోవాల్సి ఉండగా సెల్లార్లలో నిర్మాణాలు చేపట్టి ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. కొన్ని సెల్లార్లలో దుకాణాలు, స్టోర్‌రూములు, మెడికల్ ల్యాబ్‌లు, క్యాంటీన్లు నిర్వహిస్తున్నారు. సెంట్రల్ ఢిల్లీలోని ఓ సెల్లార్‌లో నిర్వహిస్తున్న సివిల్ సర్వీస్ కోచింగ్ సెంటర్ గ్రంథాలయంలోకి వర్షపు నీరు చేరి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. కార్పొరేట్ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### తనదాకా వస్తేకాని..

దేశవ్యాప్తంగా బిజెపి ఫిరాయింపులను ప్రోత్సహిస్తోంది. రాష్ట్రాలలో పనిచేస్తున్నప్రతిపక్షపార్టీ ప్రభుత్వాలను కూలగొడుతోంది. తెలంగాణలో బిఆర్‌ఎస్‌తో దోస్తీ చేస్తూ ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా కూలగొట్టాలని ఆపార్టీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. మరోవంక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌కి బొటాబొటి మెజార్టీ మాత్రమే దక్కింది. పరిస్థితి ఇలానే ఉంటె ఆ రెండు పార్టీల పని సులువు అవుతుంది. ఆలస్యం అయ్యేకొద్దీ పార్టీకి నష్టం ప్రభుత్వ పతనం అనివార్యమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# నిరుద్యోగ పెనుభూతాన్ని తరిమేయలేరా?

**ఏ నిరుద్యోగి యాచకుడు కాదు? ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యత. సంపన్నుల సంపదపై అదనపు పన్నుతోనే నిరుద్యోగాన్ని సమూలంగా నిర్మూలించవచ్చు. యువశక్తిని నిర్లక్ష్యం చేస్తే సమాజంలో విపత్కర పరిస్థితులకు దారితీస్తుంది. ప్రభుత్వా లు మారినప్పుడల్లా ఉద్యోగాల భర్తీ అంటూ హడావుడి చేసి, ఆశలు రేపి ఆ తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు మారాలి. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనిస్తూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సంపన్నుల సంపదపై అదనపు పన్ను విధించి నిరుద్యోగ పెనుభూతాన్ని దేశం నుండి తరిమివేయాలి.**



మేకిరి దామోదర్

భారతదేశ జనాభాలో 35యేళ్ల లోపు యువత 65శాతం ఉన్నారు. ఈ యువ భారతానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ నైపుణ్య మానవ వనరులుగా మలచడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని ఫలితంగా నిరుద్యోగం, ఉపాధి లేమి, నైపుణ్యలేమి కలిగిన యువత రేటు దేశంలో నానాటికీ పెరిగిపోతుంది. మనదేశ నిరుద్యోగుల్లో 83 శాతం నిరుద్యోగ యువతదే అని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఇటీవలే ప్రకటించిన నివేదికలో తెలిపింది. దేశంలో యేటా కోటి మందికిపైగా కొత్తగా చదువుల పట్టాలు పుచ్చుకుంటున్నారు. వారికి సరైన ఉపాధి, ఉద్యోగాలు మాత్రం ప్రభుత్వాలు కల్పించలేకపోతున్నాయి. ఈ నిజానికి మసిపూసి పాలకులు కొన్నాళ్లుగా మనదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందనే ప్రకటనలతో ఘనంగా ఊదరగొడుతున్నారు. ప్రజల వ్యక్తిగత ఆదాయం పెరగకుండా ఉపాధి కల్పించకుండా, నిరుద్యోగ సమస్యలు తీర్చకుండా జిడిపి ఎంత వృద్ధి చెందితే ఏమిటి ప్రయోజనం? వాస్తవంగా యువతకు సరైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు చూపగలిగితేనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందినట్లు, జిడిపి మెరుపులకు సమాంతరంగా జనం బతుకుల్లో వెలుగులు నిండేలా ఉపాధి, ఉద్యోగ అవకాశాలతోపాటు నైపుణ్యసహిత అభివృద్ధి విధానాలను టైమ్ బాండ్ ప్రోగ్రాంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుకు పూనుకోవాలి. అప్పుడే అసమానతలు లేని సమ్మిళిత అభివృద్ధికి బాటలు వేసిన వారవుతారు. మనదేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగ పెనుభూతాన్ని తరిమి వేస్తామన్నారు. అధికారం కోసం ఎన్నికలకు ముందు హామీల వల విసిరి నిరుద్యోగుల ఓట్లతో అధికారాన్ని చేపట్టాక గత ప్రభుత్వాలు ఆ ఊసే లేకుండా కాలం వెళ్లదీశారు. పైగా నిర్లజ్జగా సర్కారు ఉద్యోగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయలేదు. మరోవైపు ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా ధారాదత్తం చేస్తున్నారు. దీనితో ఆ సంస్థలు ఉపాధి, ఉద్యోగ కల్పనలో వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, అమానుషంగా నిరుద్యోగ యువత జ్ఞాన దోపిడీకి, శ్రమ దోపిడీకి పాల్పడుతున్నది. వ్యాపారీకరణలో భాగంగా లాభార్జనే ధ్యేయంగా సమాన అవకాశాలు, సామాజిక స్పృహ కొరవడడంతో నిరుద్యోగ యువత ఆశలు, ఆశయాలు ఆవిరైపోతున్నాయి. విద్యార్హతలకు తగిన ఉద్యోగంలేక, స్వయం ఉపాధిలో కూడా ప్రభుత్వాల సహకారం అందక ఆర్థికసమస్యలు, పేదరికం లాంటి ఎన్నోకారణాలు ఉన్నప్పటికీ, బతుకుగడవడం కోసం ఏదో చిరుఉద్యోగాలతో జీవనం గడుపుతున్నారు. ఉన్నత చదువులైన డిగ్రీలు, పీజీలు చదివినా సరైన ఉద్యోగ అవకాశాలు లేకకొందరు వ్యవసాయంచేస్తూ కుటుంబాలను పోషిస్తున్నారు. ఎన్నోఏళ్లుగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంపాదించిన సంపాదనంతా ధారబోసి చదివించిన చదువు (పిజి, డిగ్రీ)లు తిండి పెట్టలేకపోతున్నాయనే ఆవేదనలో నిరుద్యోగ యువత అరకొర ఆదాయంతో బతుకుబండి లాగడమే దుర్భరంగా మారింది. మరోవైపు పాలకుల హామీలు గాలి మాటలు, నీటి మూటలు కావడంతో నైరాశ్యం చెందినయువత ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చూస్తుంటిమి. అయినా అధికార గద్దె ఎక్కడానికి ఓట్లు దండుకున్న పాలకులకు కనికరం లేదు. అంతేకాదు ప్రభుత్వాలు మారుతున్నా వీరి ప్రధాన డిమాండ్ 'నిరుద్యోగ సమస్య'ను చిత్తశుద్ధితో నిర్మూలించలేకపోతున్నారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఐఈ) నుండి వచ్చిన డేటా ప్రకారం భారతదేశంలో నిరుద్యోగ రేటు జూన్ 2004లో 8 నెలలు గరిష్టస్థాయి 9.2 శాతానికి పెరిగింది. ఇది అంతకుముందు నెలలో ఏడు శాతంగా ఉండింది. శ్రామికశక్తిలో ఉన్నవారిలో నిరుద్యోగం, చురుకుగా పనిని కోరుకునే వ్యక్తుల నిష్పత్తిని నిరుద్యోగ రేటు ప్రతిబింబిస్తుంది. జూన్ 2023లో 15.1 శాతంతో పోలిస్తే జూన్ 2024లో స్త్రీ నిరుద్యోగిత రేటు జాతీయ సగటు కంటే 18.5 శాతానికి చేరుకుంది. పురుషుల నిరుద్యోగ రేటు 7.8 శాతంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలు నిరుద్యోగంలో గణనీయమైన పెరుగుదలను చవిచూశాయి. జూన్ 2023లో 8.8 శాతం నుండి జూన్ 2024లో ఈ రేటు 9.3 శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాలలో చిన్న పెరుగుదల కనిపిస్తుంది. నిరుద్యోగిత రేటు మేలో 8.6 శాతం నుండి జూన్ 2024కి వచ్చేసరికి 8.9 శాతానికి పెరిగింది. ఉపాధి కల్పనను ఓ హక్కుగా ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. దేశంలోని నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించినప్పటికీ అందుకు అయ్యే ఖర్చు జిడిపిలో మూడు శాతానికి మించదు. ప్రజలకు ఉపాధి కల్పన హక్కును కల్పించేలా పార్లమెంట్లో చట్టం చేయాల్సి ఉంటుంది. ప్రపంచంలో 90 శాతం వ్యాపారం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారానే జరుగుతుంది. ఈ పరిశ్రమలే 70 శాతంవరకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో సగం ఈ రంగాల ద్వారానే వస్తుంది. మనదేశం కూడా ఈ రంగాలను ప్రోత్సహిస్తూ, వాటిద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంచాలి. ఇది పాలకుల చిత్త శుద్ధిపైనే ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి నిరుద్యోగిగా ఉండడం అతడు లేదా ఆమె చేసే తప్పు కాదు. ముమ్మాటికి ఆ వ్యక్తి జీవించే సమాజంలో ఉన్న సామాజిక వ్యవస్థదే ఆ తప్పు. ఆ వ్యవస్థకు నిరుద్యోగ నిర్మూలన చేత కాదనేది నిర్ధారణ అవుతుంది. ఉద్యోగ, ఉపాధి కల్పన ఒక సార్వత్రిక హక్కుగా గుర్తించాలి. రాజ్యాంగపరమైన గ్యారంటీ ఇవ్వాలి. రాజకీయ హక్కులు, పౌరహక్కులు ప్రాథమిక హక్కులుగా గ్యారంటీ చేయబడ్డట్టే ఉద్యోగ, ఉపాధి కల్పన హక్కుకు కూడా గ్యారంటీ కల్పించాలి. ఏ నిరుద్యోగి యాచకుడు కాదు? ఉద్యోగ, ఉపాధి కల్పన ప్రభుత్వాల బాధ్యత. సంపన్నుల సంపదపై అదనపు పన్నుతోనే నిరుద్యోగాన్ని సమూలంగా నిర్మూలించవచ్చు. యువశక్తిని నిర్లక్ష్యం చేస్తే సమాజంలో విపత్కర పరిస్థితులకు దారితీస్తుంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగాల భర్తీ అంటూ హడావుడి చేసి, ఆశలు రేపి ఆ తర్వాత నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు మారాలి. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల మేరకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు చేయూతనిస్తూ ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సంపన్నుల సంపదపై అదనపు పన్ను విధించి నిరుద్యోగ పెనుభూతాన్ని దేశం నుండి తరిమివేయాలి. •



# 'కిల్లింగ్ హంటర్లు'గా కోచింగ్ సెంటర్లు!

ఐ.ప్రసాదరావు

దేశంలో సుమారు 1960 దాటిన తర్వాత నిరుద్యోగం పెరుగుతూ, గత దశాబ్దకాలంగా ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం తారాస్థాయికి చేరుకుంది. ప్రతీ సంవత్సరం లక్షల మంది విద్యార్థులు పలు రకాల చదువులు పూర్తి చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల కోసం, ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి అవకాశాల కోసం తగిన తర్ఫీదు, శిక్షణ, నైపుణ్యాలు సాధించడానికి దేశవ్యాప్తంగా ఉన్న అనేక కోచింగ్ సెంటర్లలో చేరుతున్నారు. న్యూఢిల్లీ, సూరత్, కోట, హైదరాబాద్, నంద్యాల, అవనిగడ్డ, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలు పట్టణాల్లో పేరు పొందిన కోచింగ్ సెంటర్లో వేల సంఖ్యలో చేరుతున్నారు. మంచి ఉద్యోగం సంపాదించి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి అనే ఉద్దేశ్యంతో సౌకర్యాలు లేకపోయినా అనేక కోచింగ్ సెంటర్లో చేరి లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు. ఇది ఇప్పుడు అందరినీ కలవరం పెడుతున్న సమస్య. ఉద్యోగమా, ప్రాణ రక్షణా? ఏది ముఖ్యం అంటూ మనలను వేధిస్తున్న ప్రశ్న. ఎవరిని అడిగినా ప్రాణమే కదా ముఖ్యం అని అంటారు. మరి ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు, వివిధ పాలక అజమాయిషీ సంస్థలు, యాజమాన్యం విద్యార్థుల రక్షణకు ఇస్తున్న గ్యారంటీ ఏమిటి? తేల్చవలసిన సమయం ఆసన్నమైంది. గతంలో సూరత్‌లో జరిగిన ప్రమాదం మరవకముందే, నేడు న్యూఢిల్లీలోని ఒక కోచింగ్ సెంటర్‌లో జరిగినప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు మరణించడం దేశం మొత్తాన్ని ఆందోళనకు గురి చేసింది. తర్ఫీదు కోసం వెళ్లిన విద్యార్థులు తనువు చాలించుట ఎంతో బాధాకరం. దీనికి బాధ్యులెవరు? ముమ్మాటికీ పాలక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు. ప్రభుత్వాలు అధికారులు అన్నింటికన్నా యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలి. లక్షలు, వేల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్న కోచింగ్ సెంటర్లు కనీసం విద్యార్థులకు సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం లేదు. ఇరుకైన తరగతి గదుల్లో వందలకొద్దీ విద్యార్థులను కూర్చోబెట్టి బోధిస్తున్నారు. అపార్ట్మెంట్‌లో బాగాపై అంతస్తులో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్నారు. ఇరుకైనా మార్గాలు, మెట్లు, ఏదైనా ఫైర్ యాక్సిడెంట్స్, షార్ట్ సర్క్యూట్‌వంటి ప్రమాదాలు జరిగితే ఏమిటి భద్రత? ఎవరు బాధ్యులు? ఈ విషయాలన్నీ ఇకనైనా ప్రభుత్వాలు, పాలక సంస్థలు దృష్టిసారించాలి. కోచింగ్ సెంటర్లు నిబంధనలు పాటిస్తున్నారా? ఫైర్ సేఫ్టీ మెజర్స్ తీసుకుంటున్నారా? తరగతి గదుల్లో గాలి వెలుతురు వస్తుందా? గది సామర్థ్యానికి అనుగుణంగా విద్యార్థులు ఉన్నారా? టాయ్లెట్ ఫెసిలిటీస్ ఎలా ఉన్నాయో పరిశీలన చేయాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలి. బిల్డింగ్ కోడ్ అనుసరించి నియమ నిబంధనలు పాటించేటట్లు చూడాలి. ఎంతో మంది తల్లిదండ్రులు తమ పిల్లలు వృద్ధిలోకి రావాలని, తలతాకట్టుపెట్టి మరీ చదువులు కోచింగ్‌లు ఇప్పిస్తున్నారు. ఉద్యోగం మాట ఎలాఉన్నా ఊపిరి తీసేవిధంగా విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఉంటే ఎలా? ప్రభుత్వాలు, అధికారులు ఏమి తనిఖీ చేస్తున్నారు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేస్తున్నారు తప్పా, ప్రమాదాలు జరగకుండా ఏంచర్యలు తీసుకోవాలో ఆలోచన చేయడం లేదు. దేశంలో దాదాపు ప్రతీనగరం, పట్టణంలోపలు రకాల కోచింగ్ సెంటర్లు, విద్యాసంస్థలు నడుస్తున్నాయి. వీటిపై నిఘా, నియంత్రణ ఉంచాలి. బేసిమెంట్, సెల్లార్, పార్కింగ్ ప్రాంతాల్లో కూడా కోచింగ్ సెంటర్లు, లైబ్రరీలు నడుపుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కువగా అపార్ట్మెంట్ గదుల్లో, ఇరుకు గదుల్లో, చిన్నచిన్న ఇల్లులో ఈకోచింగ్ సెంటర్లు, విద్యాసంస్థలు, హాస్టల్స్, వసతి గృహాలు నిర్వహిస్తున్నారు. వీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అదేవిధంగా కంప్యూటర్, లాప్‌టాప్ వంటి వాటికి సామర్థ్యానికి మించి కరెంటు కనెక్షన్లు ఇస్తున్నారు. మెయిన్‌టెనెన్స్ సరిగా చేయడంలేదు. మరి ఏమైనా ప్రమాదం జరిగితే ఏమిటిపరిస్థితి. ఇకనైనా గతంలో సూరత్, నేడుఢిల్లీలో జరిగిన ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వాలు, స్థానిక పరిపాలనా సంస్థలు, యాజమాన్యం, అధికారులు, విద్యాశాఖ, విద్యుత్‌శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వివిధ చదువులు చదివే విద్యార్థులకు, ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకునే వారికి పూర్తిభద్రత, రక్షణ కల్పించాలి. ఫీజుల కన్నా ప్రాణాలు విలువైనవి అని గ్రహించాలి. •

# ప్రకృతి వైపరీత్యాల పట్ల అవగాహన అవసరం



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచవ్యాప్తంగా అనేకానేక దేశాల్లో ప్రకృతి విపత్తులు విరుచుకు పడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తున్న విధ్వంసంతో ఆయా దేశాల ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం అవుతున్నది. సహజ, సాంస్కృతిక వనరులను ధ్వంసం చేసి, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే ప్రకృతిపరమైన, మానవ ప్రేరేపిత ఆకస్మిక సంఘటనలే విపత్తులు. విపత్తు అనే పదాన్ని ఇంగ్లీష్‌లో 'డిజాస్టర్' అంటారు. విపత్తు ఒక భయంకర పరిస్థితి. దీంతో సాధారణ జనజీవనం అస్తవ్యస్తం అవుతుంది. పర్యావరణ స్థితి విఛ్చిన్నం అవుతుంది. ప్రాణాలను రక్షించడానికి, పర్యావరణాన్ని కాపాడటానికి అవసరమయ్యే అత్యవసర పరిణామమే విపత్తు. భూమి కంపించడం వలన జరిగే వైపరీత్యాలు, జల వైపరీత్యాలు, వడగాలి, అగ్ని, మహమ్మారులు, అంతరిక్షం, ప్రభావాల సంఘటనలు, సౌరజ్వాలలు తదితరాల ప్రభావం మానవ జీవితంపై అధికంగా ఉంది. అలాగే ప్రపంచ యుద్ధాలు, ఉగ్రవాదం, నక్సలిజం, అణుబాంబులు లాంటివి మానవకారక విపత్తులు విపత్తుల కిందకి వస్తాయి. విపత్తుల వల్ల వరదలు 30శాతం, తుఫానులు 21శాతం, కరవు 189శాతం, మహమ్మారులు 15 శాతం, భూకంపాలు, సునామీలు 8 శాతం, భూతాపాలు 4శాతం, హిమపాతాలు 11శాతం, అగ్నిపర్వతాలు ఒక శాతం, కీటకదాడులు 1 శాతం నష్టాలు సంభవిస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం భారతదేశంలో సంభవించే విపత్తు వల్ల జాతీయ ఆదాయంలో యేటా 2.25 శాతం నష్టం వాటిల్లుతోంది. ప్రివెన్షన్ వెబ్ స్టాటిటిక్స్' రిపోర్టు ప్రకారం భారత్‌లో గత మూడున్నర దశాబ్దాలుగా దాదాపు 431 రకాల విపత్తులు సంభవించాయి. వీటి ద్వారా సుమారు 1,43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. 15 కోట్ల మంది ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వీటి ప్రభావానికి గురయ్యారు. సుమారు 4,800 కోట్ల అమెరికన్ డాలర్ల ఆస్తినష్టం అంతులేని మూల్యాన్ని చెల్లిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజా నివేదిక కుండబద్దలు కొట్టింది. 20 యేళ్లలో విపత్తుల కారణంగా దేశం 7,950 కోట్ల డాలర్లు (సుమారు రూ.5.91 లక్షల కోట్లు) నష్టపోయింది. ఆర్థిక నష్టాలు, పేదరికం, విపత్తులు పేరిట 2017 ఆగస్టులో విడుదలైన నివేదికలో వివిధ దేశాలు నష్టపోయిన మొత్తం విలువ 2.9 లక్షల కోట్ల డాలర్లుగా తేలింది. అంతకుముందు 20 యేళ్ల వ్యవధి నష్టాల కంటే ఇది రెట్టింపు. ప్రపంచంలో విపత్తుల వల్ల నష్టపోతున్న వారి సంఖ్య 211 మిలియన్లు. విపత్తుల వల్ల భారత్‌లో యేటా 10 బిలియన్ల డాలర్ల నష్టం జరుగుతోంది. మనదేశంలో భూమి వరదలకు 12 శాతం (8శాతం) గురవుతోంది. డిజాస్టర్ నాలెడ్జ్ నెట్‌వర్క్ రిపోర్డుల ప్రకారందేశంలోని 29రాష్ట్రాలు ఏడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 22 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఏదో ఒక విపత్తుకు తరచు గురవుతున్నాయి. దేశంలోని తీర ప్రాంతం విశిష్టమైన ప్రకృతి వనరులు, జీవవైవిధ్యానికి ప్రతీకలు. దేశ ఆర్థిక పరిపుష్టిలో విశేషమైన పాత్ర ఇవి పోషిస్తున్నాయి. 13 రాష్ట్రాల్లోని 84జిల్లాలు, అండమాన్, లక్షద్వీప్ కేంద్రపాలిత రాష్ట్రాల్లో 7,500 కిలోమీటర్లలో సముద్రతీర



ప్రాంతం విస్తరించిఉంది. వీటిల్లో గుజరాత్ (1,214 కి.మీ) ఆంధ్రప్రదేశ్ (7.కి.మీ) రాష్ట్రాల్లో అధికంగా తీరప్రాంతం ఉంది. అడవులు, చిత్తడి నేలలు, పగడపు దిబ్బలు, ఉప్పు నీటి కయ్యలు, ఇసుక నేలలు వంటి జీవవైవిధ్యం తీర ప్రాంతాల్లో ఉంటాయి. తీరంలోని యాభై కిలోమీటర్ల లోపు రమారమి ముప్ఫైకోట్ల మేర జనాభా నివసిస్తుంది. పర్యావరణ సమతుల్యత లోపించడం వాతావరణంలో పెనుమార్పులు విపత్తులకు మూలకారణం పెరుగుతున్న జనాభా, నగరీకరణ, తీర నియంత్రణ, నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలు, పరిశ్రమలు, ఓడరేవుల విస్తరణ తీరంలోని జీవ వైవిధ్యానికి చేటుతెస్తూ సమస్యకు ఆజ్యం పోస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాలైన తుఫానులు, వరదల్లో మృతి చెందేవారికి ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇస్తోంది. ప్రకృతి విపత్తులు, బీమారంగం తన పాత్రను ఎక్కువగా నిర్వర్తిస్తూ వస్తూంది. ఈరంగం కొన్నినష్టాలను పూడ్చుటకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తుంది. హారికేన్లు, దావాలనాలు, ఇతర విపత్తులు సంభవించినప్పుడు ఈ బీమా రంగం సాయం అందిస్తున్నది. 2009నాటి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ జీ.వో 23 ప్రకారం పూర్తిగా దెబ్బతిన్న ఇంటికి ఐదువేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న ఇంటికి నాలుగువేల రూపాయలు, బట్టల కోసంరూ.1500, పాత్రల కోసం రూ.1500, బియ్యం 20 కిలోలు, కిరోసిన్ ఐదు లీటర్లు ఇస్తారు. పర్యావరణ పరిరక్షణచట్టం (1986)కు అనుబంధంగా తీర ప్రాంత నియంత్రణ నిబంధనల పేరిట కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్‌జెడ్)నోటిఫికేషన్‌ను కేంద్ర ప్రభుత్వం 1991లో అమలులోకి తీసుకొచ్చింది. కొన్ని వర్గాల కార్యకలాపాలకు అడ్డుగా ఉన్న ఈ నిబంధనలను అమలు చేయడంలో ప్రభుత్వ వ్యవస్థ విఫలమైంది. విదేశీ నౌకానియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, ప్రమాదకర వ్యర్థాల నిర్వహణ అటవీ, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక చట్టాలు తీరప్రాంత పరిరక్షణతో ముడిపడి ఉన్నాయి. 1991 నాటి నిబంధనల్లో తీరాన్ని మూడు విభాగాలుగా విభజించారు. ఆయాప్రాంతాల్లో వివిధ నిర్మాణం చేపట్టడానికి నియంత్రణలు విధించారు. అయితే పలు ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలు చేపట్టే కార్యక్రమాలకు ఇవి అడ్డుగాఉన్నాయన్న ఉద్దేశంతో నిబంధనల్లో సవరణలు తీసుకొచ్చారు తప్పితేనోటిఫికేషన్ లక్ష్యాలకు అనుగుణంగా నియమాలు అమలు చేసిన దాఖలాలు తక్కువ. సీఆర్జెడ్ నిబంధనలను 1991మధ్యకాలంలో 12సార్లు సవరించి వివిధ అభివృద్ధి కార్యక్రమాల విస్తరణకు అనుమతించారు. ఈ నోటిఫికేషన్ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రాలదే. అయితే నిబంధనలు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను నియంత్రించి ప్రకృతి వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అభివృద్ధి పనుల పేరిట మడఅడవులు, హరితవనాలను విచ్చలవిడిగా ధ్వంసం చేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు, కేంద్రప్రభుత్వ గ్రాంట్లతో రాష్ట్రప్రభుత్వం రూపొందించిన విపత్తుల యాజమాన్య ప్రణాళికల అమలు మొక్కుబడిగా మారాయి. 2011 నుంచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నిర్మించ తలపెట్టిన బహుళప్రయోజక షెల్టర్ల దశాబ్దాలక్రితం నాటి తుఫాను షెల్టర్లు పూర్తిగా శిథిలమయ్యాయి. ప్రకృతి వైపరీత్యాల నివారణకై, ప్రణాళికలను బడ్జెట్లో ప్రత్యేకంగా పొందుపర్చాల్సిన అవసరం ఉంది. నష్టం అంచనాలో పౌర సమాజం, స్వచ్ఛంద సంస్థలను భాగస్వాములను చేయాలి. ప్రకృతి వ్యవస్థలకు హానికలగకుండా, గొలుసుకట్టు హరిత వనాల పెంపకానికి, మడ అడవుల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ వనీకరణ నిధులను సమకూర్చాలి. వైపరీత్యాలకు దారి తీయకుండా తీరప్రాంత వనరుల వినియోగం జరిగేలా చర్యలను ప్రభుత్వం ముమ్మరంచేయాలి. క్షేత్రస్థాయి నుంచి పైదాకా ప్రభుత్వవ్యవస్థల స్పందనబట్టి బాధితప్రజలకు భవిష్యత్తులో విపత్తులను ఎదుర్కోగలమనే ధైర్యంకలిగించాలి. •

జమ్మూలో ఉగ్రదాడులు, ఎన్‌కౌంటర్లలో

# 28 మంది మృత్యువాత

## లోక్‌సభలో హోమ్‌శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ వెల్లడి




**న్యూఢిల్లీ, జులై 30:** జమ్మూకశ్మీర్‌లో ఈ యేడాది జులై 21 వరకూ 11 ఉగ్రదాడుల ఘటనలు, 24 ఎన్‌కౌంటర్లు చోటుచేసుకున్నాయని, భద్రతా సిబ్బంది, పౌరులు సహా 28 మంది మృతి చెందారని కేంద్ర హోంమంత్రిత్వశాఖ మంగళవారం లోక్‌సభలో తెలిపింది. గత యేడాదితో పోలిస్తే ఈ యేడాది జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు తగ్గుముఖం పట్టాయని హోమ్‌శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు. ఈ యేడాది జులై 21వ తేదీ వరకు 14 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు మృతి చెందారని, గత యేడాది 46 ఉగ్రవాద ఘటనలు, 48 ఎన్‌కౌంటర్లలో 30 మంది భద్రతా సిబ్బంది, 14 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. 2018 జమ్మూకశ్మీర్ రాష్ట్రంగా ఉన్నప్పుడు 229 టెర్రరిస్ట్-ఇనీషియేటెడ్ ఇన్సిడెంట్లు, 189 ఎన్‌కౌంటర్లు, కౌంటర్ టెర్రర్ ఆపరేషన్లలో 146 మంది (91 మంది భద్రతా సిబ్బంది, 55 మంది పౌరులు) మరణించారని చెప్పారు. అదే యేడాది 1328 రాళ్ల రువ్వుడు ఘటనలు, 52 ఆర్గనైజ్ హర్తాళ్లు జరిగాయని మంత్రి వివరించారు.

**ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్':** ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చినప్పటి నుంచి ఉగ్రవాద ఘటనలు జమ్మూకశ్మీర్‌లో తగ్గుముఖం పట్టాయని నిత్యానంద రాయ్ చెప్పారు. శాంతి, సుస్థిరతల కోసం భద్రతా చర్యలు పటిష్ట మయ్యాయని వివరించారు. ఉగ్ర నిధులపై విరు చుకుప డటం, టెర్రరిస్టులు, వారి అసోసియేట్లకు చెం దిన ఆస్తులు జప్తు, సంఘ వ్యతిరేక సంస్థలపై నిషేధం, చొరబాట్ల నిరోధానికి బహుళ అంచెల వ్యూహం అమలు, అధునాతన భద్రతా సామగ్రి సమకూర్చడంవంటి చర్యలను ప్రభుత్వం తీసుకుందనితద్వారా జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని తుడిచివేసేందుకు కీలక చర్యలు తీసుకుందని వివరించారు.

# ప్రచారంలో కమలా హారిస్ దూకుడు

## 3.60 లక్షల మంది వలంటీర్ల మద్దతు



**వాషింగ్టన్, జులై 30:** అమెరికా అధ్యక్ష పోటీకి సిద్ధమవుతున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు డెమోక్రాట్ల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. ఇప్పటికే భారీ మొత్తంలో విరాళాలు వెల్లువెత్తుతుండగా.. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది వలంటీర్లు చేరడం విశేషం. దేశ అధ్యక్షుడు జోబైడెన్ రేసు నుంచి వైదొలగిన తర్వాత.. కమలా హారిస్‌కు డెమోక్రటిక్ పార్టీ నుంచి పోటీకి మార్గం సుగమమైంది. దీంతో షికాగోలో వచ్చే నెల జరగనున్న పార్టీ జాతీయ సమావేశంలో ఆమె అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ క్రమంలో పార్టీలో ఆమెకు మద్దతు కూడా పెరుగుతోంది. ప్రచారం ప్రారంభించిన వారం వ్యవధిలోనే దాదాపు 20 కోట్ల డాలర్లను ఆమె బృందం సేకరించడం గమనార్హం. వీటిలో ఎక్కువ మొత్తం కొత్త మద్దతుదారుల నుంచే అందినట్లు తెలుస్తోంది. 'కమలా హారిస్ ప్రచారంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. రోజురోజుకు విశేష ఆదరణ లభిస్తోంది. ఒక వారంలోనే 200 మిలియన్ల డాలర్ల విరాళాలు సేకరించాం. అయితే.. ఇందులో మూడిం రెండు వంతుల విరాళాలు కొత్త మద్దతుదారుల నుంచే అందాయి. ప్రచార పర్వంలో తాజాగా 3.60 లక్షల మంది భాగమయ్యారు' అని హారిస్ ఫర్ ప్రెసిడెంట్ బాటిల్‌గ్రౌండ్ స్టేట్స్ డైరెక్టర్ డాన్ కన్నీనెన్ వెల్లడించారు. కాగా.. అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు 100 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌ను ఎదుర్కొనేందుకు కమలా హారిస్ తీవ్రంగా యత్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.

# 'పెన్షన్ జాప్యం'పై సుప్రీం కోర్టు ఆగ్రహం

## కేంద్ర ప్రభుత్వానికి రూ.2 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ, జులై 30:** భారత సైన్యంలో రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు చెల్లించే పెన్షన్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోకపోవడంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్' పథకం ప్రకారం పింఛను చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ ప్రక్రియలో యేళ్ల తరబడి జాప్యం చేస్తోందని మండిపడింది. ఈ క్రమంలో కేంద్రానికి రూ. 2 లక్షల జరిమానా విధించింది. ప్రభుత్వానికి చివరి అవకాశం ఇచ్చిన సర్వోన్నత న్యాయస్థానం నవంబరు 14లోగా సమస్యను పరిష్కరించాలని ఆదేశించింది. లేదంటే పెన్షన్ పెంపుపై తామే ఆదేశాలు ఇవ్వాల్సి వస్తుందని హెచ్చరించింది.

పదవీవిరమణ పొందిన అధికారుల పింఛనుకు సంబంధించి నెలకొన్న సమస్యలపై దాఖలైన పిటిషన్లను జస్టిస్ సంజీవన ఖన్నా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసం విచారించింది. ఈ క్రమంలో యేళ్ల తరబడి ప్రభుత్వం ఓ నిర్ణయానికి రాకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఎన్నాళ్లు ఇది కొనసాగుతుంది? 2021 నుంచి ఈ వ్యవహారంపై చర్చ జరుగుతోంది. అయినా నిర్ణయం తీసుకోలేదు' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. నవంబరు 14లోగా తుది నిర్ణయం తీసుకోకుంటే రిటైర్డ్ రెగ్యులర్ కెప్టెన్లకు 10 శాతం పెన్షన్ పెంచేలా తామే ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది. కేంద్రం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భట్టి వాదిస్తూ.. 'క్షమాపణలు మాత్రమే చెప్పగలను. మాకు మరో అవకాశం ఇవ్వండి. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటాం. మూడు నెలల గడువు ఇవ్వండి' అని విజ్ఞప్తి చేశారు. ఇందులో ఆరు సమస్యలున్నాయని వీటిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని, ఇందుకోసం మరో అవకాశం ఇవ్వాలని కోరారు. తొలుత అందుకు న్యాయస్థానం నిరాకరించినప్పటికీ.. చివరగా ఓ అవకాశం ఇస్తున్నట్లు పేర్కొంది.

# ఇంకా జాడ తెలియని 12మంది విద్యార్థులు

## ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఉదంతంపై ఎంపి పప్పు యాదవ్



**న్యూఢిల్లీ, జులై 30:** ఓల్డ్ రాజింద్రనగర్‌లోని ఐఎస్ కోచింగ్ సెంటర్‌లోని సెల్లార్‌ను వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన తీవ్ర సంచలనం సృష్టించిన నేపథ్యంలో లోక్‌సభ ఎంపి పప్పుయాదవ్ మంగళవారం నాడు కీలక వ్యాఖ్యలు చేశారు. కోచింగ్ సెంటర్‌లోని 10 నుంచి 12 మంది విద్యార్థుల జాడ ఇప్పటికీ తెలియకుండా ఉందని అన్నారు. కోచింగ్ సెంటర్‌లో మృతి చెందిన విద్యార్థులు ముగ్గురు మాత్రమే కాదు. ఆరుగురు మిస్సింగ్ విద్యార్థుల లిస్ట్ కూడా ఉంది. అయితే కనీసం 10 నుంచి 12 మంది ఆచూకీ గల్లం తయినట్లు అనుకుంటున్నాను. వాస్తవాలను దాచిపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి అని యాదవ్ పేర్కొన్నారు. దేశంలో కోచింగ్ సంస్థల విషయంలో ఎలాంటి దూరదృష్టి లేదని, ఎలాంటి గైడ్‌లైన్స్ లేవని పప్పుయాదవ్ అన్నారు. కోచింగ్ సంస్థలను నియంత్రించేందుకు ప్రభుత్వం చట్టం తేవాలని సూచించారు. విద్యార్థులకు ఎక్కడా భద్రత లేదని, వంచనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. కోటలో 900 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, బీహార్ నుంచే అత్యధికంగా 60 శాతం విద్యార్థులు చదువులకోసం బెంగళూరు, కోట, ఢిల్లీ వెళుతున్నారని, యూపిఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే వారిలో ఎక్కువ మంది బీహార్ విద్యార్థులే ఉంటున్నారని చెప్పారు. బీహార్ ప్రజలు ఇతర రాష్ట్రాల్లో తమ పిల్లల చదువులకు రూ.40,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం మాత్రం వారి భద్రతపై ఎలాంటి దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కాగా మరోవైపు యుపిఎస్సీ ఆశావహుల మరణంపై ఢిల్లీ ఓల్డ్ రాజేంద్రనగర్‌లో విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు. భారీ వర్షాలతో కోచింగ్ సెంటర్‌లోని సెల్లార్‌లోకి వరద నీరు ముంచెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని, ఇతమిథంగా మృతుల సంఖ్య వెల్లడించాలని నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ కోచింగ్ సెంటర్లపై కొరడా : మేయర్ షెల్లీ ఒబెరాయ్



**న్యూఢిల్లీ, జులై 30:** ఢిల్లీలో పలు కోచింగ్ సెంటర్లను అక్రమంగా బేస్‌మెంట్స్‌లో నడిపిస్తున్నారని మేయర్ షెల్లీ ఒబెరాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణ చట్టాలను కోచింగ్ సెంటర్ నిర్వాహకులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని ఆమె ఆరోపించారు. అక్రమంగా నడుస్తున్న అన్ని కోచింగ్ సెంటర్లపై తాము కఠిన చర్యలు చేపడతామని షెల్లీ ఒబెరాయ్ హెచ్చరించారు. ఈ కోచింగ్ సెంటర్ల నిర్వాకానికి బాధ్యులైన అధికారులపైనా చర్యలు ఉంటాయని చెప్పారు. సంస్కృతి అకాడమీ బేస్‌మెంట్‌లో చట్టవిరుద్ధంగా కోచింగ్ సెంటర్ నడుస్తోందని, ఇది ఎంసిడి నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. ఎంసిడి ఇలాంటి నిర్మాణాలపై కొరఢా ఝుళిపిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఢిల్లీ అంతటా అక్రమ కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. కాగా, ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన ఈ ఘటనపై ఉవ్వెత్తున నిరసన వ్యక్తమవుతోంది. ఈ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇక ఈ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజ్యసభలో మాట్లాడారు. కోచింగ్ సెంటర్‌లో జరిగిన దురదృష్టకర ఘటనలో ముగ్గురు యుపిఎస్సీ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం ఉందని, జవాబుదారీతనం నెలకొనేలా చూస్తే ఇలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటం తమ బాధ్యతని మంత్రి వివరించారు.

## మనీలాండరింగ్ కేసులో మాజీ మంత్రికి ఊరట..

# నవాబ్ మాలిక్‌కు బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు



**ముంబయి, జులై 30:** మనీలాండరింగ్ కేసులో ఎన్సీపి నేత, మహారాష్ట్ర మాజీ మంత్రి నవాబ్ మాలిక్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆయనకు బెయిల్‌ను మంజూరు చేసింది. కిడ్నీ వ్యాధితో పాటు పలు సమస్యలతో బాధపడుతున్నానంటూ మాలిక్ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. రెగ్యులర్ బెయిల్‌పై హైకోర్టు ఆదేశాలు ఇచ్చే వరకు ఉపశమనం కొనసాగుతుందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఆరోగ్య సమస్యలతో బాంబే హైకోర్టు బెయిల్‌ను నిరాకరించడంతో ఈ నెల 31న నవాబ్ మాలిక్ సుప్రీంకోర్టు తలుపుతట్టారు. బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేల ఎం త్రివేది, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించి బెయిల్‌ను మంజూరు చేసింది.

గ్యాంగ్‌స్టర్ దావూద్ ఇబ్రా హీం, అతని సహచరులతో సంబంధాల కేసులో ఫిబ్రవరి 2022లో నవాబ్ మాలిక్‌ను ఇడి అరెస్టు చేసింది. గత ఎనిమిది నెలలుగా మాలిక్ ఆరోగ్యం క్షీణిస్తోందని దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలతో బాధపతున్నారని న్యాయవాది అమిత్ దేశాయ్ హైకోర్టులో వాదనలు వినిపించారు. అయితే ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లుగా కిడ్నీ సరిగా పని చేయడం లేదని సూచించే వైద్య నివేదికలు అందించలేదని హైకోర్టు పేర్కొంది.



# సహకార సొసైటీల్లో మహిళలకు 33% రిజర్వేషన్

## దేశంలోని మొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్

**డెహ్రాడూన్,జులై 30:** ఉత్తరాఖండ్ప్రభుత్వం సహకార వ్యవస్థలో కూడా మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలుచేసే నిర్ణయాన్ని కేబినెట్ ఆమోదించింది. భారత్‌లో మొట్టమొదటి రాష్ట్రంగా నారీశక్తి బిల్లును అమలుచేస్తోంది ఉత్తరాఖండ్. గతంలోకూడా ఉమ్మడి పౌరస్మృతి బిల్లును అమలుచేసిన మొట్టమొదటి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ ప్రచారంలోకి వచ్చినసంగతి తెలిసిందే. సీఎం పుష్కరసింగ్ ధామి కేబినెట్ సహకార మంత్రి డా.ధన్‌సింగ్ రావత్ అమలుచేసిన ఈప్రతిపాదనను ఏకగ్రీవంగా ఆమోదించింది. సహకార బ్యాంకులు,సొసైటీల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధమేనని రావత్ తెలిపారు. మహిళా సాధికారతలో ఇదొక చరిత్రాత్మక మైలురాయి వంటిదని మంత్రి రావత్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనితో రాష్ట్రంలోని వివిధ సహకార సొసైటీలు, జిల్లా సహకార బ్యాంకులు, బహుళ ప్రయోజనకారి సహకార సొసైటీలు, రాష్ట్రస్థాయి సహకార సొసైటీల్లో మహిళలకు కేటాయించేందుకు ఈ రిజర్వేషన్లు అమలుకు వస్తాయన్నారు. మహిళలను అన్ని రంగాల్లోనుప్రోత్స హించాలన్నదే తమ అభిమతమని రాష్ట్రమంత్రి అన్నారు. సహకార రంగంలో కూడా వారి నాయకత్వాన్ని అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఈ రిజర్వేషన్లు అమలుచేయడం ద్వారా దేశంలోనే మొదటి రాష్ట్రంగా ఉత్తరా ఖండ్ నిలిచిందని ధన్‌సింగ్ రావత్ తెలిపారు. సహకార సొసైటీల్లో పురుషుల గుత్తాధిపత్యాన్ని ఈ రిజర్వేషన్‌తో కట్టడిచేసినట్లవుతుందన్నారు.

# దేశ బడ్జెట్‌ను మూడురెట్లు పెంచాం..

## కొత్తకొత్త ఆవిష్కరణలతో ప్రగతిపథంలోకి భారత్

### సిఐఐ సదస్సులో ప్రధాని మోడీ



అనంతర సదస్సులో మంగళవారం మోడీ మాట్లాడారు.

**న్యూఢిల్లీ,జులై 30:** కొత్తకొత్త ఆవిష్కరణలతో భారత్ కొత్త ప్రగతిపథంలోకి వెళుతోందని, ఈ ఆవిష్కరణల్లో కొత్త ఒరవడి సృష్టించేందుకు దేశం నిర్మాణాత్మక ప్రగతి మార్గంలో దూసుకుపోతోందని ప్రధానిమోడీ అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎదుర్కొంటూ పారిశ్రామికంగా ముందడుగు వేస్తున్నామని చెప్పారు. పదేళ్లకాలంలో దేశ బడ్జెట్‌ను మూడింతలుచేసామని వెల్లడించారు. భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన బడ్జెట్ అనంతర సదస్సులో మంగళవారం మోడీ మాట్లాడారు. తనమూడోదఫా పాలనలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ఎనిమిదిశాతం వృద్ధిరేటుతో భారత్ దూసుకుపోతోందని అన్నారు. ఈతరుణంలో మనదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారేరోజు ఎంతో దూరంలో లేదని, ప్రపంచ వృద్ధిలో మన దేశ వాటా 16శాతంగా ఉందని గత పదేళ్లల్లో మూలధన వ్యయం ఐదురెట్లుపెరిగి 11.11 లక్షలకోట్లకుచేరిందని చెప్పారు. ఇపుడు భారత్‌లో 1.40 లక్షల స్టార్టప్ కంపెనీలున్నాయని, ముద్రాపథకం కింద రుణాలు తీసుకుని ఎనిమిది కోట్లమంది వ్యాపారాలుచేస్తున్నట్లు తెలిపారు. పదేళ్లలో సుమారు 25 కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేశామని సులభతర జీవనం, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనపై మా ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించిందని మోడీ తెలిపారు. మహమ్మారి సమయంలో మనం వృద్ధి గురించి చర్చలు జరిపేవారమని, త్వరలోనే భారత్ అభివృద్ధిపథంలో నడుస్తుందని తాను ఆనాడే చెప్పానన్నారు. ఇపుడు అదే నమోదవుతున్నదని గుర్తుచేసారు. కరోనాతో పోరాటం తర్వాత కూడా భారత్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లామనిమోడీ మాట్లాడారు. జులై 23న పార్లమెంటులో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌నుప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దానిపై పరిశ్రమ వర్గాలనుంచి సానుకూల అభిప్రాయం వ్యక్తం అయింది. సామాన్యుడి ప్రయోజనాలపై దృష్టిపెడుతూనే ఆర్థికలోటును పూడ్చేందుకు ప్రయత్నాలుచేసారని భారత పారిశ్రామిక సంఘాల సమాఖ్య సిఐఐ అభిప్రాయం వ్యక్తంచేసింది.

# భార్యను అడవిలో ఇనుపగొలుసులతో బంధించిన భర్త

## మాజీ భర్తకోసం పోలీసులు విస్తృత గాలింపు



**ముంబయి,జులై 30:** తన అమెరికా భార్యను అడవుల్లోకి తీసుకెళ్లి ఇనుపగొలుసులు వేసి చెట్టుకు కట్టేసి వెళ్లిపోయిన భర్తపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదుచేసారు. మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లాలో ఉన్న అడవిలో ఆమె చెట్టుకు కట్టేసి ఉండగా ఒక గొర్రెల కాపరి గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీనితో పోలీసులు వెంటనే అప్రమత్తం అయి అడవికి వెళ్లి ఆమెను విడిపించారు. ఆమెకు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమె ఇచ్చిన ఫిర్యాదునుచూస్తే పోలీసులే నివ్వెరపోయారు. సింధుదుర్గ్ జిల్లాలోని సోనుర్లి గ్రామం సమీపంలో ఉన్న అడవిలో ఆమె భర్త ఈ 50 ఏళ్ల అమెరికా భార్యను వదిలించుకోవాలనే లక్ష్యంతోనే ఇలాచేసినట్లు తేలింది. ఆమె అరుపులను అటుగా వెళుతున్న గొర్రెల కాపరి విని పోలీసులకు ఫిరానయదుచేసాడు. ఆమెను గొలుసులతో కట్టేసి ఉంచారని చెప్పడంతో హుటాహుటిన ఆప్రాం తానికి వెళ్లిన పోలీసులు ఆమె ఆధార్‌కార్డ్‌ను అమెరికా పాస్‌పోర్టును గుర్తించి ఆధార్‌కార్డుపై తమిళనాడు చిరునామాను కూడా గుర్తించారు. ఆమెను లలితా కాయిగా ఆధార్ కార్డులో పేరు ఉన్నట్లు చూసారు. ఆమె వీసా కాలపరిమితి తీరిపోయింది. గత పదేళ్లుగా ఆమె భారత్‌లోనే నివసిస్తోందని పోలీసులు తెలిపారు. సమీపం లోనే ఉన్న గోవాకు చికిత్సకోసం పోలీసులు ఆమెను తరలించారు. మానసిక సమస్యలతో ఆమె బాధపడుతోందని వైద్యులు తెలిపారు. ఆమెవద్ద వైద్యులు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్లను కూడా పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. ఆసుపత్రిలో ఆమె రాసిచ్చినసోట్ అధికంగా ఆమె మాజీ భర్తపై హత్యాయత్నం కేసును నమోదు చేసారు. ఆమె వ్యక్తిగతభద్రతకు ముప్పుతెచ్చిన అభియోగాలుకూడా ఆమెపై నమోదయ్యాయి. అక్రమంగా ఆమెను అడవిలో కట్టేసిన సంఘటనపైనా భారతీయ న్యాయసంహిత (బిఎన్ఎస్) ఆధారంగా కేసులు నమోదుచేసినట్లు సింధుదుర్గ్ ఎస్పీ సౌరభ్ అగర్వాల్‌కేసులు నమోదుచేసారు. మహిళా వాంగ్మూలాన్ని అధికారికంగా నమోదుచేయాల్సి ఉంది. మాజీ భర్తకోసం పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి. అయితే ఆమె చెపుతున్నట్లు ఆమె మాజీభర్త ఆమెను గొలుసులతో కట్టేశాడని చేస్తున్న ఫిర్యాదుపైనా పరిశీలనచేస్తామని చెప్పా రు. ఆమె రాసిన లేఖలోని ప్రతి అంశంపైనా దర్యాప్తుచేస్తామని తెలిపారు. ఆమెవద్ద ఉన్న వైద్యుల చీటీలను రికవరీచేసిన పోలీసులు ప్రస్తుతం ఆమె మానసిక ఆనారోగ్యంపై చికిత్సపొందుతున్నట్లు తేలిందని ఎస్పీ చెప్పారు. ఆమెకు స్కిజోఫ్రీనియా వ్యాధి ఉన్నట్లు పోలీ సులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం పోలీసు బృందాలు తమిళనాడు, గోవాల్లో ఆమె భర్తను పట్టుకునేందుకు విస్తృత

# బెంగాల్ స్పీకర్‌పై బిజెపి అవిశ్వాసం నోటీసు



**కోల్‌కత్తా, జులై 30:** పశ్చిమబెంగాల్ స్పీకర్ బిమన్ బంధోపాధ్యాయ్‌పై బిజెపి శాసనసభా పక్షం ఎమ్మెల్యేలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఈమేరకు 50 మంది బిజెపి ఎమ్మెల్యేలు అసెంబ్లీ కార్యదర్శి సుకుమార్ రాయ్‌కు మంగళవారం మధ్యాహ్నం నోటీసును అందచేసారు. శాసనసభలో బిజెపి పక్ష నాయకుడు సువేందు అధికారి సుకుమార్‌రాయ్ కార్యాలయానికి వెళ్లి ఈ తీర్మానం ప్రతిపాదనను అందచేసారు. గత ఏడాది కూడా బిజెపి శాసనసభా పక్షం ఇదే తరహా అవిశ్వాస తీర్మానాన్ని స్పీకర్‌పై ప్రతిపాదించింది. అంతేకాకుండా ఈ అవిశ్వాసంపై చర్చకు పట్టుబట్టింది. అయితే ఆనాడు స్పీకర్ ఈ తీర్మానం ప్రతిపాదనను అనుమతించారు. ఇపుడు తాజాగా మళ్లీ అవిశ్వాసం ప్రతిపాదన వచ్చింది. బిజెపి వర్గాల కథనం ప్రకారం మొత్తం 18 పాయింట్లను స్పష్టంచేస్తూ బందోపాధ్యాయ్ స్పీకర్‌గా సభనుంచి ఎందుకు తొలగించరాదో తెలపాలంటూ ఈ ప్రతిపాదనల్లో స్పష్టంచేసారు. ప్రతిపక్షం ప్రతిపాదించిన ఈ తీర్మానం అయినాకూడా స్పీకర్ డిస్మిస్ చేస్తున్నారని, ప్రజాప్రయోజనాలున్న వాటికిసైతం స్పీకర్ టిఎంసికి వంతపాడుతూ డిస్మిస్‌చేసు న్నాం న్నారు. అసెంబ్లీ కార్యదర్శికి ఇచ్చిన తర్వాత అధికారి మ ఆట్లాడుతూ స్పీకర్ రాజ్యాంగ నిబంధనలను అన్ని కోణాల్లోను ఉల్లంఘిస్తున్నారని, ఒక స్పష్టమైన రాజకీయ పార్టీకి అనుగుణంగా ఆయన వ్యవహరిస్తూ స్పీకర్ కుర్చీని కూడా అవమానిస్తున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగపదవిలో ఉన్న స్పీకర్ నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ప్రతిపక్ష వాణిని నిరంతరం తొక్కిపెట్టేందుకే ఆయన ప్రయత్నించారని ఆరోపించారు. కీలకమైన అంశాల్లో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. అందువల్లనే తాము అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం ఈ ప్రతిపాదనను అవహేళన చేసింది. తన నాయకత్వం కాపాడుకునేందుకే ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి ఇలాంటి కారుచౌక ట్రిక్కులకు పాల్ప డుతున్నారని పార్టీ ప్రతిష్టను కాపాడుకోవడం కోసం ఇలా అలవికాని చర్యలకు పాల్పడుతున్నట్లు టిఎంసి నాయకులు ప్రతివిమర్శలుచేసారు.

# ట్రంప్ ఫొటోపై ఫేస్‌బుక్ క్షమాపణలు!




**వాషింగ్టన్, జులై 30:** ట్రంప్‌పై కాల్పులు జరిగిన సమయంలో తీసిన ఒరిజనల్ ఫొటోను తమ సిస్టమ్ పొరపాటుగా ఫొటోగా గుర్తించినట్లు ఫేస్‌బుక్ పేర్కొంది. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై హత్యాయత్నం సమయంలో ఆయన పిడికిలి బిగించి ఉన్న ఫొటోను నకిలీగా గుర్తించడంపై ఫేస్‌బుక్ క్షమాపణలు తెలిపింది. ఫ్యాక్ట్ చెక్‌లో భాగంగా ట్రంప్ ఫొటోలను పరిశీలిస్తున్న సమయంలో ఒరిజినల్ ఫొటోను సిస్టమ్ ఫేక్‌గా గుర్తించిందని ఫేస్‌బుక్ వెల్ల డించింది. ఈ విషయంపై మెటా పబ్లిక్ అఫైర్స్ డైరెక్టర్ డాని లివర్ ఎక్స్ వేదికగా స్పందించారు. 'ట్రంప్ ఫొటోలను ఫ్యాక్ట్ చెక్ చేస్తున్న సమయంలో అతడి చుట్టూ ఉన్న రహస్య ఏజెంట్లు నవ్వుతున్నట్లు ఉన్న ఓ ఫొటోను ఫేక్‌గా గుర్తించిన సిస్టమ్.. ఒరిజనల్ ఫొటో కూడా ఫేక్ అని తప్పుడు లేబులింగ్ ఇచ్చింది. సిస్టమ్‌లో సాంకేతిక సమస్యల కారణంగా ఒక్కోసారి ఇలా జరుగుతుంది. పొరపాటును గుర్తించి సరిదిద్దుకున్నాం. క్షమాపణలు తెలియ జేస్తున్నాం అని డాని లివర్ రాసుకొచ్చారు. ఇటీవల పెన్సిల్వేనియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఓ దుండగుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే.

అయితే ఆ సమయంలో తనపై బుల్లెట్లు దూసుకొచ్చినా ఆయన భయ పడలేదు. పైకి లేచి ఫైట్..ఫైట్ అంటూ నినా దాలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు, సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రంప్ పిడికిలి బిగించిన నినదిస్తున్న ఫొటో, వీడి యోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రంప్ పిడికిలి బిగించి నినదిస్తున్న ఫొటో అసోసియేటెడ్ ప్రెస్ ఫొటోగ్రాఫర్ ఇవాన్ వుక్సీ తీశారు. ఆ ఘటన తర్వాత ట్రంప్‌కు విజయావకాశాలు భారీగా పెరిగినట్లు పోల్‌స్టర్ తన నివేదికలో వెల్లడించింది.

# జార్ఖండ్‌లో రైలు ప్రమాదం: ముగ్గురు మృతి, 20 మందికిగాయాలు



**రాంచి, జులై 30:** తాజాగా జార్ఖండ్‌లోని ముంబయి -హౌరా -ముంబ మెయిల్‌కు చెందిన 18 బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, 20మందికిపైగా గాయపడ్డారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వరుస రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ప్రభుత్వ వైఫల్యం వల్లే ఈ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయంటూ మోడీ ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. సరిగ్గా అలాంటి వేళ జమ్మునుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో పంజాబ్‌లోని కాసుబేగ్ రైల్వే స్టేషన్‌లో రైలును నిలిపివేశారు. అనంతరం ప్రయాణికులను దింపి వేసి రైలులో ముమ్మర తనిఖీలు చేపట్టారు. అందులో భాగంగా బాంబు స్క్వాడ్, అగ్నిమాపక దళంతోపాటు వైద్య బృందాలు సైతం కాసు బేగ్ రైల్వేసేషన్‌కు చేరుకున్నాయి. పంజాబ్ లోని ఫిరోజ్‌పూర్ స్టేషన్ దాటిన అనంతరం జోధ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలులో బాంబు పెట్టినట్లు పోలీసులకు ఆగంతుకుడు ఫోన్ చేశాడు. దీంతో ఫిరోజ్‌పూర్‌కు 10కిలోమీటర్ల దూరంలో కాసుబేగ్ రైల్వే స్టేషన్ వద్ద ఈ ఎక్స్‌ప్రెస్ రైలును నిలిపి వేశారు. ఈ సందర్భంగా ఫిరోజక్ష్‌పూర్ జిల్లా ఎస్పీ రణధీర్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం ఎస్పీ రణధీర్ మాట్లాడుతూ పరిస్థితి పూర్తిగా అదుపులోను ఉందన్నారు. అన్ని జాగ్రత్త చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

## సిస కెమెరాలతో గంజాయిపై నిఘా

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

ఎక్కడ ఏం జరిగినా దాని వెనుక గంజాయి ఉందని ఏజెన్సీలో గంజా పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టాం అని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళవారం విశాఖ పోలీస్ కమిషనరేట్ హాల్లో మీడియాతో మాట్లాడుతూ విశాఖ నుంచి అన్ని జిల్లా ఎస్పీ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గంజాయి నివారణ మీద సమీక్ష నిర్వహించారు. గంజాయి నివారణకు అనేక చర్యలు తీసుకున్నామని వివరించారు. పోలీసు సంక్షేమం మీద సమీక్ష నిర్వహించారు. పలోఈసు విభాగం ఇన్వెస్టిగేషన్ టూల్ లేవు ఎక్కడ ఏం జరిగిన దాని వెనుక గంజాయి ఉంటుందని తెలిపారు. ఈ ఐదు జిల్లాల్లో గంజా నియంత్రణకు కృషి చేస్తున్నాం అని, ఏజెన్సిలో గంజా పంట మీద సిసి కెమెరాలతో నిఘా పెట్టామని దానివలన కొంత క్రైమ్ రేటును తగ్గించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు రేపు జరుగుతున్న క్రైమ్‌లో గంజాయి ప్రధాన పాత్ర పోషిస్తున్నాదని తెలిపారు. గంజా నివారణ పై మంత్రి, గిరిజన శాఖ మంత్రి, అబ్కారీ మంత్రి కలిసి ఈ ఉపసంఘం పనిచేస్తుందన్నారు. గంజా వివరాలు ఇస్తే వారికి బహుమతి కూడా ఇస్తాం అని ప్రకటించాము అని తెలిపారు. అన్ని జిల్లాల్లో కూడా ఒక ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం, మైనర్ బాలిక విషయంలో పోక్సో చట్టం చాలా సీరియస్‌గా అమలు అవుతోందన్నారు. విశాఖలో గంజాయి సేవించే వారికి అనుకూల ప్రాంతాలు గుర్తించి వాటిని మీద పోలీసు దృష్టిపెట్టారు అన్నారు. పోలీసు విభాగాలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి డ్రగ్స్ సేవించిన వ్యక్తిని పరీక్షించి నిర్ధారించే పరికరాలు లేవు అని తెలిపారు. గత ఐదేళ్లలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం చేశారని అన్నారు. ఐదేళ్లలో ఆధునాతన పరికరాలు వాహనాలు నిర్వహణ లేదు అని అన్నారు. పోలీసు వ్యవస్థ మళ్ళీ పటిష్టంగా పని చేస్తున్నారని వివరించారు. సోషల్ మీడియాలో హోంశాఖ మీద, హోం మంత్రి నాపై బురద జల్లు కార్యక్రమం చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం వచ్చాక శాఖ పని తీరు మీద గత ఐదేళ్ల ప్రభుత్వ విఫల విధానం మీద నేను మాట్లాడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. పోలీసులకు సంక్షేమం పై దృష్టి పెట్టాం అని, పోలీసు అంటే భయం కాదు పోలీసు అంటే భద్రత అని భరోసా రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మా కూటమి ప్రభుత్వ నేర నియంత్రణ చేస్తుందని, మహిళా భద్రత మీద మరింత పటిష్టంగా పని చేస్తున్నాం అని అన్నారు. తిరిగి మళ్ళీ గాడిలో పెట్టడానికి కొంత సమయం పడుతుందని వివరించారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తాం, గత ప్రభుత్వంలో సరెండర్ లీవ్లు ఇవ్వకుండా చేశారని ఆక్షేపించారు. మా కూటమి ప్రభుత్వంలో సరెండర్ లీవ్లు నిధులిస్తాం అని అన్నారు. చివరికి ఎన్నిక సమయంలో పక్క రాష్ట్రం నుంచి తుపాకులు తెచ్చుకునే సంప్రదాయాన్ని అలవరుచుకున్నాం అని అన్నారు. పోలీసు అకాడమీ లేని రాష్ట్రం మన రాష్ట్రమే నని తెలిపారు. వైకాపా ప్రభుత్వం హాయంలో అమరావతి కట్టడానికి నిధులిస్తే అమరావతిలో కట్టడం ఇష్టంలేక కట్టడం మానేశారని అన్నారు. సోషల్ మీడియాపై దృష్టి పెడతాం అని తెలిపారు. ఢిల్లీలో ప్రతిపక్ష నేతను దాడి జరిగిన 36మంది పేర్లు అడిగితే పారిపోయారని వివరించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రఘురామకృష్ణరాజు మీదు గౌతు శిరీష మీద రాజద్రోహం కేసులు పెట్టారని గుర్తుచేశారు. ఇప్పటికి ఇంత తప్పులు మాట్లాడుతున్న ఎందుకు చర్యలు తీసుకోలేదు ప్రజలే నిర్ణయించాలని కోరారు.

## జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించిన డీఈఓ వెంకట లక్ష్మమ్మ

ఎలమంచిలి, జూలై 30, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను ఆకస్మికంగా డీఈవో లక్ష్మమ్మ సందర్శించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఇంగ్లీషు తరగతులు సక్రమంగా జరగటం లేదంటూ విన్నవించుకున్నారు. పాఠశాల మొత్తం క్షుణంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కట్టెల పొయ్యి మీద వండరాదని గ్యాస్ స్టవ్ ఉపయోగించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ఉదయం ప్రేయర్ సమయానికి డిఇవో లక్ష్మమ్మ స్కూల్ ఆవరణలో ఉండటంతో ఒక్కసారిగా ఉపాధ్యాయులు షాక్ అయ్యారు. ప్రేయర్ అయిన తర్వాత ఉపాధ్యాయులతో డిఇఒ సమావేశం ఏర్పాటు చేసి ఎప్పటికి అప్పుడు పిల్లలకు సబ్జెక్టు వారీగా శిక్షన పూర్తి సబ్జెక్టు వారీగా బోధన పూర్తి చేయాలని విద్యార్థులకు పూర్తిస్థాయిలో బోధన వారికి అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని తెలిపారు. అనంతరం పాఠశాలను తనిఖీ పాఠశాలను క్షుణంగా పరిశీలించారు ఈసందర్భంగా పాఠశాల ఆవరణలోనే ఇంటర్ మీడియట్ క్లాసులు జరగడంతో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం విద్యార్థులతో మాట్లాడుతూ ఈసందర్భంగా విద్యార్థులు తమకు ఇంగ్లీషు తరగతి పూర్తిస్థాయిలో జరగడంలేదని ఉన్న ఆవరణ సగం సమయం మమ్మల్ని ప్రశ్నించడానికి సరిపోతుందని దీనితో వాపోయారు. దీనిపై సమగ్ర విచారణ జరుపుతానని విద్యార్థులకు హామీ ఇచ్చారు. అనంతరం మొదటి సంవత్సరం విద్యార్థుల తరగతిగదిని సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి ఇదే స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ కూఆ ఇక్కడే విద్యను అభ్యసిస్తున్నామని విద్యార్థులు డిఈఒతో తెలపడంతో ఆమె సంతోషం మంచి మార్కులతో పాస్ అవ్వాలని కష్టపడి చదవాలని సూచించారు. అక్కడ ఉనన లెక్చరర్లకు విద్యార్థులను విద్యాబోధనలో ఎటువంటి ఆలసత్వం ప్రదర్శించిన చర్యలు తీసుకుంటామని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు సరఫరా చేశారా లేదా అని ప్రశ్నించారు ఇంకా చేయలేదు ఆందంతో రెండు రోజుల క్రితమే వచ్చాయి కదా ఇంకా విద్యార్థులకు ఇవ్వలేదా అంటూ ఎంఈఓ ను వెంటనే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్న వాతావరణ పరిశీలించి కట్టెల పొయ్యిపై భోజనం తయారు చేయరాదని గ్యాస్ స్టవ్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. తాఉ మరల వచ్చినప్పుడు తప్పనిసరిగా గ్యాస్ స్టవ్ ను వాడాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో వై ఎంకటేశ్వరరావు, ఎంఈఓ 1 మీనాక్షి ఎంఈఓ 2 అరుణ్‌కుమార్, గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రావాణ పల్లి రాజర్వాయర్‌ను సందర్శించిన చింతకాయల అయ్యన్న

గొలుగొండ, జూలై 30, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం రావణా పల్లి రిజర్వాయర్ ఆధునికరించేందుకు నిధులు కేటాయిస్తామని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాతుడు అన్నారు. మంగళవారం స్పీకర్ సందర్శించిన నేపథ్యంలో ఇటీవలే కుడి కాలువ మధుం వద్ద ఏర్పడిన రంధ్రాన్ని పూర్చిన ప్రదేశాన్ని అయ్యన్న పరిశీలించారు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి రిజర్వాయర్ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఏ చిన్న తప్పు జరిగినా రావణాపల్లి గ్రామమే కనుమరుగ వుతుందని, దీంతోపాటు రైతు కూడా తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని అయ్యన్న అన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడితే రిజర్వాయర్ కుడి మధుం ప్రతిష్టకు జిల్లా కలెక్టర్ నుంచి విపత్తు నిధులు ద్వారా మధు ఇరువైపులా సపోర్టు పాల్‌నిర్మించాలని అన్నారు. కుడి కాలువ గబ్బర్ వరకు సపోర్ట్ వాల్ నిర్మాణం 20లక్షల అంచనాతో నివేదిక తయారు చేస్తున్నామని అన్నారు. అలాగే గత టిడిపి ప్రభుత్వంలోనే రిజర్వాయర్ గర్భంలో కోటి రూపాయల నిధులతో పూడిక తొలగించడమని నాటినుంచి నేటి వరకు కూడా రిజర్వాయర్ ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు అన్నారు. వాకింగ్ ట్రాక్ గా రిజర్వాయర్ గట్టుకు సిసి రోడ్ నిర్మాణం కూడా చేపావాని తెలియజేశారు. జలాల్ల ఏర్పాటు చేసిన మెన్సు రిజర్వాయర్ నష్టం జరుగుతుందంటే తొలగించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్డిఒ హెచ్ డి జయరాం, ఇరిగేషన్ ఈఈ స్వామినాయుడు మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, స్థానిక సర్పంచ్ కొల్లి సత్యనారాయణ కొత యల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, ఇరిగేషన్ జేఈ సూర్య నారాయణ టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు కర్రినాయుడు నాయుడుతోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు రైతులు డిజి భరత్ సిబ్బంది నర్సింగరావు కొండబాబు పంచాయతీ కార్యదర్శి అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత ఇసుక పంపిణీ విధానం పక్కాగా అమలుకావాలి

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

జిల్లాలో అమలవుతున్న నూతన ఉచిత ఇసుక పంపిణీ విధానం పక్కాగా అమలు కావాలని జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లాలో గల ఆనందపురం ఇసుక డిపోను ఆర్డీఓ డీడీ మైన్స్ తహశీల్దార్లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నూతన ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని అమలుచేస్తుందని అన్నారు. జిల్లాలో పారదర్శక సులభ తరంగా ఇసుక పంపిణీ విధానం అమలుకావాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టి స్టాక్ పాయింట్ వద్ద ఇసుక ధరలను పారదర్శకంగా అమలుచేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి డి హుస్సేన్ సాహెబ్ గనుల శాఖ ఉపసంచాలకులు డిటివిఎస్ ఎస్ రాజు గాజువాక తహశీల్దార్ శ్రీవల్లి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తిఉన్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా పనిచేసే అవకాశం కల్పిస్తోంది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు – స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ – ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

విశాఖసిటీ పరిధిలోని సిరిపురం, సీతమ్మధార, కలెక్టరేట్, కంచరపాలెం, ఏయు, ఎంవిపి, మద్దిపాలెం, ఎన్.ఎడి, అశీల్‌మెట్ట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-07-2024 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకావలెను.

'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి

దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా సీతంపేట, విశాఖపట్నం -530016 ఫోన్ నెం: 91774 30534, 9848306312, 9394123457



## జీవీఎంసీ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పల్లా

విశాఖపట్నం, జూలై30, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ పి సంపత్‌కుమార్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖ నగర అభివృద్ధితో పాటు గాజువాక నియోజకవర్గం శాసన సభ్యులు కమిషనర్‌ను కోరగా కమిషనర్ గాజువాక ప్రాంత అభివృద్ధికి సహకరిస్తానని ఆయనకు హామీ ఇచ్చారు.

## మాజీ ఎంపి జీవీఎల్‌కి వివివి స్కూల్ ఉపాధ్యాయుల ధన్యవాదాలు

గాజువాక, జూలై 30, ప్రభాతవార్త

ఉక్కునగరం విశ్వాఖ విమల విద్యాలయం ఉపాధ్యాయులు బిజెపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహా రావుకి సాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు మాట్లాడుతూ నెల రోజుల క్రితం వివివి స్కూల్ యాజమాన్యం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఉపాధ్యా యులను స్కూల్ లోనికి రాకుండా అడ్డుకున్నారని అన్నారు. వారి సమస్యను బిజెపి మాజీ ఎంపీ జీవీఎల్ తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ రావు దృష్టికి తీసుకొని వెల్లామని అన్నారు. వారిరువురి చొరవ తీసుకొని ఉక్కు సియండి అతుల్‌భట్ లో మాట్లాడి లిఖిత పూర్వకంగా లేఖ రాసారని అన్నారు. మరో సంవత్సరం ఉపాధ్యాయులకు ఆర్ఐఎన్ ఎల్ జీత భత్యాలుఇచ్చే విధంగా చేసారని అన్నారు. ఉక్కునగరం విశాఖ విమల విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యయుల సమస్య పరిష్కా రం అయిందని అన్నారు. స్కూల్‌లో రెండు వేల మంది పేద విద్యార్థులు చదవుకుంటున్నారని అన్నారు.గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనుకి మాజీ ఎంపీ జీవీఎల్‌కి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయం చేసిన ఉక్కునగరం మండల అధ్యక్షులు నాగేశ్వరరావుకి కేఎస్ఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## వరద బాధితులందరికి తక్షణ సహాయ నగదు, బియ్యం పంపిణీ చేయండి

కూనవరం, జూలై 30, (ప్రభాతవార్త) :

వరద బాధితులకి తక్షణ సహాయంగా రూ.3వేల రూపాయల నగదు, 25 కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమం మూడు రోజుల పాటు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ స్థానిక తహసీల్దార్‌కు ఆదే శించారు. మంగళవారం రోజున ఎమ్మెల్యే శిరీషాదేవి కూనవరం పర్యటనలో భాగంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. ఈ మేరకు మీడియాకు ఎప్పటిక ప్పుడు సమాచారం అందించాలన్నారు. ప్రతీ బాధిత కుటుంబానికి పంపిణీ జరగాలని ఆదేశించారు.

## అర్హులందరికి గృహాలు,జర్నలిస్టులకు గృహాలు కేటాయిస్తాం

విశాఖపట్నం, జూన్ 30,ప్రభాతవార్త

జర్నలిస్టులందరికి గృహాలు కేటయిస్తాం, అర్హులందరికి గృహాలు ఇస్తాం అని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గండిబాబ్జి అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాబ్జి మాట్లాడుతూ గత వైసిపి నాయకులు రాష్ట్రంను 20ఏళ్ళు వెనుకకు నెట్టేసిన పరిస్థితుల్లో కూటమి అధికారం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ ఖజానాలో ఒక రూపాయి లేకుండా గత పాలకులు చేసారన్నారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌ను తొంబై ఎనిమిది శాతం ఒక్క రోజులో పంపిణీ చేసామన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో ఉమ్మడి ప్రభుత్వ కట్టుబడి ఉందని, మాట తప్పను మడం తిప్పను అని చెప్పే జగన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్ వారికి జీతాలు ఇవ్వలేకపోయారని ఎద్దేవా చేసారు. అటువంటి పాలనను చూసిన ప్రజలు వైసిపిని బంగాళాఖాతంలో కలిపారు. దారుణాలుచేసి, ఇప్పుడు 45 రోజులకే ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం జగన్‌రెడ్డి చేస్తున్నాడన్నారు.జగనన్న ఇల్లు అంత ఈవినీతిమయంగా చేసారు. ఒకరికి కూడా ఇచ్చిన దాఖలాలు లేవు. హౌసింగ్‌పేరుతో కోట్లలో డబ్బును వైసిపి ఇచ్చినట్టు చెప్పి ఆ డబ్బును కూడా దోచుకున్నారన్నారు. నాలుగు లక్షలు వరకు కేంద్రప్రభుత్వం , 1.8లక్షలు రాష్ట్రప్రభుత్వం ఇల్లుకట్టుకునేవారికి ఇవ్వడానికి ప్రతిపాదనలు నేడు సిద్ధం చేశాం అని తెలిపారు. ఆ ప్రతిపాదనలను రాష్ట్రప్రభుత్వం విడుదలచేసింది. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదంతో ప్రతి అర్హులుకు ఇల్లు ఇస్తాం అని అన్నారు. విలేకరులకు ఇల్లు కేటాయించాలి అని చంద్రబాబు సుముఖంగా ఉన్నారని చెప్పారు. ఇల్లుకట్టుకోవడానికి డబ్బు సహాయంకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. జగన్‌కాలనీలు మొత్తం చెరువులుగా మారాయని నివసించడానికి వెసులుబాటు లేని ప్రాంతంలో ఇచ్చారన్నారు. నిజమైన లబ్దిదారులకు స్థలం ఉన్నవారు ఇల్లుకట్టుకోవడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. పవర్ బిల్లు ఎక్కువ వచ్చినా, 1000 అడుగులు లో ఇల్లువారికి పథకాలు వైసిపి కోత విధించారు. మాజీ సిఎం జగన్‌రెడ్డి మాట ఇచ్చి మడమ తిప్పం అన్నారు. మాటలు గారడీతో బురిడీ కొట్టించారు. తెలుగుదేశంపార్టీహాయాంలో కట్టిన టిడ్కో ఇల్లులకు వైసిపి రంగులు వేసుకున్నారు. అనకాపల్లిలో 28 వేల ఇల్లు, విశాఖనగర పరిధిలో మూడు వేలకు పైగా ఇల్లు ఉన్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చింది చంద్రబాబు ప్రజల కల నెరవేర్చుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో ఇల్లు ఇస్తున్నారు.

### ముఖ్యమంత్రిచంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికి 2029కల్లా గృహాలు ఇస్తాం:

వందరోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25 లక్షల గృహ నిర్మాణాల లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువమధ్యతరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ళ నిర్మాణంచేస్తామన్నారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్నాఆల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడం హార్షం వ్యక్తంచేసారు. రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికి 2029 కల్లా శాశ్వత గృహ వసతిని కలి ంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. రానున్న వందరోజుల్లో 1.25 లక్షల గృహాలు, ఏడాదిలో 8.25లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. హైదరాబాద్‌లో సంజీవరెడ్డి నగర్, కూకట్‌పల్లిహౌసింగ్ బోర్డు తరహాల్లో కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలకు,మరియు జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్ళను నిర్మించాలని అనుకుంటున్నారు. ఇకపై కొత్త లబ్దిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు,పట్టణాల్లో 2 సెంట్లు స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వం ఇళ్ళ పట్టాలకోసం భూసేకరణ జరిపే లే అవుట్లు వేయనిస్థలాల్లోను పేదలకు 3 సెంట్లు స్థలం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ళ లబ్దిదారుల విషయంలో పక్షపాత పూరితంగా వ్యవహరించి పూర్తయిన ఇళ్ళకు కూడా చెల్లింపులు చేయలేదని ఆరోపించారు. 2014-2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హాయాంలో 9 నుండి 10 వేల కోట్ల వరకూ పేదలకు అన్యాయం జరిగింది. పేదల ప్రభుత్వం అని చెప్పుకున్న వైసిపి ప్రభుత్వం ఆర్థిక లాభాన్ని పేదవారికి అందకుండా చేసారన్నారు. నా ఎస్సీ,ఎస్టీ,బిసి అని చెప్పుకునే గత ముఖ్యమంత్రి జగన్‌వారికి కూడా ఎలాంటి అదనపు లబ్దిలేకుండా చేసారని అన్నారు.

### ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన మనుభాకర్‌కు అభినందనలు:

భారత క్రీడాకారులు మరిన్న గెలవాలని కోరుకుంటున్నానన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ మీడియా కోఆర్డినేటర్ కె.గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## త్వరలో ఏపీఐఐసి నిర్వాసితుల సమస్యలు పరిష్కారం

విశాఖపట్నం, జూన్ 30,ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఏపిఐఐసి నిర్వాసితుల సమస్యలపై విశాఖ సర్క్యూట్ హౌస్‌లో హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఏపిఐఐసి అధికారులు పాల్గొన్నారు. ఏడు గ్రామాల రైతులు ముఖ్యనాయకులు కూడా హాజరయ్యారు. భూమి ఒక రైతు పేరుమీద ఉంటే పరిహారం మాత్రం ఇంకోకరు అనుభవిస్తున్నారని గత ప్రభు త్వంలో ఏపిఐఐసి భూముల విషయంలో కమీషన్‌లు తీసుకొని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని రైతులు మంత్రి దృష్టికి తీసుకు వ చ్చారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై స్పష్టత ఇవ్వాలని సాగులో ఉన్న భూములకు నష్టపరిహారం ఇవ్వడం లేదని రైతులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై స్పష్టత ఇవ్వాలని సాగులో ఉన్న భూములకు నష్టపరిహారం ఇవ్వడం లేదని రైతులు మంత్రి తెలియజేశారు.త్వరలోనే ఏపీఐఐసీ నిర్వాసితులు సమస్యలన్నీ పరిష్కారం అవ్వాలని మంత్రి, కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కారానికి కృషి

గాజువాక, జూన్ 30,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎదుర్కొంటున్న గడ్డు పరిస్తితిని సిఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని, కూటమి ప్రభుత్వం ఉక్కు పరిశ్రమకు అండగా ఉంటుందని ఏపి టిడిపి అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి ప్రతినిధులు గాజువాక తేదేపా క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో భేటీ అయ్యారు. స్టీల్‌ప్లాంట్ పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరించారు. స్టీల్‌ప్లాంట్ నిర్వహణకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందేవిధంగా కృషచేయాలని కోరారు. అలాగే పూర్తి సామర్థ్యంతో ప్లాంటును నడపాలన్నారు. జీతాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే పల్లా పోరాట కమిటి ప్రతినిధులకు భరోసా కల్పించారు. సమస్యల పరిష్కారానికి త్వరలోనే సిఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వద్దకు, అవసరమైతే చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రధానిమోడీ, ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి దేవగౌడ వద్దకు ఉక్కుపోరాట కమిటీ ప్రతినిధులను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం కాగలవని అభిప్రాయం వ్యక్తం చేసారు.పల్లాతో భేటీ అయిన వారిలో ఉక్కుపరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ, విల్లారామమోహన్‌కుమార్, గంధం వెంకటరావు, వరసాల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణ, లింగ విపక్ష పై అవగాహన

విశాఖపట్నం, జూలై 30, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో సమావేశ మందిరంనందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన గౌరవ డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకట శేషమ్మ ముఖ్య అతిథిగా జిల్లాలోగల ప్రభుత్వ ప్రైవేటు అసుప్రతుల డాక్టర్స్‌కు మహిళల హక్కుల పరిరక్షణ లింగ వివక్ష పై చేయవలసినవి చేయ కూడనివి అనే అంశంపై లీగల్ అవేర్ నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్స్‌కు ఆరోగ్య సిబ్బందికి ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ పై పిసిపిఎన్‌డిటీ లీగల్ అవేర్ నెస్ ప్రోగ్రాం గురించి తెలియజేస్తూ విశాఖ జిల్లాలో 341 స్కానింగ్ కేంద్రాలు కేంద్రాలు గలవని వీరందరూ చట్ట రీత్యా నమోదు చేసుకున్న వారిని లేనివారు చేయించుకోవాలని స్కాన్ చేసినప్పుడు లింగ నిర్ధారణ చేయరాదని ప్రతీ స్కానింగ్ సెంటర్ నందు గైనకాలజిస్ట్ కాని రేడియోలజిస్ట్‌లు స్కాన్ చేయాలని గర్భిణీ స్త్రీలు టిఫ్ఫా స్కాన్ చేయుదురని తెలియజేసారు. ప్రతీ స్కానింగ్ కేంద్రం నందు సైనేజ్ బోర్డు ఇంగ్లీషు ప్రాంతీయ భాషలో ప్రదర్శించాలని తెలియజేశారు. తదుపరి ఎం వెంకట శేషమ్మ సీనియర్ సివిల్ జడ్జ్‌కండిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ మాట్లాడుతూ ఆసుపత్రు ప్రతులు చేసినచో మొదటిసారి తప్పుకు 10వేలు 3సంవత్సరములు జైలు శిక్ష రెండవ సారి తప్పుకు 50,వేలు నుంచి 1లక్షలు వరకు, 5సంవత్సరములు జైలు శిక్ష, డాక్టర్ మీద నేరం నిరూపణ అయితే రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ రద్దు చేయుట జరుగు నని కనుక ఎట్టి పరిస్థితిలోను డాక్టర్లు గాని అక్కడ సిబ్బందిగాని మరి ఏ ఇతర సిబ్బంది గాని లింగ నిర్ధారణ చేయరాదు. సైగలు ద్వారా గుర్తుల ద్వారా తెలియచేయుట కూడా నేరమే అని తెలియజేశారు. సెక్షన్ 17 ప్రకారం ప్రతీ స్కానింగ్ కేంద్రం అప్రోప్రియేట్ ఆథారటీ ద్వారా రిజిస్ట్రేషన్ చేయించు కోవాలని లేనిచో చట్ట రీత్యా నేరం అని అదే విధంగా ఎంటిపి చట్టం రిజిస్ట్రేషన్ చేయంచుకోవలని అని అన్నారు. ఈసమావేశంలో డా.పూర్ణేంద్ర బాబు, డాల్ట్‌ఓ డా.బి ఉమావతి, డిఎంఓ ఎన్‌హెచ్ఎం ఐ మనోరమ, డిపిహెచ్ఎన్ఓ డా.సమత ఆర్‌బిఎస్‌కె సమన్వయకర్త పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు సిబ్బంది పలు ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్స్ కార్యాలయం సిబ్బంది నాగభూషణం ఎంపిహెచ్ఈఓ.

## విశాఖ అభివృద్ధికి ఎంపి శ్రీభరత్ కృషి

7వ పేజీ తరువాయి..

చిన్నకూతుర్ని వివాహం చేసుకున్నారు. 2019లో రాజకీయాల్లోకి కూడా ఆయన అరంగేట్రం చేసారు.కాని దురదృష్టవశాత్తు ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. అయితే ఎక్కడా కూడా నిరాశచెందకుండా ప్రజలకు అందుబాటులోఉంటు తెలుగుదేశం కార్యకర్తలకు అండగా నిలిచారు. 2024 ఎన్నికల్లో ఎంపిగా పోటీకి దిగారు.ఆయన తరుపున ఆయన సతీమణి కూడా ప్రచారంలో పాల్గొని శ్రీభరత్ విజయానికి కృషిచేసారు. దీంతో వైసిపిపై భారీ మెజార్టీతో గెలుపొందారు. గెలిచినా, ఓడినా ఒకే విధంగా ఉండాలంటు పార్టీశ్రేణులకు పిలుపునిస్తు గెలుపొందిన గర్వాన్ని ఎక్కడా ప్రదర్శించకుండా హుందాగా వ్యవహరిస్తున్నారు. విశాఖ ఎంపిగా తాను ఒక చరిత్ర సృష్టిస్తానని, ముందునుంచి చెప్పున్నట్టే తనదైన శైలిలో ఢిల్లీలో కూడా చక్రం తిప్పుతున్నారు. విశాఖ అభివృద్దే తన ధ్యేయంగా పెట్టుకున్న ఆయన అటు రాజకీయాలు, ఇటు వ్యాపారం రెండు కళ్ళుగా చూసుకుంటున్నారు.ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు దగ్గర బంధువు అయినాసరే గర్వం లేకుండా సమస్య అంటు తన వద్దకు వచ్చిన వారి సమస్యలు తెల్సుకుని, వారి సమస్య పరిష్కారానికి కృషిచేస్తున్నారు. ఎంవివిఎస్ మూర్తికి ఎక్కడా కూడా ఎటువంటి చెడ్డపేరు రాకుండా గీతం యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. యూనివర్సిటి తరుపున అనేక సేవాకార్యాక్రమాలు చేపడుతూ పేదలకు ఉచిత వైద్యాన్ని వారి ప్రాంతాలకు కూడా వాహనాల ద్వారా చేరుకుని వైద్యాన్ని అందిస్తున్నారు.ప్రజలతోపాటు, గ్రామీణ ప్రాంతాల ప్రజలు శ్రీభరత్‌ను వారి గుండెల్లో పెట్టుకుంటున్నారు.

## జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారానికి కృషి

గాజువాక, జూలై 30, ప్రభాతవార్త

జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. విశాఖ అక్రిడిటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం మంగళవారం నాడు ఆయన్ని కలిసి ఘనంగా సత్కరించింది. రాష్ట్రంలో అత్యధిక మెజార్టీతో గాజువాక శాసనసభ్యులుగా గెలుపొందడంతో పాటు టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా పగ్గాలు చేపట్టిన సందర్భంగా కార్యవర్గం ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసింది ఈ సందర్భంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను కార్యవర్గ సభ్యులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు సమస్యను ఆయన సావధానంగా విన్నారు. అనంతరం పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టు ఇళ్ల స్థలాల సమస్య ఎన్నాళ్ళుగానో పరిష్కారానికి నోచుకోలేదని తమ ప్రభుత్వ హాయాంలో తప్పకుండా న్యాయం చేస్తామని భరోశా అందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్తానని చెప్పారు. తప్పకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ మేలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. సొసైటీ గౌరవాధ్యక్షులు జనార్ధన్, సొసైటీ అధ్యక్షులు బి. రవికాంత్ జర్నలిస్టుల హౌసింగ్ సమస్యను వివరించారు. ఈకార్యక్రమంలో కార వ్యవర్గ సభ్యులు సలహాదారులు ధవలేశ్వరపు రవికుమార్ కోశాధికారి ఆలపాటి శరత్‌కుమార్, ఉపాధ్యక్షులు జే రవిచంద్ర, సహాయ కార్యదర్శులు బందరు శివప్రసాద్ ఎస్ అనూరాధ, పి శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి బొప్పన రమేష్ పీఏ రావు, ప్రత్యేక ఆహ్వానితులు యర్రా నాగేశ్వరరావు సీనియర్ జర్నలిస్టు ఎస్ గురునాధ్, పవన్ పాల్గొన్నారు.

## పరవాడ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ దీపిక

అనకాపల్లి, జూన్ 30,ప్రభాతవార్త

పరవాడ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ దీపిక ఆకస్మిక తనిఖీచేసి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్‌ను తనిఖీ చేసి, సిబ్బందితో ఫిర్యాదు దారుల సమస్యలు తెల్సుకుని పరిస్కార దిశగా వారికి సహకరించాలన్నారు. స్టేషన్ ప్రాంగణంలో గల వాహనాలు ఏ కేసుల్లో సీజ్ చేసినవి, ఎందుకు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నవి అన్న విషయాలను అధికారులను అడిగి తెల్సుకున్నారు. సీజ్ చేసిన వాహనాలకు ఆయా కేసుల వివరాలను ట్యాగ్ చేయాలన్నారు. పారిశ్రామిక ప్రాంతంలో జరిగే ప్రమాదాలు తదితర విపత్తులు ఏర్పడినప్పుడు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి, భాధితులకు తక్షణ సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. లంకెలపాలెం జంక్షన్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరించడంలో పోలీసులు చురుకుగా వ్యవహరిం చాలన్నారు. నేషనల్ హైవేలో వాహనాలు నిలపకుండా చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ రోడ్డుప్రమాదాలు నియంత్రించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి అక్రమరవాణా నియంత్రణకు, చట్టవ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి ఆకస్మిక/డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ కేసుల సిడీ ఫైల్స్‌ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసకుని తగిన సూచనలు ఇచ్చారు. పరవాడ సబ్‌డివిజన్ డిఎస్పీ కె.వి.సత్యనారాయణ, పరవాడ ఇన్‌స్పెక్టర్ బాల సూర్యారావు, ఎస్సై మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ANGA RAMANA S/O ANGA CHINAKONDA, R/O D.NO.14-32-117, PRIYADARSINI COLONY, GAJUWAKA, VISAKHAPATNAM, changing my name from ANGA RAMANA to ANGA VENKATA RAMANA S/O ANGA CHINAKONDA henceforth being called as **ANGA VENKATA RAMANA** for all purposes. (Ro.No.17554)

★ I, PULIBANTI RAJANI W/O PULIBANTI NAGARAJU, R/O D.NO. 1-111, GORAPALLI PENDURTHI, VISAKHAPATNAM, changing my name from PULIBANTI RAJANI to MELASTRI RAJANI W/O PULIBANTI NAGARAJU henceforth being called as **MELASTRI RAJANI** for all purposes. (Ro.No.17546)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

इंडियन बैंक
ఇండియన్ బ్యాంక్

సరస్వతీ పార్క్ శాఖ
డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2567933

స్వాధీనత ప్రకటన

(APPENDIX - IV) రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్స్ 8 మరియు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత(లు): శ్రీ గంటల రాము, తండ్రి : శ్రీ గంటల సత్యనారాయణ (ఋణగ్రహీత & తనఖాదారు) & శ్రీమతి గంటల సూర్యకాంతం, భర్త : గంటల సత్యనారాయణ (హామీదారు), చిరునామా :** డి.నెం.7-44-80/1, వార్డు నెం.8, బ్లాక్ నెం.44, ఎస్.నెం.33/12, తగరపువలస గ్రామం, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం వారు మా యొక్క **సరస్వతీ పార్క్ బ్రాంచ్**‌నకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.6,33,631.06/-** (అక్షరాల ఆరు లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల ముప్పై ఒక్క రూపాయల ఆరు పైసలు మాత్రమే) నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.08-01-2024న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 మరియు 9 ప్రకారము **తేది.30-07-2024న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.30.07.2024** నాటికి **రూ.6,54,883/-** + వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం వద్ద ఎస్.నెం.33/12 క్రింద బ్లాక్ నెం.44, వార్డు నెం.8, డి.నెం.7-44-80/1 లోని నివాస భవనంతో గల 104 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : ఎ. ఈశ్వరమ్మ మరియు వి.శశి భూషణ్‌రావు గార్ల ఇళ్ళు, **దక్షిణం:** మున్సిపల్ రోడ్డు, **పడమర:** దేముని అప్పలరాజు గారి ఇల్లు, **ఉత్తరం** : మున్సిపల్ కాలువ.

తేది : 30-07-2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ - విశాఖపట్నం
గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020. ఆంధ్రప్రదేశ్

ఓ.ఎ.నెం.1306/2023

డెట్ రికవరీ ట్రిబ్యునల్ (ప్రక్రియ) రూల్స్, 1993 యొక్క రూల్ 5 లోని సబ్-రూల్ (2ఎ)తో చదువబడే, చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్ సెక్షన్ (4) ప్రకారం సమన్లు

దిగువ వారి మధ్యన :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, సిరిపురం జంక్షన్, బాలాజీ నగర్, అడ్మినిస్ట్రేటివ్ యూనిట్, విశాఖపట్నం తరపున ప్రాతినిధ్యం వహించువారు చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు

మరియు

**1. మెస్సర్స్ శ్రీ చందన క్యాష్యూ ప్రాసెసింగ్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ మచ్చా అప్పారావు, పార్ట్‌నర్స్ : శ్రీ కోమలపల్లి ప్రసాదరావు, శ్రీ బొడ్డు రాజులు నాయుడు, శ్రీ మామిడి కృష్ణ & శ్రీ తిరమారెడ్డి రవిశంకర్. 2. శ్రీ మచ్చా అప్పారావు, 3. శ్రీ కోమలపల్లి ప్రసాదరావు, 4. శ్రీ బొడ్డు రాజులు నాయుడు, 5. శ్రీ మామిడి కృష్ణ, 6. శ్రీ తిరమారెడ్డి రవిశంకర్.** ... ప్రతివాదిటు,

**6. శ్రీ తిరమారెడ్డి రవిశంకర్,** తండ్రి : బాబురావు, డి.నెం.36-47/48, రామారావుపేట, నర్సీపట్నం, ఆంధ్రప్రదేశ్ - 531116. ... ప్రతివాదులు

పేపరు ప్రచురణ ద్వారా ప్రతివాది నెం.6 కి సమన్లు

గౌరవనీయ ప్రిసీడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ వారి సమక్షమున **ఓ.ఎ.నెం.1306/2023, తేది.30.10.2024న** జాబితా (లిస్టెడ్) చేయటమైనది.

రుణం **రూ.4,09,92,418/-** వసూలు కొరకు మీ పైన వేసిన దావా (ఓ.ఎ) ననుసరించి, చట్టం యొక్క 19(4) సెక్షన్ క్రింద సదరు దరఖాస్తు పైన గౌరవనీయ ట్రిబ్యునల్ సమన్లు / నోటీసు జారీ (దరఖాస్తు డాక్యుమెంట్లు కాపీలు వగైరాతో మా సమక్షమున అందచేయబడతాయి). చట్టం యొక్క 19వ సెక్షన్ (4) వ సబ్-సెక్షన్ తదనుగుణంగా, మీరు, ప్రతివాదులు ఈ క్రింది అంశాలు గమనించవలెను:

1) సమన్లు జారీ చేసిన 30 రోజులలోగా కోరిన ఉపశమనం ఎందుకు మంజూరు చేయకూడదో కారణం చూపాలి.
2) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన ఎస్సెట్స్ లేదా ఆస్తులు కాకుండా ఇతర ఆస్తులు మరియు ఎస్సెట్స్ వివరాలను వెల్లడించాలి.
3) ఆస్తులు ఎటాచ్‌మెంట్ కొరకు దరఖాస్తు విచారణ మరియు డిస్పోజల్ పెండింగ్‌లో ఉన్నందున, సెక్యూర్డ్ ఎస్సెట్స్ లేదా అటువంటి ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన వాటితో లావాదేవీలు చేయుట లేదా విక్రయించుట నుండి మిమ్మల్ని నిరోధించడమైనది.
4) ఒరిజినల్ దరఖాస్తు వరుస సంఖ్య 3ఎ లో సూచించిన లేదా బహిరంగ పరచిన సెక్యూర్డ్‌గా ఇచ్చిన ఎస్సెట్స్ మరియు / లేదా ఇతర ఎస్సెట్స్ మరియు ఆస్తులు పైన మీరు సాధారణ వ్యాపారం మినహా, వాటిని ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా విక్రయించుట, లీజు లేదా ఇతరత్రా లావాదేవీల ద్వారా మీరు బదిలీచేయు వీలులేదు.
5) సెక్యూర్డ్ ఆస్తులు లేదా ఇతర ఆస్తులు అమ్మకం ద్వారా వచ్చిన అదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అట్టి విక్రయ ఆదాయాన్ని సదరు ఆస్తులు సెక్యూరిటీ ఇంటరెస్ట్ కలిగియున్న బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నందు నిర్వహిస్తున్న ఖాతా నందు జమ చేయవలెను.

ఇందుకు సంబంధించి లిఖిత స్టేట్‌మెంట్‌ను దాని కాపీని దరఖాస్తుదారునికి దాఖలు చేస్తూ **తేది.30.10.2024న ఉదయం 10.30 గంటలకు** ప్రిసైడింగ్ ఆఫీసర్/ రిజిస్ట్రార్ సమక్షంనకు హాజరు కావలసినదిగా కూడా మీకు సూచించడమైనది అట్లు చేయనిచో దరఖాస్తు మీ పరోక్షమున విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుంది.

**(ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 25 జూలై, 2024న ఇవ్వడమైనది)**

సం/- అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయు వారు

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 31 జూలై, 2024


## అర్హులందరికీ గృహాలు



జిల్లా తెదేపా అధ్యక్షులు గండి బాబ్జి

6లో

గిరిజన రైతులు చిరుధాన్యాల సాగులో

## పరిపుష్టి సాధించాలి

ఐటిడిఎ పీఓ వి.అభిషేక్



9లో

## సిసి కెమెరాలతో గంజాయిపై నిఘా



విశాఖ నుంచి అన్ని జిల్లా ఎస్పీలతో సమీక్ష -హోం మంత్రి అనిత

6లో

## రిజర్వాయర్ అభివృద్ధికి నిధులు

రావణాపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు



6లో

త్వరలో ఏపీఐఐసి నిర్వాసితుల

## సమస్యలు పరిష్కారం

హోం మంత్రి అనిత



6లో

## జిల్లా ఎస్పీ పరవాడ పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



6లో

ఉచిత ఇసుక పంపిణీ విధానం

## పక్కాగా అమలు కావాలి

అధికారులను ఆదేశించిన జేసీ కె.మయూర్ అశోక్



6లో

## తాతకు తగ్గ మనవడుగా..



విశాఖ అభివృద్ధికి ఎంపి శ్రీభరత్ కృషి - పేదలకు గీతం వైద్యసేవలు -ప్రపంచంలోనే నెం.1గా 'గీతం'ను తీర్చిదిద్దిన శ్రీభరత్

విశాఖపట్నం,జూలై 30, ప్రభాతవార్త

విశాఖ అంటే ఒక బ్రాండ్‌గా స్వర్గీయ ఎంవివిఎస్ మూర్తి నిలిచారు. ఆయన స్వశక్తితో అనేక పారిశ్రామికవేత్తగా, రాజకీయ వేత్తగా పేరు తెచ్చుకున్నారు. ప్రపంచంలోనే ఒక రత్నంగా నిలిచే గీతం యూనివర్శిటీని ఏర్పాటు చేసి ఎంతో మందికి విద్యా, ఉద్యోగావకాశాలు కల్పించారు. ఆయనకిష్టమైన మనువడు ఎంపి శ్రీభరత్ తాతకు తగ్గ మనువడిగా తన ప్రతిభను చాటుకుంటు న్నారు. తెలుగుదేశంపార్టీ యువనాయకుడిగా సినీ హీరో బాలకృష్ణ చిన్నల్లుడిగా అందరికి బాగా పరిచయం ఉన్న వ్యక్తే. దీంతోపాటు గీతం విద్యాసంస్థలకు చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. 2013లో బాలయ్య మిగతా 6లో

మహిళల హక్కుల పరిరక్షణ,

## లింగ వివక్షపై అవగాహన

గౌరవ డిస్ట్రిక్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటశేషమ్మ



6లో

జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలకు

## 20 మంది నామినేషన్లు



జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్

9లో

## విశాఖ స్టీల్‌ప్లాంట్ సమస్యలు పరిష్కారానికి కృషి

ఉక్కుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది -ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులకు హామీ ఇచ్చిన ఏపి టిడిపి అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



6లో

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హామీ -ఘనంగా సత్కరించిన విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కార్యవర్గం



6లో

మాజీ ఎంపి జీవీఎల్‌కి

## వివి స్కూల్ ఉపాధ్యాయుల ధన్యవాదాలు



6లో

## స్పా-మసాజ్ కేంద్రాలపై దాడులు



9లో

71 కేంద్రాలపై 200 మంది పోలీసులతో విస్తృత తనిఖీలు -నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్పా సెంటర్ గుర్తింపు -ఎఫ్ఐఆర్ నమోదు ... పునరావాస కేంద్రానికి ఆరుగురు బాధిత మహిళలు -విధివిధానాలకు అనుగుణంగా కేంద్రాలను నడపకపోతే చర్యలే : విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో

## ఏఓబిలో పోలీసులు అప్రమత్తం







9లో

వరద బాధితులకు

## తక్షణ సహాయ అందించండి..

స్థానిక తహశీల్దార్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశం



6లో

## డీఈవో ఆకస్మిక తనిఖీలు



6లో

## వాహనాలకు బ్లాక్ ఫిల్మ్‌లు ఉంటే సీజ్



**మాధవధార, జూలై 30, ప్రభాతవార్త :** కార్లకు, ఇతర ప్రయాణికులను తీసుకుపోవు వాహనములకు బ్లాక్ ఫిల్మ్‌లు ఉంటే అట్టి వాహనాలపై కేసులు నమోదు చేసి ఆ వాహనాన్ని సీజు చేయడం జరుగుతుందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.కేంద్ర మోటార్ వాహనాల నియమాలు,1989, నియమం 100 ప్రకారం మరియు గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం వాహనాలకు బ్లాక్ ఫిల్మ్‌లు మరి ఏ ఇతర ఫిల్మ్‌లు ఉండకూడదని తెలియజేయడమైనదని,ఏ వాహనా నికైనా బ్లాక్ ఫిల్మ్‌లు ఉన్నట్లయితే వాటిని తొలిగించాలి లేకుంటే అటువంటి వాహనాల పై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం, మంగళవారం నగరంలో గల ఎన్ ఎస్.టి.ఎల్. బోయపాలెం, పి.యం.పాలెం, తదితర ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు చేసి బ్లాక్ ఫిలిం కలిగిన 23 వాహనాల పై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## మెషీన్ ద్వారా నాట్లు వేసే పద్ధతి



**ఎలమంచిలి, ప్రభాతవార్త :** మండలం రామరాయుడుపాలెం గ్రామంలో మెషీన్ ద్వారా నాట్లు వేసే విధానంను సిద్దిల్ల అప్పారావు పొలంలో నిర్వహించారు.దీనిలో భాగంగా ఎకరానికి 12 కేజీల విత్తనంను ట్రే లలో పెంచి 21 రోజుల తరువాత ప్రధాన పొలములో దమ్ము చేసి చదును చేసిన తరవాత మెషీన్ ద్వారా నాట్లు వేసుకోవాలని తద్వారా కూలీల ఖర్చు తగ్గుతుంది పెట్టుబడి కూడా తగ్గి వరసులలో వేయుడం వల్ల గాలి వెలుతురు బాగా తగలడం వలన చీడ పురుగుల తీవ్రత తగ్గుతుంది అని రైతులను ఉద్దేశించి జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి విజేత సూచించారు. మండలములో ఎరువులు రైతు సేవ కేంద్రములో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. వ్యవసాయ అధికారి మోహన రావుతో పాటు అభ్యుదయ రైతు వెంకట రమణ,మురళీ, చిన్ని నాయుడు జిల్లా వనరుల కేంద్రం ఏఈఓ వాని వ్యవసాయ సహాయకులు స్వాతి ,అరుణ ,లలిత, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు



**ఎటపాక, జులై 30, ప్రభాత వార్త:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి వరదలు రావడంతో జిల్లా కలెక్టరు వారి ఆదేశాలతో సీజనల్ వ్యాధులు అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నందున్న డిఎంహెచ్‌వో జమల్ భాషా ,డిప్యూటీ డి.యం.అండ్ యాచ్ డాక్టర్ పుల్లయ్య అధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయల్లో పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు,చేసి మందులు పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరాలు ను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం అని గ్రామస్తులకు సూచించారు.అలాగే ఆరోగ్యం పై పలు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు..ఖాళీ డబ్బాలు,వస్తువులు లో నీరు నిల్వ లేకుండా చూడాలి అని అన్నారు.మురికి నీరు నిల్వ ఉంటే వాటి లో కిరోసిన్ అయిల్ వంటివి పోయాలి అని తెలిపారు. డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాలు బారిన పడకుండా దోమ తెరలు ప్రతి ఒక్కరు వాడాలన్నారు. గ్రామాలలో అపరిశుభ్రంగా ఉన్న వీధులలో పర్యటించి గ్రామస్తులకు పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. అరుంధతి, హెల్త్ సూపర్ వైజర్‌లు గంగరాజు,భాస్కర్ ఏయన్.యం.లు బుద్ద సంధ్య, రమణ, వెంకటమ్మ, లలిత,మహేశ్వరి పార్వతి,తిరుపతమ్మ, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి రవీంద్ర స్కూల్లో మొక్కలు నాటడం



**భీమునిపట్నం, జూలై 30 , ప్రభాత వార్త:** స్థానిక పట్టణంలో మంగళవారం ఇండియాలో రియల్ స్టార్ రియల్ హీరో సోనూసూద్ పుట్టిన రోజు సందర్భంగా తగరపువలస సాయి రవీంద్ర స్కూల్‌లో భోగెల కృష్ణ, ప్రధానోపాధ్యాయులు వాండ్రాసి సతీష్ ఆధ్వర్యంలో సూద్ ఛారిటి ఫౌండేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటి వారు సహకారంతో స్కూల్ విద్యార్థుల చేతుల మీదుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో సేవకుడు వెంపాడ శ్రీనివాసరెడ్డి , విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టేషనరీ, తువ్వాళ్ళు పంపిణీ



**ఆనందపురం, జూలై 30, ప్రభాతవార్త:** మండలంలోని గంభీరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విజయనగరానికి చెందిన గుళ్ళపల్లి శర్మ, పద్మావతి దంపతులు పాఠశాల విద్యార్థులందరికీ స్టేషనరీ సామగ్రి, తువ్వాళ్ళు, మిఠాయిలు అందజేశారు. మధ్యాహ్న భోజనం సిబ్బందికి చీరలు అందజేసి ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా దాతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వి. వి ప్రసాద్, ఉపాధ్యాయులు రామకృష్ణ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు 200 మెట్రిక్ టన్నుల దాణా



**డి.ఎ.హెచ్.ఒ డాక్టర్ సందక నరసింహులు**

**వి.ఆర్.పురం,జూలై 30,ప్రభాతవార్త:** గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోని వి.ఆర్.పురం,కూనవరం, చింతూరు, ఎటపాక మండలాల్లోని పశువులకు 200.మెట్రిక్ టన్నుల దాణా పంపిణీకి సిద్ధంగా ఉందని, జిల్లా పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ సందక నరసింహులు వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం డిఎహెచ్ఓ నరసింహులు ప్రభాత వార్తతో మాట్లాడారు. వరద ముంపు ప్రాంతంలోని పశువుల సంరక్షణకు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ రూ.36.లక్షలు కేటాయించారని తెలిపారు. పశువర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ షేక్.మహమ్మద్ షరీఫ్, పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఉంగరాల వెంకటేశ్వరావు రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ మినపా రాజేశ్వరి పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించిన పిఓ





**పాడేరు,జూలై30,ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా ప్రయత్నం చేయాలని ఐటిడి ఏ పీఓ వి. అభిషేక్ సూచించారు.పాడేరు మండలం గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల, దిగుమోదా పుట్టు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో సూపర్ 50 పేరిట పదవ తరగతి విద్యార్థులకు అందిస్తున్న బోధనా విధానాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీ ఓ మాట్లాడుతూ విద్యార్థులు పదిలో ఉత్తమ మార్కులు సాధించాలని సూచించారు. పదిలో మంచి మార్కులు సాధించి కాలేజ్ ఆఫ్ ఎక్సెలెన్సులో ప్రవేశం పొందాలన్నారు. ఇంటర్ తరువాత ఐ.ఐ.టి, ట్రిబుల్ ఐ.టి, ఎన్.ఐ.టి. నీట్, ఎంసెట్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిగ్రీ పూర్తి చేసిన తరువాత ఎపిపిఎస్సి, గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలు, యూపి ఎస్సీ నిర్వహిస్తున్న సివిల్స్ పరీక్షలపై అవగాహన కల్పించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండలరావు, ఎటిడబ్ల్యూ ఓ ఎల్. రజని, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆక్రమణలు తొలగించాలంటూ కమిషనర్‌కు వినతి



**ఎలమంచిలి, ప్రభాతవార్త :** ఎలమంచిలి పట్టణంలో ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా విజయవాడ వైపు వెళ్లే అన్ని ఎక్స్ప్రెస్ బస్సులు ఆర్టీసీ కాంప్లెక్స్ రావడంలేదని దీనిపై డిపో అధికారులు సంప్రదించగా లోపలికి వెళ్లే దారిలో ఉన్న విగ్రహం దిమ్మ అడ్డుగా ఉన్నదని అలాగే రోడ్డు పక్కన ఉన్న ఆక్రమదారుణం తొలగించాలని అందువలన బస్సులు ముందుకు వెనక్కు మలుపు తిరగడానికి అవకాశం లేదని తెలియజేశారని అన్ని ఎక్స్ప్రెస్ బస్సులు రాకపోవడం వల్ల దూరం ప్రాంతాలకు వెళ్లేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని గతంలో దీనిపై అర్జీలు పెట్టుకున్నాము కానీ నేటి వరకు ఈ సమస్యను పరిష్కరించలేదంటూ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్ధపు శ్రీను ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆర్టిసి అధికారులతో సంప్రదించిగా కొన్ని బస్సులు మాత్రమే ఎలమంచిలి పట్టణంలోకి వస్తున్నాయని పూర్తిస్థాయిలో బస్సులు రావాలంటే విగ్రహం చుట్టూ ఉన్న దిమ్మన తొలగించాలని ఆక్రములు వెంటనే తొలగించాలని డైలీ ప్యాసింజర్ అసోసియేషన్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. జనసేన జిల్లా నాయ కులు కొటారు నరేష్, రాజు,కూటమి కన్వీనర్ పల్లా సత్యనారాయణ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు జగన్నాథం, టిడిపి నాయకులు కరణం రవి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మారుమూల గ్రామాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు



**ముంచంగిపుట్టు , జూలై 30, ప్రభాతవార్త:** ఏనుగు రాయి పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగరావు ఆధ్వర్యంలో పంచాయతీలో మారుమూల గిరిజన గ్రామాల్లో రోడ్డుకి ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింగరావు మాట్లాడుతూఏనుగురాయి పంచాయతీలో మారుమూల గిరిజన గ్రామాలైన ఏనుగు రాయి నుంచి కొత్తూరు, గాదెల బూరుగు, నడుమూరు, గ్రామాల్లో గత కొంతకాలంగా రోడ్డుకి ఇరువైపులా తుప్పలు పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో అనేక వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ దృష్ట్యా వాహన ప్రమాదాలు సంభవించకుండా మారుమూల గ్రామాలైన ఏనుగురాయి నుంచి కొత్తూరు, గాదెల బూరుగు, నడుమూరు గ్రామాలకు వెళ్లే రోడ్డుకి ఇరువైపులా ఉన్న తుప్పలను తొలగించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ గ్రామ వార్డు మెంబర్లు,కోడ రామారావు , కిలో హరిబాబు , ఆర్లోయి ధనుర్జయ్ , పంచాయతీ సెక్రెటరీ సింహాద్రి, సచివాలయ సిబ్బంది సర్వేయర్ వీరయ్యతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శానిటైజర్ చేయించిన సర్పంచ్ మడకం దుర్గా



**దేవీపట్నం, ప్రభాతవార్త, జూలై 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీ పట్నం మండలం చిన్న రవణయ్యపేట పంచాయితీ శానిటైజర్ చేయించిన గ్రామాలు చిన్న రమణయ్యపేట గంగంపాలెం దండింగి గుబ్బలం పాలెం సీతారం నాగలపల్లి బోడిగూడెం డి రావి లంక శానిటైజర్ చేయించిన సర్పంచ్ మడకం దుర్గ వైస్ సర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్ మాజీ పి ఎ సి ఎస్ చైర్మెన్ కోమలి ప్రసాద్ గ్రామాల్లో వ్యాధులు రాకుండా శానిటైజర్ చేయించిన అందుకు ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## లింగంపేట ఆలయ భూములు కౌలుకు వేలం

**గొలుగొండ, జులై 30, ప్రభాతవార్త :** లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం భూములు శిస్తు వేలం పాట ఆగస్టు 5న ఆలయం వద్ద నిర్వహిస్తున్నట్లు అధికారి విశ్వతేజ తెలిపారు. కొత్త మల్లంపేట రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 36/1 లో గల 15 ఎకరాల 33 సెంట్లు భూమి కౌవులు శిస్తు చెల్లించే విధంగా ఆరు సంవత్సరాలు కాల పరిమితి వేలంపేట ఆగస్టు 5వ తేదీన లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. 6 సంవత్సరాల పాటు 2024 నుండి 2030 వరకు కాల పరిమితి ఉంటుందన్నారు. పాటలో పాల్గొనే వారు తమ ఆధార్ కార్డుతో ఐదువేల రూపాయలు ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనవచ్చు అన్నారు. కోర్టు తగాదాలు గానీ, పోలీస్ కేసులు ఉన్నట్లయితే అటువంటివారు పాల్గొనడానికి అనర్హులన్నారు. పాట దక్కించుకున్న వారు ఒక ఏడాది పూర్తి శిస్తూ ముందే చెల్లించి, మూడు ఖాళీ చెక్కులను అందజేయాలన్నారు. పాట జరిపించుటకాని నిలుపు దళ చేయడం పూర్తిగా ఆలయ అధికారుల నిర్ణయగా తెలియజేశారు.

## చెత్తాచెదారాలు తొలగింపు



**అరకులోయ, జూలై 30, ప్రభాత వార్త :** యండపల్లివలసలోని గంగమ్మ తల్లి గుడి ఎదురుగా ప్రధాన రహదారిలో వర్షం నీరు నిల్వ ఉండిపోవడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత కొద్దిరోజులుగా ఏజెన్సీలో వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో ఈ సమస్య మరింత రెట్టింపు అయింది. దీంతో ప్రజల విన్నపం మేరకు స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో వెంకటేష్ ఆధ్వర్యంలో పద్మాపురం పంచాయతీ కార్యదర్శి రాంబాబు, రోడ్లు భవనాల శాఖ తరపున రుబీన్ ప్రధాన రహదారిలో నెలకొన్న సమస్య ప్రాంతానికి వెళ్లి పరిష్కారానికి చర్యలు మొదలుపెట్టారు. ప్రధాన రహదారిలో వర్షం నీరు నిల్వ ఉండిపోయిన ప్రాంతం వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. అలాగే వర్షపు నీరు నిల్వ ఉండకుండా రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణ పనులకు చర్యలు చేపట్టారు. గత కొద్ది నెలలుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ సమస్య పరిష్కారానికి ఎంపీడీవో వెంకటేష్ స్పందించడంతో ఎండపల్లివలస గ్రామస్తులు, వాహన చాతకులు , పాలచారులు ఆనందం చేశారు. కాగా ఇదే సమస్యపై మానవ హక్కుల నేర నిరోధక సంఘం విశాఖ ఉమ్మడి జిల్లాల అధ్యక్షురాలు కె కృష్ణకుమారి సమస్యను పరిష్కరించమని గతంలో అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమని చెప్పారు. గిరిజన ప్రాంతంలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## భారీ వర్షాలకు చంపాపుట్టులో నేలకూలిన మట్టిల్లు

**నిరాశ్రయులైన నిరుపేద గిరిజన కుటుంబం**



**ముంచంగిపుట్టు , జూలై 30, ప్రభాతవార్త:** ఇటీవల కురుస్తున్న భారీ వర్షానికి అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం రంగబయలు పంచాయతీ చంపపుట్టు గ్రామంలో ఆ గ్రామానికి చెందిన లిసీసా సోమలికు చెందిన మట్టిల్లు ఎడతెరిపిలేని వర్షాలకు మంగళవారం కూలిపోయింది.కొద్ది రోజుల క్రితం ఎంతో కష్టపడి ఇల్లు కట్టుకున్నామని , కట్టుకున్న ఇంట్లో కుటుంబంతో సంతోషంగా ఉందామన్న సమయానికి ఈ ఎడతెరిపులేని వర్షానికి ఇల్లు ఒక్కసారిగా కూలిపోయిందని బాధితుడు, కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తాము నిరుపేద గిరిజన కుటుంబం అని వర్షాలు దాటికి ఇల్లు కూలిపోవడంతో తామంతా నిరాశ్రయులమయ్యామని ప్రభుత్వం స్పందించి తమను ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు ఇల్లు మంజూరు చేసి తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు సీసా సోమతో పాటు కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## ధార పైడితల్లమ్మకి గంటా ప్రత్యేక పూజలు



**ఆనందపురం, జూలై 30, ప్రభాతవార్త :** భీమన్న దొరపాలెం గ్రామానికి సమీపంలో కొండలలో కొలువైన శ్రీ ధార పైడితల్లమ్మ అమ్మవారిని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం దర్శించుకున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భీమిలి నియోజకవర్గంలో టీడీపి విజయం సాధించినందుకు ఆనందపురం నాయకులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలను చల్లగా చూడాలని ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని వేడుకున్నారు. సీనియర్ నాయకులు కరోతు సత్యనారాయణ, కొట్యాడ సత్యమూర్తి సినగం పెద రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోండి

**జిల్లా కోఆర్డినేటర్ శకుంతల పిలుపు**



**కసింకోట, జూలై 30 ప్రభాత వార్త:** మండల కేంద్రమైన కసింకోటలోని నెంబర్ టు పాఠశాలలో ఉన్న దివ్యాంగుల భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ సేవలు వినియో గించుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ శకుం తల, కసింకోట ఎంఈఓ 2 కే ఎస్ ఎన్ మూర్తి మంగళవారం పిలుపునిచ్చారు. కసింకోట క్లస్టర్ లో గల కసింకోట, నర్సింగపల్లి, తాళ్లపాలెం, కన్నూరు పాలెం, బయ్యవరం, వెదురుపర్తి తదితర గ్రామాల్లో గల దివ్యాంగుల విద్యార్థులు ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మంగళవారం ఫిజియోథెరపిస్టు గీత మౌనిక ఈ సేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో డిపెండ్ హై స్కూల్ హెచ్‌ఎం పివిఆర్ అప్పారావు ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, భవిత కేంద్ర ఉపాధ్యాయులు బి. రమణమ్మ, దీప, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పై కళాశాల విద్యార్థులకు అవగాహన



**ముంచంగిపుట్టు, జూలై 30, ప్రభాతవార్త:** స్థానిక ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంజాయి పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ యువత, విద్యార్థులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వల్ల అనేక ఘోరాలు చోటు చేసుకుంటున్నాయని, వాటికి దూరంగా ఉండాలన్నారు. అదేవిధంగా మారుమూల గ్రామాల్లో ఎవరైనా గంజాయి పండిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## సర్పంచ్ నరసింగరావు చొరవతో
## సచివాలయానికి విద్యుత్ పునరుద్ధరణ



**ముంచంగిపుట్టు ,జూలై 30, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు ఈదురుగాలులకు ఏనుగురాయి పంచాయతీ లోగల సచివాలయం సమీపంలో ఉన్న విద్యుత్ వైర్లపై వెదురు చెట్లు, ఇతర చెట్ల కొమ్మలు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది .దీంతో కార్యాలయంలో జరిగే పనులు నిలిచిపోయాయని గ్రామస్తులు సర్పంచ్ కుతెలపడంతో విషయం తెలుసుకున్న ఏను రాయి పంచాయతీ సర్పంచ్ సిరగం. నరసింగరావు విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించి ఫ్రాంచేజింగ్ విద్యుత్ సిబ్బంది, లైన్ మేన్ మురళీకృష్ణతో కలిసి గ్రామస్తుల సహకారంతో విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. విద్యుత్ తీగలపై పడిన వెదురు చెట్లను, ఇతర చెట్ల కొమ్మలను తొలగించి సచివాలయ కార్యాలయానికి, గ్రామానికి విద్యుత్తును పునరుద్ధరించారు. దీంతో సచివాలయంలో అధికార కార్యకలాపాలు యధావిధిగా ప్రారంభమయ్యాయి. సమాచారం అందించిన వెంటనే స్పందించి గ్రామంలో విద్యుత్తును పునరుద్ధరించినందుకు ఏనుగురాయి పంచాయతీ గ్రామస్తులు సర్పంచ్ నరసింగరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ,సెక్రటరీ సింహాద్రి, సర్వేయర్ వీరయ్య .వార్డు మెంబర్ రామారావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీల హక్కులకై పోరాడాలి



**కసింకోట, జూలై 30, ప్రభాత వార్త:** ఎస్సీ కులస్తులు తమ హక్కులకై పోరాడాలని ఎన్జీ పాలెం సర్పంచ్ కె. నూకరత్నం మంగళవారం పిలుపునిచ్చారు. జాతీయ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా ఎన్జీ పాలెం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగపరంగా షెడ్యూల్ కలాలు వారు తమ హక్కులకే పోరాటాలు చేసి సాధించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. హక్కుల సాధన పోరాటాలతోనే సాధ్యమని ఆమె తెలిపారు. కసింకోట ఎంపీడీవో కే. శేషుబాబు, మండల విస్తారనాధికారి ఎం. సోమరాజు, ఇంటిగ్రేటెడ్ హాస్టల్ వార్డెన్ నిర్మల, ఏఎస్ఐ దొర, పంచాయతీ కార్యదర్శి డి. బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## 2 నుంచి నూకాలమ్మ పండగ జాతర

**గొలుగొండ ,జులై 30, ప్రభాతవార్త:** ఆగస్టు 2 నుండి గొలుగొండ రెల్లి వీధిలో వెలసి ఉన్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి పండగ జాతర మహోత్సవం ప్రారంభమవుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. రెండో తారీకు నుండి నాలుగో తేదీ వరకు జరిగే ఈ జాతర మహోత్సవంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మవారికి పసుపు కుంకం తో పాటు ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. వెళ్లి వీధిలో నిర్వహించే ఈ జాతర మహోత్సవానికి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## హెచ్ బి పెన్సిల్ ముల్లుతో ఒలింపిక్స్ లోగో...



**( నక్కపల్లి , ప్రభాతవార్త):** గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత సూక్ష్మ కళాకారుడు మండలంలోని చిన్న దొడ్డిగల్లుకు చెందిన గెట్టెం వెంకటేష్ ఒలింపిక్స్ క్రీడలు సందర్భంగా ఆ లోగోను హెచ్ బి పెన్సిల్ ముల్లు పై అద్భుతంగా చెక్కాడు. గెట్టం వెంకటేష్ జాతీయ అవార్డు గ్రహీత రెండు గంటల కష్టపడి పెన్సిల్ ముల్లుపై ఈ లోగోను సిక్స్ ఎంఎం పొడవు 12 ఎంఎం వెడల్పుతో తయారు చేశాడు. ఒలింపిక్స్ క్రీడల సందర్భంగా దీనిద్వారా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## మాడుగుల అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**పాడేరు,జూలై30,ప్రభాతవార్త:** అనకాపల్లి జిల్లా వడ్డాది మాడుగుల వెలసిన మోదకొండమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు గురువు అయినా న్యాయవాది శ్రీనాదు ప్రసాద్ నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని పాడేరు శాసన సభ్యులు విశ్వేశ్వర రాజు సతీమణి జెడ్పీటీసీ శివ రత్నం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

# చిరుధాన్యాల సాగులో పరిపుష్టి సాధించాలి : పివో

**పాడేరు,జూలై30,(ప్రభాతవార్త:**



గిరిజన రైతులు చిరుధాన్యాల సాగులో పరిపుష్టి సాధించాలని ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ పేర్కొన్నారు. స్థానిక సెరీకల్చర్ కేంద్రంలో ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సంస్థ ఏరువాక కేంద్రంలో ముంచంగిపుట్టు, అరకు వ్యాలీ, పాడేరు, జి.మాడుగుల, డుంబ్రిగుడ మండలాల అభ్యుదయ రైతులకు చిరుధాన్యాలు, నూనెగింజల సాగులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ పై చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్ర వేత్త డా. ఏ. అప్పల స్వామి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అవగాహన సదస్సుకు 2. ముఖ్యఅతిధిగా పీ ఓ పాల్గొని రైతుల నుద్దేశించి మాట్లాడారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్ర వేత్త డా. ఎ. అప్పల రాజు,జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు ,జిల్లా సెరీకల్చర్ అధికారి అప్పారావు,ఏరువాక కేంద్ర కో ఆర్డినేటర్ కె. తేజేశ్వరరావు మాట్లాడారు. వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల నిర్మాణ పనుల పరిశీలన

**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్నా క్యాంటీన్లను అతి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నదని, నగరంలో అన్న క్యాంటీన్ల నిర్మాణపు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 3వ జోన్ పరిధిలోని రామా టాకీస్ ఐ హాస్పిటల్ సమీపంలో, ఎంవిపి రైతు బజార్ వద్ద , చిన్న వాల్తేర్ చాతి హాస్పిటల్ సమీపంలో "అన్న క్యాంటీన్ల పనులను పరిశీలించారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

**-ములగాడ తహసీల్దార్ టి.తారకేశ్వరి**

**గాజువాక,జులై 30,ప్రభాతవార్త :**



మండల పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షగించేది లేదని ములగాడ మండల తహసీల్దార్ టి.తారకేశ్వరి హెచ్చరించారు. మండల తహసీల్దార్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం ములగాడ మండల కార్యాలయంలో మీడియా తో మాట్లాడుతూ ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ చట్టపరంగా నేరమని,అటువంటి చర్యలకు పాల్పడితే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే విద్యార్థులకు,కుటుంబ సభ్యులకు అవసరమగు ధ్రువ పత్రాలు సకాలంలో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. మండల పరిధిలో అవసరమగు పనులకు నేరుగా తనను సంప్రదించాలని,దళారులను నమ్మొద్దు తహసీల్దార్ తారకేశ్వరి అని అన్నారు.

# నేడు 2 వ జోన్ పరిధిలో తాగునీటికి అంతరాయం

**(విశాఖపట్నం - ప్రభాత వార్త ) :**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 2 వ జోన్ పరిధిలో 6,7,8 వార్డుల నందు పలు ప్రాంతాలలో నేడు అనగా బుధవారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.రెండవ జోన్ పరిధిలో గోస్తని నది జలాలకు బోని గ్రామం వద్ద ఉన్న గోస్తని హెడ్ వాటర్ వర్క్స్ వద్ద 700 ఎంఎం డి ఐ పైపులైను లీకులు ఏర్పడిన నందున వాటిని మరమ్మత్తులు చేయు నిమిత్తం తేదీ 31 జులై 2024 బుధవారం తాగునీరు నిలుపుదల చేయడమైనదని తెలిపారు.

# 15 నుంచి అందుబాటులోకి అన్న క్యాంటీన్లు

**-జోన్-5 జెడ్సీ ఆర్‌జివి కృష్ణ**

**గాజువాక,జులై 30,ప్రభాతవార్త :**



ఆగష్టు 15వ తేదీ నుంచి అన్న కాంటీన్స్ అందుబాటులోకి రానున్నట్లు జోన్ -5 జెడ్సీ ఆర్ జి వి కృష్ణ తెలియజేసారు. మంగళవారం పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలోని కొరమాండల్ గేట్ సమీపం,నక్కవానిపాలెం ఆర్ టి సి డిపో ఎదురుగా ఉన్న అన్నా కాంటీన్స్ ఆధునికీకరణ పనులను ఆయన పరిశీలించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఆయామంలో ప్రారంభించిన అన్నా కాంటీన్స్ తదనంతరం ఏర్పడిన వైకాపా ప్రభుత్వం వాటిని పూర్తిగా పక్కన పెట్టింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తిరిగి మళ్ళీ పేద వాళ్లకు అందుబాటులోకి తేవడానికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వీటిని పునః ప్రారంభ పనులను పరిశీలించామని జెడ్సీ కృష్ణ తెలియజేసారు. ఆయన వెంట ఎ ఇ, జీవీఎంసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏఓబిలో భారీ కూంబింగ్

**ముంచంగిపుట్టు , జూలై 30, ప్రభాతవార్త:**

జూలై 28 నుంచి ఆగస్టు 3 తేదీ వరకు మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా ఏఓబిలో ప్రత్యేక పోలీస్ బలగాలతో కూంబింగ్ ను ముమ్మరం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రత్యేక సాయుధ బలగాలు ఏవోబిలో అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. మావోయిస్టు వారోత్సవాలకు వారం రోజులు ముందుగానే పోలీస్ శాఖ ప్రత్యేక బలగాలను ఏఓబి లోకి దింపి కూంబింగును ముమ్మరం చేశారు. మారుమూల మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో మావోయిస్టులు గ్రామసభలు గాని వారోత్సవాలు గాని నిర్వహించకుండా పోలీసు ఉన్నతాధికారులు గట్టి చర్యలు చేపడుతున్నారు. దీంతో జూలై 28 నుండి నేటి వరకు ఏవోబిలో మావోయిస్టు వారోత్సవాలు జరిగిన దాఖలాలు లేవు. భారీ వర్షాలకు తోడు పోలీస్ బలగాల కూంబింగ్ అధికం కావడంతో ప్రస్తుతం మావోయిస్టులు స్తబ్దతగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ముంచంగిపుట్టు ఎస్సై కే రవీంద్ర ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్, ఏపీఎస్పీ స్పెషల్ పార్టీ బలగాలతో మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారుల్లో పోలీసు తనిఖీలను ముమ్మరం చేశారు. మారుమూల ప్రాంతాల నుండి మండల కేంద్రానికి వచ్చి వెళ్లే ద్విచక్ర వాహనం నుండి పెద్ద వాహనాల వరకు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాల నుండి వచ్చే వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి వారి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్న తర్వాతే వారిని విడిచి పెడుతున్నారు. రాత్రి సమయంలో మండల కేంద్రం తో పాటు పలు ప్రధాన రహదారుల్లో రాత్రిపూట పోలీస్ గస్తీ తోపాటు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ఏవోబిలో గాని మండలంలో గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి భద్రతా చర్యలను చేపడుతున్నారు. వారోత్సవాల సందర్భంగా జూలై 28 నుండి నైట్ హాల్ట్ బస్సులను భద్రతా కారణాల దృష్ట్యా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నిలిపివేశారు. దీంతో ఆర్టీసీ నైట్ హాల్ట్ బస్సులు మండల కేంద్రానికే పరిమితమయ్యాయి.

# వరద బాధితులకు బరకాలు, లైట్లు అందజేత

**వి.ఆర్.పురం,జూలై 30,ప్రభాతవార్త:**



ఒడ్డిగూడెం గ్రామానికి చెందిన 100 కుటుంబాలు వరద బాధితులకు మంగళవారం తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపిడిఒ ఫణీంద్ర చేతుల మీదుగా బారకాలు, టార్చి లైట్లను పంపిణీ చేశారు. అనంతరం బాధితలు తలదాచుకుంటున్న పునరావాస కేంద్రాలకు వెళ్ళి,వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ కలెక్టర్ వి.ఎస్.ఎస్ శర్మ, రాజవొమ్మంగి తహసీల్దారు డివి సత్యనారాయణ, స్థానిక ఆర్.ఐ మడకం రామకృష్ణ, వి.ఆర్.ఒ దూలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు మంచి విజయాలు సాధించాలి

**శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, జూలై 30:ప్రభాతవార్త:**



పారిస్ లో జరుగుతున్న ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం నుంచి ఆడుతున్న క్రీడాకారులు మంచి విజయాలు సాధించాలని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా స్పోర్ట్ అథారిటీ క్రీడా అధికారి రమణ సమక్షంలో పారిస్ ఒలింపిక్ 2024 చీర్ ఫర్ భారత్ సెల్ఫీ పాయింట్ను ఆయన ప్రారంభించారు. అనంతరం అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఒలింపిక్స్ వంటి వేదికలో మన దేశం తరపున ఆడుతున్న క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాఠశాల విద్యుత్ మరమ్మతులకు ఆర్థిక సాయం

**నర్సీపట్నం , జూలై 30, ప్రభాతవార్త:**

నర్సీపట్నం బి.ఆర్. అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యుత్ మరమ్మతులకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు రూ.1.50 లక్షల ఆర్థిక సాయంను మంగళవారం అందజేశారు. పాఠశాలలో కొన్ని రోజులుగా కేబుల్ మరమ్మతుల వల్ల విద్యార్థుల అవస్థలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ప్రిన్సిపాల్ అయ్యన్న దృష్టికి తీసుకువెళ్లారు. దీనికోసం రూ.3 లక్షల ఖర్చు కానున్నట్టు అధికారుల అంచనా వేశారన్నారు. అయితే తాను రూ.1.50 లక్షలు అందజేస్తానని, మిగిలిన నిధులు సొసైటీ నుంచి తీసుకుని, పనులు పూర్తి చేయాలని అయ్యన్న ఆదేశించారు.

# పాఠశాలకు మెగా ఫోన్ బహూకరణ

**(నక్కపల్లి: ప్రభాతవార్త):**



మండలంలోని రాజయ్యపేట ఉన్నత పాఠశాల కి రాజయ్య పేట పాఠశాల పూర్వపు విద్యార్థి సి ఆర్ పి ఎఫ్ ఉద్యోగి విజయవాడకు చెందిన పిక్కి కాసులు పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే మెగా ఫోన్ ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పిక్కి కాసులు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థితిలో ఉన్నా నని ,విద్యార్థులను ఎంతటి ఉన్నత స్థానానికి చేరుకోవాలి అన్న చదువే మూల కారణం అని విద్యార్థులు మంచి క్రమశిక్షణ విధేయత అలవాటు చేసుకోవాలి అని మొబైల్ వాడకం తగ్గించి ఉపాధ్యాయులు బోధించిన అంశాలు నేర్చుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణరావు మాట్లాడుతూ ఇటువంటి ప్రోత్సాహం విద్యార్థుల్లో మరింత ధైర్యాన్ని పెంచుతుందని చెబుతూ దాత పిక్కి కాసులుని అభినందించారు. కార్యక్రమములో భయ్యన్న ఉపాధ్యాయులు డివి సన్యాసిరావు ,తదితరులు ఉన్నారు.

# పెద్దజాలారిపేటలో జీవీఎంసీ కమిషనర్ పర్యటన

**(విశాఖపట్నం -ప్రభాత వార్త):**



మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో గల 3వ జోన్ 19 వార్డు నందు పెద్ద జాలారిపేట, బీచ్, ఎం.ఎస్.ఎఫ్-3 ప్రాంతాలను జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ ఆ వార్డు కార్పొరేటర్ నొల్లి నూకరత్నంతో కలిసి మంగళవారం పర్యటించారు.ఈ పర్యటనలో పెద్ద జాలారిపేట నివాసిత ప్రాంత వీధులు, బస్ డిపో, బీచ్, స్మశాన వాటిక ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నొల్లి నూకరత్నం మాట్లాడుతూ పెదజాలారిపేటలో వీధులు, రోడ్లు జీవీఎంసీ పారిశుద్ధ సిబ్బంది నిత్యం శుభ్రపరు స్తున్నారని, పలు చోట్ల కాలువలలో, బీచ్‌లలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని, పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెటలో మౌలిక వసతులు కల్పించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యనిర్వాహక ఇంజనీర్ రమణమూర్తి, ఏసిపి వెంకటేశ్వర రావు, టిపిఓ ప్రమీల, ఏ.పి.డి దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్పా/ మసాజ్ కేంద్రాలపై దాడులు

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

విశాఖ నగరంలో మసాజ్ కేంద్రాలు(స్పా) లలో అనైతిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి దృష్టిసారిం చారు. పోలీస్ బాస్ ఆదేశాల మేరకు నగర పరిధిలో గల స్పా/ మసాజ్ కేంద్రాలలో మాదక ద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాల అక్రమ రవాణా, ఇతర అసాంఘిక చర్యలను పూర్తిగా నిర్వీర్యం చేయుటకుపోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సోమవారం రాత్రి 71 స్పా/ మసాజ్ కేంద్రాలపై 200 మంది సిబ్బందితో ఏకకాలంలో విస్తృత దాడులు జరిపారు. ఈ మేరకు ద్వారకా పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్పా సెంటర్‌ను గుర్తించి ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. స్పా/ మసాజ్ కేంద్ర నిర్వాహకుడుతో పాటుగా ఒక విటుడును అదుపులోకి తీసుకొన్నారు. ఆరుగురు బాధిత మహిళలను పునరావాస కేంద్రానికి తరలించారు. అనంతరం స్పా/ మసాజ్ కేంద్రాల నిర్వాహకులకు, ప్రజలకు స్పా/ మసాజ్ కేంద్రాల వద్ద అమలు చేయాల్సిన విధివిధానాలపై స్పష్టమైన నిబం ధనలను తెలియజేశారు.

### 21 స్పా/ మసాజ్ కేంద్రాలకు నోటీసులు

నగరంలో నిఘంధనలకు విరుద్దంగా నడుస్తున్న 21 స్పా/ మసాజ్ కేంద్రాలకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోకపోవడం,పరిమితికి మించి కార్మికులను నియమించడం, జిఎస్టి సర్టిఫికెట్ లేకపోవడం ,పన్నులు కట్టకపోవడం తదితర నిబంధనలను ఉల్లగింస్తూ నడపబడుతున్న స్పా/మసాజ్ కేంద్రాలకు నోటీసులు అందజేశారు.

### విధివిధానాలకు అనుగుణంగా నడపండి

విధివిధానాలకు అనుగుణంగా స్పా/ మసాజ్ కేంద్రాలను నడపాలని పోలీస్ కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి నిత్వహులకు హెచ్చరించారు. స్పా/ మసాజ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించిన లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7995095799 ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# పోలీస్ అంటే భయం కాదు .. భద్రత అని భరోసా రావాలి

**- హెూం మంత్రి అనిత**

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**



పోలీస్ అంటే భయం కాదు, భద్రత అని భరోసా రావాలని ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మధ్యాహ్నం విశాఖ నగర పోలీస్ కమిషనరేట్‌లో అన్ని జిల్లాల ఎస్పీలతో ఆమె గంజాయి నివారణ,పోలీసుల సంక్షేమం పై సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ ను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. పోలీసు విభాగాలకు అవసరమైన సౌకర్యాలు, ఇన్వెస్టిగేషన్‌కు కావాల్సిన పరికరాలు ఏవీ లేవన్నారు. పోలీసులకు వీక్ ఆఫ్ మీద పరిశీలిస్తామని అన్నారు. సమీక్షలో విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ,జాయింట్ సీపీ ఫకీరప్ప ,డీసీపీలు అజిత వేజెండ్ల ,తుహిన్ సిన్హా ,అనకా పల్లి ఎస్పీ దీపికా పాటిల్ ,అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బార్దర్,విజయనగర ఎస్పీ వకుల్ జిందల్ ,శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వరరెడ్డి, అన్ని జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హత్య కేసులో జీవితకాల జైలు శిక్ష

**(విశాఖ క్రైమ్ - ప్రభాత వార్త):**

హత్య కేసులో ఇద్దరు ముద్దాయిలకు జీవిత కాలం జైలు శిక్ష విధిస్తూ మంగళవారం విశాఖపట్నం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ తీర్పు నిచ్చారు..పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో 2017 జూన్ 4వ తేదీన పొట్నూరు గ్రామానికి చెందిన మంగళగిరి పెంటయ్య అదే గ్రామానికి చెందిన సంబంగి వెంకట్, సంబంగి నాగరాజులు,సంబంగి గౌరి లు దాడి చేశారు..దీంతో అతను చికిత్స పొందుతూ మృతిచెందాడు..దీంతో పోలీసులు కేసు నమోదు చేసి ముద్దాయిలకు అరెస్టు చేశారు..ఈ కేసులో విచారణ ముగిసిన తర్వాత ముద్దాయిలకు జీవిత కాలం జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు.

# ఆడపిల్ల చదువు అవనికి వెలుగు

**హెచ్.ఎం చోడిశెట్టి సత్యనారాయణ**

**నక్కపల్లి గ్రామీణం/ పెదబోదుగల్లం, జూలై 30:**



ఆడపిల్లలు చదువుకుని ఇష్టము ఉన్న రంగంలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పెదబోదు గల్లం హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక గ్రామ పురవీధుల్లో బాల్యవివాహాలను అరికట్టడంపై ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్య లు, ఎస్.ఫల్గుణరావు తదితర ఉపాధ్యాయులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్. ఎమ్. సత్యనారాయణ మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని కఠినమైన శిక్షలు ఉంటాయని అన్నారు..బాల్యవివాహాల నివారణపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా బడిమాని వేసిన విద్యార్థులను బడిలో చేర్పించడం మనందరి బాధ్యత అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, ఎ.వి. ఎల్. ఎన్. కుమారి, చిన్నారావు, రమేష్ బాబు,శ్రీదేవి విద్యార్థులకు అవగాహన నిర్వహించారు.

# పలు పాఠశాలలు ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

**ముంచంగిపుట్టు, జూలై 30, ప్రభాతవార్త :**



మండలంలో గల పలు పాఠశాలలను అల్లూరి సీతారామ రాజు జిల్లా విద్యాశాఖ అధికారి (డిఇఓ) పి. బ్రహ్మాజీరావు మంగళవా రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కిలగాడ గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. అనంతరం అక్కడే ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పిల్లల విద్యా ప్రమాణాలపై వారిని పలు ప్రశ్నలు వేశారు. విద్యార్థినీ విద్యార్థుల నోట్ బుక్స్, వర్క్ బుక్‌లను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేకపోవడంపై ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ నీలకంఠం పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలల నాడు నేడు పనులను పరిశీలించి డిఇఓ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయుడి పర్యవేక్షణ లోపం కారణంగానే పిల్లల్లో విద్యా ప్రమాణాలు సక్రమంగా లేవని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కిలగాడ గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసి ఉపాధ్యాయుల పాఠ్యాంశ బోధన తీరును ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంఈవో కృష్ణమూర్తి , తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ నరసింగరావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

**ముంచంగిపుట్టు, జూలై 30, ప్రభాతవార్త:**

మండలంలో గల ఏనుగురాయి పంచాయతీ గ్రామాల్లో మంగళవారం పంచాయతీ సర్పంచ్ సిరగం నరసింగరావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా (కచ్చా/పక్క డ్రైనేజీ క్లీనింగ్) పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింగరావు మాట్లాడుతూ గ్రామాల్లో గల డ్రైనేజీల్లో మట్టి కూరుకుపోయి మురుగునీరు నిల్వ ఉండిపోవడం వలన దోమలు ఎక్కువగా పెరిగిపోయి దోమ కాటు వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో పాటు పలు రకాల వ్యాధులు ప్రబలే ప్రమాద ఉందని ఈ దృష్ట్యా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పలు వ్యాధులు ప్రభలే అవకాశముందని అందువలన గ్రామంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండి గ్రామంలో ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు గ్రామంలో కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వ్యాధులపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ఆరోగ్య సూత్రాలు పాటించాలని, ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్య ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందించాలని గ్రామంలో గల ఆశా వర్కర్ ను సంప్రదించాలని ఆయన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో గల డ్రైనేజీల్లో ఉన్న చెత్త చెదారం మట్టిని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు కోడా రామారావు, పంచాయితీ సెక్రెటరీ పి. సింహాద్రి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి. బాబ్జి, వెటర్నరీ సిబ్బంది వెంకట్ రాజు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కొరమాండల్ పిఆర్‌ఓ శర్మ జన్మదిన వేడుకలు

**గాజువాక,జులై 30,ప్రభాతవార్త :**



శ్రీహరిపురం కొరమాండల్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పి ఆర్ ఓ యు ఎస్ శర్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం ఈ వేడుకలు సందర్భంగా పర్యావరణ హితమైన మొక్కలను పారిశ్రామిక ప్రాంతంలో పలు చోట్ల పంపిణీ చేసారు. ముందుగా కొరమాండల్ యాజమాన్యం సమక్షంలో జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. తనపై అభిమానంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాద ములను శర్మ తెలియజేసారు. ఆయనకుశుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సంస్థ ప్రతిని ధులు శ్రీనివాసరావు, పాత్రుడు, 58వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు, పాత్రికేయులు పారిశ్రామిక ప్రాంతం పాత్రికేయుల సంఘం అధ్యక్షులు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ ముప్పిడి గిరి, కార్యదర్శి, సాక్షి రిపోర్టర్ నూనెల రాజు, కోశాధికారి, వార్త రిపోర్టర్ ఎల్.రాజు. తదితరులు ఉన్నారు.

# జివిఎంసి స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది నామినేషన్లు

**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం ఆయన స్థాయి సంఘం ఎన్నికలకు నామినేషన్ వేసిన అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. నామినేషన్ వేసిన వారిలో అక్రమాని రోహిణి, రెయ్యి వెంకటరమణ, ఇమ్రాన్ మహమ్మద్, జె.బిపిన్ కుమార్ జైన్, ముర్రు వాణి, శరగడం రాజశేఖర్, బొమ్మిడి రమణ, నొల్లి నూకరత్నం, గల్లా పోలిపల్లి, పిల్లా మంగమ్మ, బల్లా శ్రీనివాసరావు, లక్ష్మీబాయి పులి, గొలగాని వీరారావు, విల్లూరి భాస్కరరావు, పిసిని వరాహ లక్ష్మీనరసింహం, సాడి పద్మావతి( పద్మా రెడ్డి), నక్కెళ్ళ లక్ష్మి, తోట పద్మావతి, కరజాడ వెంకట నాగ శశికళ, పల్లా అప్పలకొండ సభ్యులు ఉన్నారన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల జాబితాను సమాచార నిమిత్తం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనదన్నారు.ఈ నెల 31వ తేదీ ఉదయం 11 గంట లకు నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలతో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు 7వ తేదీన స్థాయి సంఘంఎన్నికలు నిర్వహించడం, అదేరోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందన్నారు.

# నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకుంటాం

**రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి**



**వి.ఆర్.పురం,జూలై 30, ప్రభాతవార్త:** పోలవరం ప్రాజక్ట్ ముంపు ప్రాంత వాసులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని,ఈ విషయంలో ఎవరు ఆందోళ చెందనవసరం లేదని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరేషాదేవి విజయభాస్కర్ స్పష్టం చేశారు. మంగళవారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే రేఖపల్లిలోని పునరావాస కేంద్రాలకు వెళ్లి వరద బాధితులను పరామర్శించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాయానికి చేరుకుని అధికారులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే వెంట జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, వైఎస్ ఎంపిపి వడ్డాణపు భాగ్యలక్ష్మి, ఎంపిడిఒ ఫణీంద్ర, ఎటపాక సిఐ రామా రావు, ఎస్ఐ కె.నాగరాజు, టిడిపి నాయకులు ఆచంట శ్రీనివాస్ రావు, బురకా కన్నారావు, బొర్రా నరేష్, బొర్రా నరసింహారావు, బీరకా సూర్యప్రకాష్ రావు, గొంది చంద్రయ్య, ముత్యాల చంద్రశేఖర్ రావు, ముత్యాల రమేష్, ముత్యాల శంకర్ రావు,రేవు సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## మాట తప్పని కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే కళా



చీపురుపల్లి, జూలై 30 ప్రభాతవార్త :

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ మాట తప్పని కూటమి ప్రభు త్వంగా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. మంగళ వారం చీపురుపల్లి జివిఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా దశలవారీగా అమలు చేస్తూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో విద్యార్థులు చదువుకోవడానికి అవసరమైన పుస్తకాలు పూర్తిస్థాయిలో అందజేయలేదన్నారు. ప్రస్తుత ఎన్డీఏ కూటమిలో ప్రతి పేద విద్యార్థి చదువుకోవడానికి అవసరమైన వసతులను ప్రభుత్వం కల్పిస్తుంద న్నారు. ప్రస్తుతం నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు వచ్చాయని వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వినోద్బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దెబాబూరావు, చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ పార్టీ మాజీ ఇన్‌చార్జి కె.త్రిమూర్తులరాజు మండడల శాఖ అధ్యక్షుడ రౌతుకామునాయుడు, గవిడి నాగరాజు, టీడీపీ అధ్యక్షుడు మల్లు రమణ, తెలుగుదేశ పార్టీ గొల్లల ములగ పంచాయతీ ప్రెసిడెంట్ గడి సన్యాసినాయుడు, దన్నాన రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం : మాజీ డిప్యూటీ సీఎం

సాలూరు, జూలై 30 ప్రభాతవార్త :



ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలు ఇస్తామని చెప్పి ఇది అమలు చేయాలంటే భయమేస్తుందని చెప్పడం విడ్డూరంగా ఉందని అలాగే అంబేడ్కర్ రాజ్యాం గం తూట్లు పొడిచి రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం ఉదయం ఆయన నివాసం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం హామీలు ఇవ్వడమే కానీ ఇంతవరకు ఇచ్చింది లేదని విమర్శించారు. రెడ్‌బుక్ పరిపాలన వదిలేసి ప్రజలకు మంచి చేసే పథకాలను అమలు చేయాలని ఈ సందర్భంగా రాజన్నదొర కోరారు. వైసిపి టౌన ప్రెసిడెంట్ అప్పలనాయుడు, గిరి రఘు, గోవింద, ఈశ్వరరావు, హరి బాలాజీ పాల్గొన్నారు.

## పెద అంకలాం కాలువ భూములకు నీటికి మోక్షం



బలిజిపేట, జూలై 30 ప్రభాతవార్త :

మండలంలోని పెదంకలాం కాలువ సుమారు 25 కిలోమీటర్లు ఉండగా నేటికి నీరు అందని దుస్థితి కాలువను ఆనుకుని 8300 ఎకరాల నీరు అందాల్సి ఉండగా బలిజిపేట మంలానికి 5300 ఎకరాలు వంగర మండలానికి మూడు వేల ఎకరాలు కాలువ ద్వారా నీరు అందించడం జరుగుతుందని నేటికీ రబీ సీజన్ పూర్తి కావస్తున్నప్పటికీ నీరు విడిచి పెట్టని దుస్థితి నెలకొంటుందన్న రైతులు కష్టాలు ఆవేదనలు ఈ నెల 19 తేదీన పార్వఈపురం ఎమ్మెల్యే విజయ్‌చంద్ర ఆర్భాటంగా చేతుల మీదుగా కాలువ నీటిని విడిచి పెట్టగా నేటికి కూడా రోజులు గడస్తున్నప్పటికీ దిగువకి ఒక చుక్క నీరు విడుదల కాలేదు. పాలకులు మారిన పరిస్థితి అంతే అని ఆవేదన చెందుతున్న రైతున్నలు కాలువను ఆదారం చేసుకుని చాలా మంది రైతులు వారినాట్లు ఇప్పటికీ వేయలేదు. విజయచంద్ర నేనున్నానంటూ హామీ ఇచ్చినప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉండటం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు, పాలకులు దృష్టి సారించి నీరు పూర్తిస్థాయిలో విడుదల చేయాలని రైతులు వ్యక్తం చేస్తున్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి

### - టీడీపీ రాష్ట్రకార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ

రామభద్రపురం, జూలై 30 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర కార్యవర్గం కార్యదర్శి చింతల రామ కృష్ణ అన్నారు. మంగళవారం టీడీపీ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ విభజన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృది, సౌబాభ్యం, సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమన్నారు. ఎమ్మెల్యే బేబి నాయన ఇక్కడ సమస్యలన్నీ ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, కార్యదర్శి చింతల చినమ్మతల్లి, తెలుగు యువత పాల్గొన్నారు.



## నేడు సాగర్ నీరు విడుదల

మక్కువ, జూలై 30 ప్రభాతవార్త :

వెంగళరాయసాగర్ నీటిని రాష్ట్ర గిరిజనశాఖ స్త్రీశిశు శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దిగువ మండలాలైన బొబ్బిలి, సీతానగరం, మక్కువ మండలాలకు నేడు మధ్యాహ్నం రెండు గంటలకు సాగునీరు విడుదల చేయాలన్నారు. వెంగళరాయ సాగర్ నీరు విడుదల కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, పార్వతీపురం ఎమ్మెల్యే బోనె విజయ్‌చంద్ర, జల వనరుల శాఖ అధికారులు, మండలపార్టీ అధ్యక్షుడు గుల్ల వేణుగోపాల్ నాయుడు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

### - సెంచూరియన్ విసి ప్రొఫెసర్ మహంతి

నెల్లిమర్ల, జూలై 30 ప్రభాతవార్త :



విద్యార్థులు మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభిం చిన 'తల్లి పేరు మీద ఒక మొక్క' కార్యక్రమాన్ని మంగళవారం ఇక్కడ చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ తన తల్లి అన్నపూర్ణ మహంతి పేరు మీద ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వారి తల్లి పేర్ల మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్‌ఎస్ వర్మ, డాక్టర్ సన్ని డయోల్, డీన్ డాక్టర్ పుష్పలత, డాక్టర్ సతీష్, శ్రావణి, శ్యామల అలన పాల్గొన్నారు.



## కొటికిపెంటలో ఫాగింగ్

పాచిపెంట, జూలై 30 ప్రభాతవార్త :

మండంలోని కొటికిపెంట పంచాయతీ, కోటికి పెంట గ్రామంలో దోమలు నివారించేందుకు ఫాగింగ్ ద్వారా దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్య క్రమం సర్పంచ్ ఇ.అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పు రావడంతో గ్రామంలో దోమలు విలయతాండవం చేస్తున్నాయని వాటి నివారించేందుకు ఫాగింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసర ప్రాంతాలతో పాటు తమ ఇళ్లలో పరిశుభ్రంగా ఉంచుకుని చెత్తచెదారాన్ని దూరంగా పారవేయాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పారిశుద్ధ్యంపై విద్యార్థులకు అవగాహన

సాలూరు, జూలై 30 ప్రభాతవార్త :



సాలూరు పట్టణ మున్సిపల్ కమిషనర్ పి.పి.వాణి దాదాపు 15 రోజులు శెలవు అనంతరం పారిశుద్ధ్య పక్షోత్సవాల సందర్భంగా 25వార్డు పి.ఎస్.బొడ్డవలసలో వర్షకాలంఓల జబ్బులు బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్, ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో మంత్రి సంధ్యారాణి తీవ్ర అసహనానికి లోనై చర్యలు తీవ్రంగా ఉంటాయని చెప్పడంతో కొంతవరకు వారిలో మార్పు కనబడుతుంది. మంగళవారం ఉదయం కమిషనర్ నిర్వహించిన కార్యక్రమంలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరిగింది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పకీర్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్య నియంత్రణకు సమగ్ర ప్రణాళిక



విజయనగరం, జూలై 30, ప్రభాతవార్త ప్రతినిధి :

విజయనగరంలో వాయుకాలుష్య నియం త్రణకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర బి.ఆర్. అంబేడ్కర్ ఆదేశించారు. నేషనల్ క్లిన్ ఎయిర్ కార్యక్రమంపై కలెక్టర్ తన చాంబర్‌లో మంగళవారం సమీక్షా సమా వేశాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రంలో వాయుకాలుష్యం ఎక్కువ ఉందని, దానిని తగ్గించేందుకు వివిధ శాఖల సమన్వయంతో పటిష్టమైన ప్రణాళికను రూపొందించాలని సూచించారు. నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమంపై పొల్యూషన్ ఇంజనీర్ సరిత వివరించారు. దేశంలో వాయు కాలుష్య నియంత్రనకు కేంద్ర ప్రబుత్వం 2021లో ఈ కార్యక్రమాన్ని రూపొదించిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాయుకాలుష్య నియంత్రణకు సుమారు రూ.2.66 కోట్ల అంచనా వ్యయంతో వార్షిక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. గాలిలో దుమ్ము ధూళి కనాల నియంత్రణకు వచ్చే మూడు నెలల్లో పట్టణంలోని 70 కిలోమీటర్ల పొడువు ఉన్న ప్రదాన రోడ్లకు ఇరువైపులా, సుమారు 30 వేల మొక్కలను నాటేందుకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యానాయుడు, వ్యవసాయశాఖ జెడి వి.టి.రామారావు, ఉద్యానశాఖ డిడి జమదగ్ని, పరిశ్రమలశాఖ డిడి నాగేశ్వరరావు, డెప్యూటీ ట్రాన్స్‌పర్ట కమిషనర్ మణికుమార్, మున్సిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు ఆనంద్‌కుమార్ వితరణ

నెల్లిమర్ల, జూలై 30 ప్రభాతవార్త :



మండలంలోని ఒమ్మి గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లు దెబ్బతిన్న రెండు కుటుంబాల వారికి టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ నిత్యావసర వస్తువులతో పాటు బట్టలు వితరణగా అందిం చారు. మంగళవారం ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆనంద్‌కుమార్‌తో పాటు టిడిపి ,జనసేన పార్టీ నాయకులు పాల్గొని బాధితులకు బియ్యం,పప్పులు తదితర నిత్యావసర వస్తువులతో పాటు చీరలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆనంద్‌కుమార్‌తో పాటు టిడిపి నాయకులు దన్నాన రామ్మూర్తి, రెడ్డి నారాయణరావు, రెడ్డి సత్యం, జనసేన నాయకుడు అంబళ్ల అప్పలనాయుడు, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ బాడ్మంటన్ అకాడమీ క్రీడాకారుల విజయ దుందుబి



శృంగవరపుకోట, జూలై 30 ప్రభాతవార్త :

ఎస్‌కోట పట్టణంలోని ప్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ప్రెండ్స్ బ్యాడ్మంటన్ అకామడీలో శిక్షణ పొందుతున్న పంపాన మౌనిక, బి.హారకి, ఎం.నిషాద్‌పాతిమా, ఎం.జాన్సన్, ఎం.ఖలీలుల్లాలు విజయనగరం డిఎస్‌ఎ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 21 తేదీ జరిగిన జిల్లాస్థాయి బ్యాడ్మంటన్ చాంపియన్‌సిప్స్, సెలక్షన్ పోటీలలో విజయ దుందుబి మోగించారని అకాడమీ చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు. వీరిని మంగళవారం ఉదయం బొద్దరవలో జిల్లా బ్యాడ్మంటన్ అసోసియేషణ చైర్మన్ ఇందుకూరి రఘురాజు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలన్నారు. త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయి బ్యాడ్మంటన్ పోటీల్లో విజయనగరం జల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు తెలిపారు. వీరిని ఎస్.కోట ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమికి చెందిన డాక్టర ఎస్.వి సత్యశేఖర్, అట్లూరి శ్రీ వెంకటరావు, అనల రమేష్, అనల మోహనలు అభినందించారు.

## సంపావతి నదిపై బ్రిడ్జి నిర్మించాలని మంత్రికి వినతి

మెంటాడ, జూలై 30 ప్రభాతవార్త :



మండలంలోని జగన్నాథపురం పంచాయతీలో ఆర్అండ్‌బి రోడ్డు నుంచి జగన్నాథపురానికి వెళ్ళాల్సిన రహదారిని మొత్తం చంపావతి నదిపై బ్రిడ్డి నిర్మాణం కోసం టిడిపి జన సైనికులు వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరా నుంచి మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర అదిగో బ్రిడ్డి వేస్తాం ఇదిగో బ్రిడ్డి చేస్తాం 20 సంవత్సరాల నుంచి కాలయాపన చేసుకోవచ్చర న్నారు. దానికి గిరిజన శిసుసంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి సానుకూలంగా స్పందించారు.

## షాపింగ్ మహల్ నిర్మాణంపై సర్వత్ర ఆందోళన!

బొబ్బిలి, జూలై30, ప్రభాతవార్త :

స్థానిక రామాటాకీస్ సెంటర్‌లో నిర్మిస్తున్న షాఫింగ్ మహాల్ టౌన్ ప్లానింగ్ ఇచ్చే నిబందనలకు విరుద్దంగా జరుగుతుందని పలు ఆరోపనులు వినిపిస్తున్నాయి. పట్టణ నడిబొడ్డున నిర్మిస్తున్న షాఫింగ్ మహాల్‌పై స్థానికులు మున్సిపల్ పిర్యాదులు చేస్తామంటున్నారు. షాఫింగ్ మహాలు నిర్మిస్తే, వెహికల్ ఫార్కింగ్ స్థలం.సెట్‌బ్యాచ్, ఖాలీస్థలం లేదని తదితర నిబందలను లేనట్లు స్థానికులు ఆరోపిస్తూన్నారు. వీటిపై ఫిర్యాదులు చేస్తామన్నట్లు ఆరోపనులు వినిపిస్తున్నాయి. మహాల్‌కు హైటెక్షన్ విద్యుత్ సౌకర్యం కలిగించాలని విద్యుత్ శాఖకు షాఫింగ్ హహల్‌దారుడు ధరఖాస్తు చేసుకొగా స్థానికులు నగరం నడిబొడ్డున హైటెక్షన్ విద్యుత్‌వైర్లువస్తే రేడియేషన్, విద్యుత్ షార్టుసర్యూట్‌జరిగే ప్రమాదం ఉందని విద్యుత్‌శాఖ ఉన్నతాదికార్లుకు ఫిర్యాదు చేయగా విద్యుత్ శాఖ ఏఇ సాంబశివ రావు వివరణకోరగా దానికి సెంట్రల్‌ఆఫీసు నుండి అనుమతులు వచ్చాయని దీనిని నిలుపుదల చేయడానకి మాకు ఏవిదమైన అనుమతులు రాలేదన్నారు. సెంట్రల్‌ఆఫీసు నిబందనులు బట్టిపనులు నిపుదల చేస్తామన్నారు. ఈషాపింగ్ విషయమై మున్సిపల్ కమీషనర్‌ను వివరణ అడగగా షాపింగ్‌నిర్మాణం రూల్స్‌విరుద్దంగా జరుగుతుందని ఏవిదమైన ఫిర్యాదులు అందలేదన్నారు. అందితే దానిపై చర్యలుతీసుకొంటామని మున్సిపల్ కమీషనర్ రామలక్ష్మి తెలియజేసారు.

## వేప గింజల కషాయం ఎంతో దోహదం



పాచిపెంట, జూలై 30 ప్రభాతవార్త :

గుడ్డు దశలోనే పురుగులు నివారంచడానికి వేప గింజల కషాయం ఎంతగానో దోహదపడతాయని జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్ అన్నారు. మండలంలో మంగళవారం కర్రివలస పంచాయతీ అమ్మవలస గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పర్యావరణానికి హాని జరగకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితం పొందే విధంగా ఆలోచనలు చేయాలన్నారు. అమ్మవలస గ్రామంలో మాటరైతులకు వేప గింజల కషాయం తయారీ, వినియోగంపై శిక్షణకార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఐదుశాతం వేప గింజల కషాయం గుడ్లు దశ నుంచే పురుగుల నివారిస్తుందని నేరుగా రసానాలకు సోకుండా ముందుగా వేప గింజల కషాయాన్ని తారు చేసుకుని పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాలూరు సహయ వ్యవసా సంచాలకులు మధుసూదనరావు, సాలూరు ఏవో అనురాధ, గ్రామ వ్యవసాయ సహయకులు రైతులు పాల్గొన్నారు.

## మిసెస్ ఇండియా రన్నరప్‌గా రమా చౌదరి

గరివిడి, జూలై 30 ప్రభాతవార్త :



గరివిడికి చెందిన వెలిచెటి రమాచౌదరి మిసెస్ ఇండియా పోటీల్లో రన్నరప్‌గా నిలిచారు. ఈ నెల 27న మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో పెమాసంస్థ నిర్వహిం చిన అందాల పోటీల్లో రామచౌదరి ద్వితీయ స్థానంలో నిలిచి సౌందర్య పతి బహుమతి అందుకున్నారు. పెమా సంస్థ అధ్యక్షుడు సర్వేతం కుమార్ ద్వారా ద్వితీయ ఉత్తమ అందగెత్తె బహుమతి స్వీకరించారు. గరివిడికి చెందిన రమా మిసస్ ఇండియా రన్నరప్‌గా నిలవడం పట్ల పలువురు అభినందించారు.

## పారాది హైస్కూల్‌లో షాఫ్ట్‌బాల్ ఎంపికలు



బొబ్బిలి, జూలై 30, ప్రభాతవార్త :

మండలంలో పారాది ఉన్నత పాఠశాలో జూనియర్ షాఫ్ట్‌బాల్ టీమ్‌లను ఎంపికలు నిర్వ హించామని పిడీలు సత్యనారాయణ, నల్ల వెంకట నాయుడులు తెలియజేసారు. ఎంపికైన జట్లు ఆగసు ట నెల 17, 18, 19న శ్రీకాకుళం రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలకు వెళ్ళుచున్నారని అన్నారు. విద్యార్దులకు పాఠవాల ప్రధానోపాద్యాయుడు అబినందంచారు. ఈ కార్యక్రమంలో స్వపన్న, నగరేస్, కిశోర్‌లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

## పేదలందరికీ ఇళ్లు : కిమిడి నాగార్జున

విజయనగరం, జులై 30 ప్రభాతవార్త ప్రతినిధి :



కూటమి ప్రభుత్వం త్వరలోనే అర్హులైన పేదలందరికీ ఇళ్ళు, స్థలాలు ఇవ్వబోతోందని టీడీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు చెప్పారు. మంగళ వారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే చంద్రబాబు తన అనుభవాన్నంతా రంగరించి ప్రజా రంజక పాలన అందిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం అహరహం శ్రమిస్తున్న కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలోనే పేదలకు ఇళ్ళు, స్థలాలు ఇవ్వబోతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండున్నర లక్షలు ఇవ్వనుండగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా లక్షన్నర ఇవ్వబోతోందని చెప్పారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు చెప్పున కేటాయించబోతున్నారని వివరించారు. జగన్‌కి పరిపాలన చేతగాక రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలనూ అస్తవ్యస్తం చేశారని విమర్శిస్తూ గత ప్రభుత్వం హయాంలో పూర్తి కాని ఇళ్ళ నిర్మాణాన్ని కూడా పూర్తి చేస్తామని తెలిపారు. పార్టీ నాయకులు బొద్దల నరసింగావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్ కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## ఉన్నతాధికారులతో బేబీనాయన భేటీ





విజయనగరం, జులై 30 ప్రభాతవార్త ప్రతినిధి

బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన మంగళవారం విజయన గరంలో జిల్లా ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ముందుగా ఆయన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌ను కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ఏడుగురు అరెస్టు

### - జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్



విజయనగరం, జులై 30 ప్రభాతవార్త ప్రతినిధి :

రాజాం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వారితో పాటు వినియోగిస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చెప్పారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాజాం పట్టణంలో జులై 29వ తేదీన ముగ్గురు వ్యక్తులు ఒడిశా రాష్ట్రం లోని కోరాపుట్‌లో గంజాయిని కొనుగోలు చేసి రాజాం నుంచి చిలకపాలెం వైపు అక్రమంగా రవాణా చేస్తూ అంతకాపల్లి వద్ద పోలీసులకు పట్టుబడ్డారని ఎస్పీ జిందాల్ తెలిపారు. వీరి నుంచి రెండు లక్షల రూపాయల విలువ చేసే 10.825 కిలోల గంజాయితో పాటు ఒక పల్సర్ బైక్‌ను, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. విచారణలో సదరు వ్యక్తులు వెల్లడించిన వివరాల మేరకు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నామని ఎస్పీ జిందాల్ వివరించారు. గంజాయి రవాణాకి వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ గంజాయి రవాణాపై ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేశామని, పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని ఆయన చెప్పారు. చీపురుపల్లి డీఎస్పీ చక్రవర్తి, రాజాం ఇనస్పెక్టర్ డి.మోహన్‌రావు, రాజాం ఎస్ఐ రవి కిరణ్ కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

## మహా ధర్నాకు సంఘీభావం తెలిపిన అదితి



విజయనగరం, జులై 30 ప్రభాతవార్త ప్రతినిధి

జొన్నాడ వద్ద ఏర్పాటు చేసిన టోల్ గేట్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ధర్నాకు విజయ నగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీలు రఘు వర్మ, సురేష్ బాబు, టీడీపీ నాయకుడు కంది చంద్రశేఖర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి : ఎస్ఐ

మెంటాడ, జూలై 30 ప్రభాతవార్త :



మండలంలోని ఆంధ్ర పోలీస్‌స్టేషన్ ఆవరణలో మహిళా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న నేరాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆంధ్ర ఎస్.ఐ బోడ్డు దేవి ఆదేశిం చారు. గంజాయి విక్రయించిన సేవించిన అలాగే ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న సమాచారం తమకు తెలియజేయాలని ఆమె తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.



## డీఈఓ ఆకస్మిక తనిఖీ

మక్కువ, జూలై 30 ప్రభాతవార్త :

మండలంలో కాశీపట్నం కస్తూరిభా పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారిణి జి.పగడాలమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నభోజన పథకాన్ని ఆమె పరిశీలించి భోజనం మెనూ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుతున్న బాలికలు పదోతరగతి ఇంటర్మీడియట్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పాఠశాల సిబ్బందితో అందరూ తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆమె తెలిపారు.

## కొత్తపేటలో పర్యటించిన డిపిఓ శ్రీదర్ రాజా

నెల్లిమర్ల, జూలై 30 ప్రభాతవార్త :



మండలంలోని కొత్తపేట గ్రామంలో ఒడిఎఫ్ సర్వేను జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రాజా మంగళవారం పరిశీలించారు. గ్రామంలో సర్వే ప్రగతిని పంచాయితీ కార్యదర్శి మరడాన ధరణీశ్వరిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో సర్వే తీరును శ్రీధర్ రాజా ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.రామారావు,ఇఓపిఆర్‌డి కె.సింహాద్రి, వెల్ఫేర్ సెక్రటరీ జగదీష్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయి కిరణ్, సర్వేయర్ రవితేజ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి 50 వేలు విరాళం

చీపురుపల్లి, జూలై 30 ప్రభాతవార్త :

నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయ నిర్మాణానికి చీపురుపల్లి లావేరు రోడ్డు నివాసి కొత్త సరేష్ కుటుంబ సభ్యులు యాభై వేలు రూపాయలు విరాళంగా ప్రకటించారు. శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, ట్రస్టు సభ్యులకు మంగళవారం ఉదయం యాభై వేలు నగదును అయ్యప్ప స్వామి భక్తుడు కొత్త సరేష్ అందజేశారు.

CHANGE OF NAME
I, BARATAM KOTESWARA RAO S/o Mutyalu Baratam R/at D.N.o:4-245/2, beside srinivasa theater opposite : G.J. College Rajam Village & Mandalam Vizianagaram District, AP State, Pin -532127 have changed my name from BARATAM KOTEESWARA RAO (Old name) to BARATAM KOTESWARA RAO (new name) shall hence forth be known as BARATAM KOTESWARA RAO for all practical purposes.

## శ్రీ పాలపోలమ్మ తల్లికి ఎమ్మెల్యే కూన పూజలు



**ఆముదాలవలస, జులాఐ 30 ప్రభాతవార్త :**

ఆముదాలవలస పట్టణంలో వెలసి యున్న శ్రీపాలపోలమ్మ తల్లి అమ్మవారకి ఎమ్మెల్యే కూన రవికుమార్ దంపతులు మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం సంద ర్భంగా అమ్మవారికి ఘటాలతో ముత్రాటలు సమర్పించి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. నియోజకవర్గంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని అమర్నాధ్ పాల్గొన్నారు.

## టెన్త్ టాపర్‌కి 'మనబడి' జన్మానం



**సంతబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదవ తరగతి ఫలితాలలో ద్వితీయ స్థానంలో నిలిచిన సాదు దేవికి మనబడి అసోసియేషన్ మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. వల్లేవలస మనబడి అసోసి యేషన్ స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో దుశ్శాలువతో సత్కరించి నగదు బహు మతిని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు జలుమూరు చిన్నవాడు, డి.అర్జునుడు, ప్రధానోపాధ్యాయులు బరాటం కామరాజు, మనబడి అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరబాబు మాస్టారు, గేదెల శివారెరడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పంపిణీ వ్యవస్థపై ప్రజాభిప్రాయ సేకరణ



**కంచిలి, జూలై 30 ప్రభాతవార్త :**

ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రస్తుతం ఉన్న విధానంలో రేషన్ డిపోలు, ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీ, అంగన్వాడీ సరుకుల పంపిణీ, మధ్యాహ్న భోజనం పథకానికి సరుకుల పంపిణీ అనేవి ప్రస్తుతం ఉన్న విధానం ఎలా ఉందని మంగళవారం రేషన్‌కార్డుదారులకు, బలియాపుట్టుగ రేషన్ డిపో పరిధిలో, అంగన్వాడీ సిబ్బంది, మధ్యాహ్న భోజనం పథకం సిబ్బందికి సిఎస్‌డిటి పి.కూర్మారావు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ మేరకు కార్డుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, సీఎస్ పాల్గొన్నారు.

## వరిలో బాటలు తీయడం వల్ల ప్రయోజనాలు కలుగుతాయి



**సంతకవిటి, జూలై 30 ప్రభాతవార్త :**

మండలంలో గరికపాడు పంచాయతీ పరిధిలో గల పొలాల్లో వీఏఓ ప్రియాంక పంట పొలాల్లోకి వెళ్లి వరి నాట్లు వేసే పద్ధతి గురించి వరి ఆకు తీసేటప్పుడు వాటి చివరలను కట్ చేసి ఉడవమని చెప్పడం జరిగింది. వారి నాటు నాటిన పది పదిహేను రోజులోపు బాటలు తీయడం మంచిది. ఇంతకంటే ముందుగా బాటలు తీస్తే మొక్కలు లేచిపోవడం జరుగుతుందని వివరించారు. పది పదిహేను రోజుల తర్వాత మొక్కలు గట్టిగా ఉండి తెగిపోయే అవకాశం ఉంది. మడిలో నీటి మట్టం 3-5 సెంటీమీటర్లు ఉన్నప్పుడే బాటలు తీయాలి. ముఖ్యంగా బాటలను మడికి గాలివాటంలా తీయాలి. దీనివల్ల మడిలో గాలి ఎక్కువ ప్రవేశిస్తుంది. మంచి గాలి,వాతావరణానికి వరి చేలో బాటలు తీయడం వల్ల ఎక్కువ గాలి, వరి పైరులోకి ప్రవేశించి దుబ్బులకు అధిక ఆక్సిజన్ అందిస్తుంది. దీని వల్ల మొక్కలలో కిరణజన్య సంయోగక్రియ బాగా జరిగి మొక్కలు పచ్చదనంతో నిండి అధిక దిగుబడులిచ్చే అవకాశాలున్నాయి. వరి ఎక్కువగా దుబ్బు కట్టడానికి అవకాశముందని చెప్పారు.

## అణువిద్యుత్ కేంద్రం బాధితుల సమస్యలను పరిష్కరించాలి



**- ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్**

**రణస్థలం, జూలై 30 ప్రభాతవార్త :**

కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం బాధితుల సమస్యలను త్వరితగతేనా పరిష్కరించాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సంబంధిత అధికారి ప్రసాద్‌కు సూచించారు. మంగళవారం అణువిద్యుత్ కేంద్రం అధికారులు, కొవ్వాడ గ్రామ నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అణువిద్యుత్ కేంద్రం బాధితులకు పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు.

## పని చేసే చోట లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు



**ఇచ్ఛాపురం, జూలై 30 ప్రభాతవార్త :**

మహిళ ఉద్యోగినిలు పట్ల పని చేసే చోట లైంగిక వేధింపులకు గురి చేస్తే కఠినంగా శిక్షింపబడతారని సిఐ ఇమ్మాన్యుయెల్ రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీ సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ కమిటీలో అధ్యక్షులు స్వయంశక్తి సంఘ సభ్యులు, మహిళా ఉద్యోగి, చట్టంపై అవగాహన ఉన్న వ్యక్తులు సభ్యులుగా ఉంటారని చెప్పారు. నిరంభ్యతరంగా ఫిర్యాదు చేస్తే వాటిని నిరోధించి మహిళలకు రక్షణ కల్పిస్తామని చెప్పారు. 2013లో మహిళ హక్కుల పరిరక్షణ చట్టంలో భాగంగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగరాణి, ఎంఈఓ అప్పారావు, న్యాయవాది నాగరాజుపాత్రో పాల్గొన్నారు.

## వ్యాధి నివారణ కోసం పశువులకు టీకాలు తప్పనిసరి




**పశువైద్యాధికారి కిరణ్‌కుమార్**

**కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

వర్షాకాలంలో పశువులకు సోకే ముద్దచర్మ, లంపీ వ్యాధి పశువులకు సోకకుండా వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మండలంలో విశ్వనాధపురం, బలరాంపురం పొడుగుపాడు, రామచంద్రాపురం, పులిబంద, రామేశ్వరం, చిన్నసాన గ్రామాల్లో 648 పశువులకు ఉచితంగా వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టీకాలు నాలుగు మాసాలు వయస్సు పైబడిన దూడలు నుంచి అన్ని వయస్సుల వాటికి వేసుకోవచ్చుని, అలాగే చూడితో ఉన్న పశువులకు కూడా వేసుకోవచ్చున్నారు. ఈ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని, ఇవి వేయడం వలన పశువులలో వచ్చే ముద్దచర్మ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చునన్నారు. ఈ టీకాలతో పాటు నట్టల నివారణ మందులు కూడా క్రమ పద్ధతిలో వేయడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి ఈ వ్యాధి బారిన పడకుండా కాపాడ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తిలారు పశువైద్యాధికారి ప్రజ్ఞ చైతన్య, పశు సహాయక సిబ్బంది సిహెచ్.బాలమ్మ, కె.మహేష్, కె.ధర్మారావు, గ్రామపెద్దలు, పాడిరైతులు పాల్గొన్నారు.

## ఆదివాసీ రైతులకు అల్లం విత్తనాలు పంపిణీ



**మెళియాపుట్టి, జూలై 30 ప్రభాతవార్త :**

మెళియాపుట్టి మండలంలో కేరాసింగి పంచాయతీ పరిధిలో గల గొడ్డ, నేలబొంతు, కీరాసింగ్ మరియు గొట్టిపల్లి పంచాయతీ పరిధిలో వీరన్నపేట, గొట్టిపల్లి, అలాగే ఇల్లయ్యపురం పంచాయతీలో చిన్న సున్నాపురం మొత్తం ఆరు గిరిజన గ్రామాల్లో 55 మంది ఆదివాసీ రైతులకు కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లం విత్తనాలు ఒక్కో రైతుకు 10 కేజీల చొప్పున పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఆదివాసీ రైతుల జీవనోపాదులు మెరుగుపడి ఆదాయంవచ్చే మార్గాలను అన్వేషించాలని, అలాగే అంతర పంటలు ద్వారా అదనపు ఆదాయం వచ్చేటట్లు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని కార్యకర్తలు జి.జగన్నాధం, నాగరాజు తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి శరత్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి ప్రకాశరాజు, కేరాసింగి సర్పంచ్ పి.ఆదిలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో వెలుగు అసోసియేషన్ వారు ఇచ్చిన అల్లం కొండ వాలు మట్టి చిన్న చిన్న బోధులుగా ఎత్తి అందులో విత్తనం నాటినట్లయితే మట్టి ఉలకన వలన ఏపుగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు డి.శరత్‌కుమార్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వెలుగు అసోసియేషన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా అరికట్టేందుకు ముందుకు రావాలి

**- న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు**



**కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

దేశంలో ఎన్నో చట్టాలున్నా మావన అక్రమ రవాణా జరుగుతూనే ఉందని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని స్థానిక మండల న్యాయ వాదుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాళి జూనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాలలో ఎక్కువగా మహిళలు, చిన్నపిల్లలు ఉంటున్నారని, అక్రమ రవాణా చేసేవారు ఎక్కువగా వలసలకు వెళ్లే తల్లిదండ్రుల పిల్లలకు, వితంతువలు, విడాకులు పొందినవారని, మానసిక వైకల్యం ఉన్న వారిని, ప్రేమలో విఫలమైనవారిని, ఇంటి నుంచి బయటకు వచ్చిన వారిని టార్గెట్ చేసి డబ్బు కోసం వ్యభిచార గృహాలకు, విదేశాలకు అమ్ముతుంటారని ఆయన పేర్కొన్నారు. దీనిని నివారించేందుకు పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పని చేస్తే మనుషుల అక్రమ రవాణాను అరికట్టవచ్చునన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో అపరిచితులకు నమ్మకుండా ఉండుట, ప్రలోభాలకు గురి కాకుండా ఉండుట ద్వారా అక్రమ రవాణాను కొంత వరకు అరికట్టవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ టి.సంతోషి, పోలీస్ కానిస్టేబుల్స్ ఎస్.వెంకటరావు, ఎర్రన్న, సివిక్స్ లెక్చరర్ ఎం.గోవిందరావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం



**కంచిలి, జూలై 30 ప్రభాతవార్త :**

రైతుల క్షేమం కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాదిన రామారావు అన్నారు. మంగళవారం కంచిలి మండలం మండపల్లి పంచాయతీలో ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వర్షాలు లేక ప్రజలందరూ నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రైతులు అప్పుల పాలయ్యారని అన్నారు. ఆంధ్రరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విస్తారంగా వర్షాలు పడి రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. అలాగే రైతులకు కావల్సిన అన్ని సౌకర్యాలు కూడా కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వెంకటరావు, దామోదర్, గోపి, కృష్ణారావు, హార్టికల్చర్ గంగరాజు పాల్గొన్నారు.

## శవరాంపురం, తోటాడ పాఠశాలల్లో సహపంక్తి భోజనాలు



**సంతబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి మండలంలోని శివరాంపురం, తోటాడ పాఠశాలలో శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మంగళ వారం సహపంక్తి భోజనాలు కార్యక్రమం జరిగింది. శివరాంపురంలో ఉపాధ్యాయురాలు చిగురుపల్లి శాంతికుమారి దాతగా వ్యహరించి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు చిన్నవాడు, అర్జునుడు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, పాఠశాల అభివృద్ధిలో గ్రామస్తులు భాగస్వామ్యం అవ్వాలని తెలియజేశారు. అనంతరం పాఠశాల స్థలదాతలు దున్న రాజారావు, రాములను కుటుంబసభ్యులను, విశ్రాంత ఉపాధ్యాయులు కూచెట్టి కాంతారావు దుశ్శాలువతో సన్మానం చేశారు. ఈ యర్నాగుల రామరాజు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ గ్రామపెద్దలు మరియు ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దరక వెంకటరమణకు డాక్టరేట్ అవార్డు ప్రదానం



**పాతపట్నం, జూలై 30 ప్రభాతవార్త :**

మెళియాపుట్టి మండలం సుందరాడ గ్రామానికి చెందిన డకర వెంకటరమణకు ఆదికవి నన్నయ యూనివర్శిటీ ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య వై.శ్రీనివాస రావు డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ కె.వి.ఎన్.డి వరప్రసాద్ సహ పర్యవేక్షకులు, డాక్టర్ మోగంటి సుధామయి పర్యవేక్షణలో పి.వి.సునీల్‌కుమార్ సాహిత్యం-సమాలోచన అనే అంశంపై వెంకటరమణ పరిశోధన చేశారని తెలిపారు. తెలుగుశాఖలో మొట్ట మొదటి డాక్టర్ డిగ్రీ పొందిన డకర వెంకటరమణకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సుధాకర్, సిడిసి డీన్ కె.రమేష్, తెలుగుశాఖ అధ్యాపకులు డాక్టర్ తలారి వాసు, డాక్టర్ టి.సత్యనారాయణ, డాక్టర్ బి.లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

## నా కూతురికి ప్రాణబిక్ష పెట్టరూ..!

**- దాతల సహాయార్థం ఓతల్లి వేడుకోలు**

**టెక్కలి, జూలై 30 ప్రభాతవార్త :**

అది పెద్ద కష్టం, కాదు కాదు అతి పెద్ద కష్టం, ఆ తల్లిదండ్రులను ఊపిరి తీసుకోనివ్వనంత కష్టం. ఎందుకంటే అంతా సవ్యంగా ఉంటేనే జీవితం. ఏదైనా తేడా వస్తే అది ఇంక మాటల్లో వర్ణించలేం. ఆ జీవితం నరకప్రాయమే. ఈ తల్లిదండ్రులకు పదేళ్ల పాప ఉంది. ఆ పాప పేరు హితైషి. ఈమెకు వెన్నెముక కండరాల క్షీణత టైప్ 1 అనే పిల్లను ప్రభావితంచేసే తీవ్రమైన జన్యుపరమైన పరిస్థితి ఉంది. జన్యువులోని సమస్య వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ జన్యువు కండరాలను నియంత్రించే నరాల కణాలైన మోటారు న్యూరాన్ల మనుగడకు అవసరమైన ప్రోటీన్‌ను తయారు చేయడంలో సహాయపడుతుంది. ఈ ప్రోటీన్ తగినంత లేకుండా, మోటారు న్యూరాన్లు చనిపోతాయి. దీంతో కండరాలు బలహీనమవుతాయి. వృధా అవుతాయి.

## హెచ్‌ఎన్ పేట, లింగూడులో ప్రత్యేక పారిశుద్ధ్యం



**సంతబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

మండలంలోని హనుమంతు నాయుడుపేట లింగూడు గ్రామ పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల పై గ్రామాల్లో పారిశుధ్య లోపంపై పలు వార్త కథనాలు వెలువడ్డాయి. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి అనిల్‌కుమార్ స్పందించి పెద్ద ఎత్తున పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టారు. సీతారాంపురం (టెంకపేట), పెద్దకేసునాయుడుపేట, కె.లింగూడు గ్రామాల్లో పారిశుధ్య కార్మికులతో వీధులను శుభ్రపర్చి మురికి కాలువల్లో చెత్తను తొలగించారు. అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ సందర్భంగా చెత్తను వీధులలో పారవేయవద్దని గ్రామస్తులకు కార్యదర్శి సూచించారు.

## కట్టాచార్యులపేటలో ఉచిత వైద్య శిబిరం

**ఆముదాలవలస, జూలై 30 ప్రభాతవార్త :**

మండలంలోని కట్టాచార్యులపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహస్తున్నట్లు సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు తెలిపారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జెమ్స్ ఆసుపత్రి వైద్యులు సహకారంతో అన్ని వ్యాధుల నివారణకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. నైపుణ్యం గల వైద్యులచే తనిఖీలు నిర్వహిస్తారని పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రామచంద్రరావు తెలిపారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు : వ్యవసాయాధికారి

**వీరఘట్టం, జూలై 30 ప్రభాతవార్త :**

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలంలోని రైతులకు అందుబాటులో అన్ని రకాల ఎరువులు ఉన్నాయని, ఈ విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందవల్సిన అవసరం లేదని అసలు ఎరువులు కొరత లేనే లేదని మండల వ్యవసాయశాఖ అధికారి జక్కు సౌజన్య మంగళవారం విలేకర్లకు తెలిపారు. మండలంలోని రైతు సేవా కేంద్రాలతో పాటు ప్రైవేటు డీలర్స్ వద్ద యూరియా 528.13 మెట్రిక్ టన్నుల డిఎపి, 157.25 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువు, అలాగే 97.85 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పి, 8.5 మెట్రిక్ టన్నుల పొటాష్‌లు రైతులకు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రైవేటు డీలర్స్ ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే తన దృష్టికి తీసుకు రావాలని అటువంటి వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

# శ్రీకాకుళం వార్త



## దోమలు చిన్నవే కానీ.. అవి కుడితే పెద్ద ప్రమాదం



**- ఏపీఎం పైడి కూర్మారావు**

**ఆముదాలవలస, జూలై 30 ప్రభాతవార్త :**

దోమలు చిన్నవే కానీ అవి కుడితే చాలా పెద్ద ప్రమాదం అని వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. మంగళవారం స్థానిక దూసి పంచాయతీలో మహిళా సంఘాలకు పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులు కేవలం ఆర్థిక అంశాలకు పరిమితం కాకుండా, మీ జీవనోపాదులను మెరుగు పర్చుకోవడంతో పాటు సామాజిక అంశాలపై శ్రద్ధ వహించాలని సూచించారు. మనం ఉండే ప్రదేశాల్లో మన ఇంటి పరిసరాలతో పాటు మన వీధులను, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. నివశించే ప్రదేశాలలో ఎక్కువగా నిల్వ నీరు ఉండిపోతే వాటి పైభాగంలో దోమలు గుడ్లు పెట్టి బాగా వృద్ధి చెందుతాయి. ఈ దోమలు చిన్నవే అయినా మనుషులకు కుట్టడం ద్వారా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర పెద్ద ప్రాణాంతక వ్యాధులకు గురి కావల్సి వస్తుందని అవగాహన కల్పించారు. ప్రతి మహిళ బాధ్యత వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవల్సిన బాధ్యత అందరిపైన ఉందని వివరించారు.

## జిల్లా కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, జూలై 30 ప్రభాతవార్త :**

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను పాతపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచచం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.175 నియోజకవర్గాల్లో వెనుకబడిన నియోజకవర్గం, వలసలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం పాతపట్నం నియోజకవర్గం. ఈ వలసలను అరికట్టే విధంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలపై ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా మాకు సహకరించి గిరిజన గ్రామాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని మా నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేశారు.

## బోరుభద్రలో ప్రత్యేక పారిశుద్ధ్యం



**సంతబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

మండలంలోని బోరుభద్ర గ్రామంలో మంగళ వారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పెద్దలు వజ్జ ప్రభాకరరావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు మురికి కాలువల్లో పూడికలు తొలగించి డంపింగ్‌యార్డుకు తరలించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అలాగే రహదారికి ఆనుకుని ఉన్న డంపింగ్‌యార్డులో చెత్తను జేసీబీ సహాయంతో తొలగించారు.

**వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో**

## రైతులకు అల్లం విత్తనాలు పంపిణీ



**పాతపట్నం, జూలై 30 ప్రభాతవార్త :**

పాతపట్నం మండలంలో శోభ పంచాయతీ పరిధిలో గల తొమ్మిది గిరిజన గ్రామాల్లో 55 మంది ఆదివాసీ రైతులకు కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్లం విత్తనాలు ఒక్కో రైతుకు పది కేజీలు చొప్పున పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఆదివాసి రైతుల జీవనోపాదులు మెరుగుపడి ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని, అలాగే అంతర పంటలు ద్వారా అదనపు ఆదాయం వచ్చేటట్లు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కార్యకర్తలు జి.జగన్నాధం, నాగరాజు మాట్లాడుతూ రైతు వాటా ధనం 325 రూపాయలు, కొత్తూరు వెలుగు అసోసియేషన్ సహాయం 1175 రూపాయలుగా తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారి ఎన్.మంగమ్మ, హార్టికల్చర్ ఎక్స్‌టెన్స్ మేడం సిహెచ్ షర్మిల, ఆర్ఎల్‌పురం సచివాలయం అగ్రికల్చరల్ అసిస్టెంట్ ఆర్.జరితా చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమం వెలుగు అసోసియేషన్ కార్యకర్తలు జి.జగన్, సీసీ, ఏసిఓ నాగరాజు, అలాగే మోబల్జర్ సవర కామేష్ నిర్వహించారు.



**శాకాంబరిదేవిగా**

## దర్శనమిచ్చిన నీలమణి దుర్గమ్మ

**పాతపట్నం, జూలై 30 ప్రభాతవార్త :**

పాతపట్నం అమ్మతల్లి శ్రీనీలమణి దుర్గమ్మ మంగళ వారం శాకాంబరిదుర్గమ్మగా భక్తులకు దర్శనం ఇచ్చారు. త్రినేత్ర దారిని, ఆదిపరాశక్తి ముగ్గురమ్మల మూలపుటమ్మ శ్రీనీలమణి దుర్గమ్మ భక్తులకు కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా ప్రసిద్ధి గాంచింది. అమ్మ దర్శనార్థమై పాతపట్నం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసారు.

## ఆశ నిరాశల నడుమ కదిలిన నాగళ్లు

**- మండలంలో ప్రారంభమైన ఖరీఫ్ వ్యవసాయ పనులు**

**- నాట్లు వేయడంలో నిమగ్నమైన రైతాంగం**

**- వరుణుడు కరుణిస్తేనే చేతికి పంటలు**



**కోటబొమ్మాళి, జూలై 30 ప్రభాతవార్త :**

రైతు గొప్ప ఆశాజీవి. పంటలు పండినా, పండకపోయినా వ్యవసాయాన్నే నమ్ము కుంటాడు. మేఘాలు దోబూచులాడినా, ప్రభుత్వాలు సమయానికి సహకరించక పోయినా, ఎవరేమనుకున్నా సడలని ఆత్మ స్థైర్యంతో పొలంలో రాజనాలు పండించడానికే ప్రయత్నిస్తాడు. ప్రపంచానికి పట్టెడన్నం పెట్టడానికి ఆరుగాలం శ్రమిస్తాడు. వాన కోసం ఎదరు చూసిన అన్నదాతలు నాలుగు చినుకులు రాలగానే వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వంశధార ఎడమకాలువ విడిచిపెట్టడం, చిన్న వర్షం పడటం ఒకేసారి కావడంతో ప్రస్తుతం రైతులు వరినాట్లులో మునిగిపోయారు. జిల్లాలో కోటబొమ్మాళి మండల రైతాంగం ప్రస్తుత వ్యవసాయంలో వెనుకడుగులో ఉంది. గత రెండు మూడేళ్లుగా సరైన వర్షాలు కురవకపోవడమే ప్రధాన కారణం. మండలంలో వ్యవసాయానికి అనుకూలంగా 8వేల హెక్టార్లు ఉండగా 6,900 హెక్టార్లలో వరిసాగు చేస్తున్నారు. మిగిలిన 1100 హెక్టార్లులో వేరుశనగ, కంది, మొక్కజొన్న, కూరగాయలు తదితర పంటలు సాగు చేస్తున్నారు. అయితే వ్యవసాయ పనులకు పెట్టుబడులు పెట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఖరీఫ్ ప్రారంభంలో రైతు భరోసా పథకం కింద భూమి ఉన్న ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వంతో కలిపి రూ.7,500లు ఖాతాలో జమ చేసింది. ప్రస్తుతం టీడీపీ కొత్త ప్రభుత్వం రావడం, రైతులకు సహాయం అందించే రైతుభరోసా పేరును అన్నదాత సుఖీభవగా మార్చడం జరిగింది తప్ప నేటి వరకు ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు పెట్టుబడులు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో దాదాపుగా 20వేలు మంది రైతులు, కూలీలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వీరంతా సాంప్రదాయబద్ధమైన పంటలు వరి, శేరుశనగ, కూరగాయల పంటలకు ప్రధానంగా సాగు చేస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటి వరకు సరైన వర్షం పడలేదు. చినుకు పడిందో లేదో వ్యవసాయ పనులు మొదులు పెట్టారు.




# భారత్‌కు మరో పతకం

## మనూ స్టన్నింగ్ షో

### మనూ-సరబ్‌జోత్ జోడీకి కాంస్యం

### ఒకే ఒలింపిక్స్‌లో 2 మెడల్స్‌తో రికార్డు

**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లోపతకాల వేటలో భాగంగా భారత్ ఖాతలో మరో కాంస్య పతకం జమ అయింది. పారిస్ ఒలిపిక్స్-2024లో ఇండియా రెండో మెడల్ కొట్టింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లో మంగళవారం జరిగిన ఆటలో భారత్‌కు కాంస్య పతకం లభించింది. షూటర్ మనూ భాకర్-సరబ్‌జోత్ సింగ్ జోడీ ఖాతాలో మెడల్ పడింది. మిక్స్‌డ్ టీమ్‌లో మనూతో పాటు, సరబ్‌జోత్ జోడీ దక్షిణ కొరియా జంటపై మేటి ఆటను ప్రదర్శించింది. మనూ జోడీ ఆరంభంలో తడబడ్డా, రెండో సిరీస్ నుండి అద్భుత ఆటను ప్రదర్శించారు. దాదాపు ప్రతీ రౌండ్‌లోనూ ఆధిపత్యాన్ని చాటారు వాస్తవానికి దక్షిణ కొరియా చాలా బలమైన ప్రత్యర్థి అయినా మనూ జోడీ ప్రతీ రౌండ్‌లోనూ కీలకైన పాయింట్లను సాధించారు. 16-10 పాయింట్లతో మనూ భాకర్ టీమ్ కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఇప్పటికే ఇదే ఒలింపిక్స్‌లో మహిళల సింగిల్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో 22 ఏళ్ల మనూ బాకర్ ఇప్పటికే ఒక కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

**ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన రికార్డు**

భారత్ షూటర్ మనూ భాకర్ స్వాతంత్ర్యయం తర్వాత ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన అథ్లెట్‌గా సరికొత్త రికార్డు సృష్టించింది. అయితే మను కన్నా ముందు సింగిల్ ఎడిషన్‌లోనే రెండు ఒలింపిక్స్ పతకాలు సాధించిన తొలి భారత్ అథ్లెట్ నార్మన్ ప్రిచార్డ్. ఆయన 1900 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఆ సమయంలో ఇండియాలో బ్రిటీష్ కొలోనియల్ రూల్ ఉండేది.

అప్పుడు ఆయన 200 మీటర్లు, 200 మీటర్ల హార్డిల్స్‌లో రెండు రజత పతకాలను ముద్దాడాడు. అయితే ఆయన సాధించిన మెడల్స్‌ను భారత్ ఖాతాలోనే లెక్కించారు. అలా ఆయన ఒకే ఎడిషనల్ రెండు ఒలింపిక్ మెడల్స్ సాధించిన తొలి భారత్ అథ్లెట్‌గా నిలిచారు. ఇక మహిళల విభాగంలో రెండు మెడల్స్‌ను యూకెకు చెందిన ఫిగల్ స్కేటర్ మాడ్జ్ సీయర్స్ రికార్డు కెక్కారు. ఒకే ఎడిషన్‌లో రెండు పతకాలు సాధించిన తొలి మహిళగా నిలిచింది. 1908లో జరిగిన లండన్ ఒలింపిక్స్‌లో ఈమె మహిళల ఫిగర్ స్కేటింగ్‌లోనూ బ్రాంజ్ మెడల్‌ను అందుకుంది.

# ఒలింపిక్స్‌లో అదరగొడుతున్న భారత్ అథ్లెట్లు

### హకీలో కొనసాగుతున్న విజయపరంపర
### బ్యాడ్మింటన్‌లో ఫైనల్స్‌కు చేరిన జోడీ
### టేబుల టెన్నిస్‌లోనూ దూసుకుపోతున్న మనిక
### రోవర్‌లో టోర్నీ నుండి వైదొలగిన బాల్‌రాజ్



**ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు మరిన్ని పతకాలు దక్కే ఛాన్స్ కనిపిస్తోంది. మంగళవారం జరిగిన షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో మను బాకర్, సరబ్‌జ్యోతి సింగ్ జట్టు కాంస్య పతాకంతో మువ్వన్నెల జెండాను రెపరెప లాడించగా, మరోవైపు భారత్ హాకీ టీమ్, బ్యాడ్మింటన్ మెన్స్ డబుల్స్, టేబుల్ టెన్నిస్‌లో భారత్ అథ్లెట్లు దూసుకుపోతున్నారు. అయితే ఇదే సమయంలో రోవింగ్‌లో బల్‌రాజ్ పన్వర్ గటి ప్రయత్నం చేసినా ఒలింపిక్స్ నుండి వైదొలగక తప్ప లేదు. ఇక పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ హాకీ టీమ్ అదరగొడుతోంది. న్యూజిలాండ్‌పై విజయంతో టోర్నీని ప్రారంభించిన భారత్ మంగళవారం ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. హర్మన ప్రీత్ సేన మ్యాచ్‌లో ఏరియల్స్‌ను అద్భుతంగా ఉపయోగించుకుంది. షార్ట్ పాసెస్‌పైనే ఎక్కువ ఆధారపడింది. వేగంగా పాస్‌లు చేస్తూ ప్రత్యర్థులను సులువగానే ట్రాప్ చేశారు. ఐర్లాండ్ కొన్నిసార్లు ఎదరు దాడి చేసినా, కానీ ఏదీ గోల్ సాధించేంత ప్రమాదకరంగా లేవు. 11వ నిముషంలో పెనాల్టీ స్టోక్ ద్వారా భారత్‌కు తొలి గోల్ వచ్చింది. అలాగే మరొకటి 19వ నిముషంలో పెనాల్టీ కార్నర్ నుండి వచ్చింది. ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లను బురిడీ కొట్టిస్తూ 2 గోల్స్ సాధించారు. తద్వారా 2-0 తేడాతో విజం సాధించి గ్రూప్-బి నుండి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. అంతకు ముందు భారత్ తమ తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై 3-2తో విజయం సాధించింది. అనంతరం అర్జెంటీనాతో జరిగిన తమ రెండో మ్యాచ్‌ను 1-1తో డ్రాగా ముగించారు.

**బ్యాడ్మింటన్‌లో ఫైనల్స్‌కు భారత్ జోడీ**

బ్యాడ్మింటన్ మెన్స్ డబుల్స్ గ్రూప్ స్టేజిలో భారత్ షట్లర్లు తమ విశ్వరూపాన్ని చూపుతున్నారు. ఇందులో భాగంగా సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ జోడీ ప్రత్యర్థులపై విరుచుకు పడుతున్నారు. ప్రత్యర్థి జట్టును ఉక్కిరిబిక్కిరి చేస్తూ గందరగోళానికి గురి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాత్విక్, చిరాగ్ జోడీ బ్యాడ్మింటన్‌లో క్వార్టర్ ఫైనల్స్‌లో దాదాపు చోటు సంపాదించింది.

**ఒలింపిక్స్‌లో కొత్త చరిత్రను లిచించిన మనిక**

భారత్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనిక బాత్రా అద్భుత ప్రదర్శనతో దూసుకు పోతోంది. అన్నా హార్సీపై విజయంతో ఆరంభించిన మనికా మహిళల సింగిల్స్ టేబుల్ టెన్నిస్ మ్యాచ్‌లో మూడో రౌండ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రపంచ 18వ ర్యాంకర్ ప్రతికా పవాడేపై గెలుపు సాధించింది. దీంతో మనిక బాత్రా ప్రీక్వార్టర్స్ ఫైనల్స్‌లోకి ప్రవేశించింది. దీంతో పాటు ఈ ఘనత సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. అత్యుత్తమ పోటీకి సాక్షిగా నిలిచిన ఈ మ్యాచ్‌లో 11-9 స్కోరుతో మనికా తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో భారత్ స్టార్ పూర్తి నియంత్రణ సాధించి 11-6తో సులభంగా గెలిచింది. మూడో సెట్‌లో ప్రీతికా పవాడే నుండి మంచి గట్టి పోరాటం ఎదురైంది. అయితే 11-9 స్కోరుతో మనిక సెట్‌ను సాధించింది. అలాగే చివరి సెట్‌లో ప్రితిక 7 పాయింట్లు సాధించగా, భారత్ స్టార్ 11 పాయింట్లు సాధించి గెలుపొందింది. దీంతో మనికా 4-0తో విజయం సాధిం ప్రిక్వార్టర్స్ ఫైనల్ రౌండ్‌లోకి ప్రవేశించింది. దీంతో ఒలింపిక్ క్రీడల చరిత్రలో సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు చేరిన తొలి భారతీయ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిగా మనికా నిలిచింది.

**క్వార్టర్స్‌లో నిష్క్రమించిన రోవర్ బాల్‌రాజ్**

రోవింగ్‌లో బాల్‌రాజ్ పన్వర్ మాత్రం నిరాశ పరిచాడు. పారిస్ వేదికగా హోరాహోరీగా జరిగిన క్వార్టర్స్ ఫైనల్స్ పోటీల్లో బాల్‌రాజ్ 5వ స్థానంలో నిలిచాడు. పారిస్ ఒలింపిక్స్‌లో తొలి రౌండ్ నుండి అద్భుతంగా రాణించిన బాల్‌రాజ్ భారీ అంచనాలతో క్వార్టర్స్‌లో పోటీ పడ్డాడు. అయితే శక్తినంతా కూడదీసికొని మరీ ప్రయత్నించినా సరే బెర్త్ సాధించ లేకపోయాడు. ఈ పోటీలో 7:05.10 నిముషాల్లో రేసు పూర్తి చేసి క్వార్టర్స్‌లోనే నిష్క్రమించాడు. దాంతో ఒలింపిక్స్‌లో సెమీ ఫైనల్‌లో అడుగు పెట్టిన తొలి రోవర్‌గా రికార్డును కొద్దిలో మిస్ అయ్యాడు. క్వార్టర్స్‌లో ప్రతీ గ్రూప్ నుండి టాప్-3లో నిలిచిన వాళ్లు సెమీస్‌కు అర్హత సాధించారు.

# ఆసియా కప్ టోర్నీకి ప్లాన్




### ఈ సారి భారత్ ఆతిథ్యం

**ఢిల్లీ:** ఆసియాకప్-2025టోర్నీలో మార్పు లు, చేర్పులు జరగనున్నాయి. ఈ టోర్నమెంట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుం డగా, ఈ సారి టోర్నీని టీ20 ఫార్మాట్‌లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు సమాచా రం. ఈ మేరకు దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను రూపొందించే పనిలో ఆసి యా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిమగ్న మైంది. గతంలోనూ 2016, 2022లలోన రెండు సార్లు నిర్వహించిన ఆసియా కప్ టోర్నమెంట్‌ను టీ20 ఫార్మాట్‌లోనే జరిగింది. అయితే గత ఏడాది 2023లో మాత్రం వన్డే ఫార్మాట్‌లో జరిగింది. ఆ ఎడిషన్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఈ నేపథ్యంలో ఈసారి కూడాటీ20 ఫార్మాట్‌లోనే నిర్వహించాలని ఆలో చన చేస్తోంది. అయితే ఆసియా కప్-2027 మాత్రం మళ్లీ వన్డే ఫార్మాట్‌లోకే మారిపోనుంది. ఆ ఏడాది ఎడిషన్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇక వచ్చే 2025 ఆసియా కప్ టోర్నీలో ఆరు జట్లుపాల్గొననున్నాయి. భారత్‌తోసహా,పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ నేరుగా అర్హత సాధిస్తాయి. ఇక ఆరో జట్టు క్వాలిఫయర్ రౌండ్ ద్వారా ఎంపిక అవుతుంది. ఇందులో నేపాల్, హాంకాంగ్, యునైటెడ్ అరబిక్‌ఎమిరేట్స్ మధ్యలో క్వాలిఫయర్ రౌండ్ ఉండనుంది. ఇక ఏసీసీ, వచ్చే ఎడిషన్ కోసం స్పాన్సర్లు, బ్రాడ్ కాస్టర్ పార్టనర్లను ఇప్పటికే అహ్వానించింది. కాగా మ్యాచ్‌ల నిర్వహణ కోసం స్టేడియాలపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఓ క్లారిటీ ఇస్తే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అందుకు తగినట్లుగా ఆసియా కప్ షెడ్యూల్‌ను ప్లాన్ చేయనుంది. ఇక వచ్చే ఏడాది టీమిండియా వరుస షెడ్యూల్‌తో బిజీగా ఉండనుంది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్, ఫిబ్రవరి, మార్చిలో ఛాంపియన్స్‌ట్రోఫీ, ఆ తర్వాత ఏప్రిల్, మే నెలలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఉండనుంది. మరోపక్క టీమిండియా జూన్, అగస్టులో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది తర్వాత సెప్టెంబరులో బంగ్లాదేశ్‌తో సిరీస్ ఉంది. వీటన్నింటి దృష్ట్యా ఆసియా కప్-2025ను అక్టోబరు నెలలో నిర్వహించేందుకు క్రికెట్ కౌన్సిల్ ఏర్పాట్లు చేస్తోంది.

# రికార్డుల వర్షంతో రెచ్చిపోయిన ట్రావిస్

### సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ప్లేయర్‌గా గుర్తింపు

**ఢిల్లీ:** టీ20 క్రికెట్ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ ట్రావిస్ హెడ్ సరికొత్త రికార్డు సృష్టించాడు.అదికూడా బ్యాక్‌టుబ్యాక్ 5అర్థ సెంచరీలు చేయడం విశేషం. అయితే ఈ రికార్డుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నది భారత్ క్రికెటర్ కావడం విశేషం. పైగా కావ్య మారన్ సన్ రైజర్స్ హైదరాబాద్ టీమ్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. అమెరికాలో తాజాగా జరిగిన మేజర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ వరుసగా 5 అర్థ సెంచరీలు సాధించి కొత్త చరిత్ర సృష్టించాడు. ఈ టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ తరపున ఆడిన హెడ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. లాస్ ఏంజెల్స్ నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 32 బంతుల్లో 54 పరుగులు చేసిన ట్రావిస్ హెడ్, ఆ తర్వాత ఎంఐ న్యూయార్క్‌తో జరిగిన మ్యాచ్‌లో 33 బంతుల్లో 54 పరుగులు చేశాడు. టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 22 బంతుల్లో 53 పరుగులు చేశాడు. అలాగే శాన్ ఫ్రాన్సిస్కోయూనికార్న్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 56,77పరుగులు చేశాడు. దీంతో వరుసగా 5 ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ సాధించిన రెండో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు గతంలో ఈ ఘనత సాధించిన ఆటగాడిగా డేవిడ్‌వార్నర్ నిలిచాడు.ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2019లో డేవిడ్ వార్నర్ వరుసగా 5 అర్థ సెంచరీలు చేశాడు. సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన వార్నర్ పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌లతో జరిగిన మ్యాచ్‌లలో హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇప్పుడు అమెరికన్ టీ 20 లీగ్‌లో ట్రావిస్ హెడ్, డేవిడ్ వార్నర్‌ల పేరిట వరుసగా 5 అర్థ సెంచరీల ప్రత్యేక రికార్డును సమం చేశాడు. దీంతో ఈ ఘనత సాధించిన 2వ ఆస్ట్రేలియన్‌గా నిలిచాడు.

# పెట్టుబడులకు మద్దతిచ్చే ప్రసక్తే లేదు

### పీయూష్ గోయల్

**న్యూఢిల్లీ, జులై 30:** పొరుగు దేశం నుంచి పెట్టుబడుల విషయంలో కేంద్రం తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది. ఆ దేశం నుంచి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలో పునరాలోచించే ఉద్దేశమేదీ లేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. బడ్జెట్‌కు ముందు ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో చైనా పెట్టుబడుల గురించి ప్రస్తావించిన నేపథ్యంలో గోయల్ ఈ విధంగా స్పందించారు. ఆర్థిక సర్వే తన కొత్త ఆలోచనలను, సొంత అభిప్రాయాలను ప్రస్తావిస్తుందని పేర్కొన్నారు. దానికి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ కట్టుబడబోదని, చైనా పెట్టుబడులను ప్రోత్సహించే ఆలోచన లేదని మంత్రి వెల్లడించారు. గల్వాన్ లోయలో 2020లో భారత్-చైనా సైనికుల మధ్య చోటు చేసుకున్న ఘర్షణ కారణంగా ఆ దేశంతో సంబంధాలుక్షీణించాయి. దీంతో టిక్‌టాక్, వియ్‌చాట్ వంటి 200 యాప్‌లను భారత్ నిషేధించింది. ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బివైడి నుంచి వచ్చిన పెట్టుబడి ప్రతిపాదనలనూ భారత్ తిరస్కరించింది. ఆ దేశం నుంచి ఎఫ్‌డిఐ నిబంధనలనూ కఠినతరం చేసింది. చైనాతో సరిహద్దు పంచుకుంటున్న దేశాల నుంచి వచ్చే ఎఫ్‌డిఐలకు ప్రభుత్వ అనుమతిని తప్పనిసరి చేసింది. ఈ క్రమంలోనే ఎంజి మోటార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో జెఎస్‌డబ్ల్యు గ్రూప్ 38 శాతం వాటా కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఓ వైపు చైనాతో ఘర్షణపూరిత వాతావరణం ఉన్నా, భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి చైనానే. 2023-24 ఆర్థికసంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం విలువ



118.4 బిలియన్ డాలర్లు కావడం విశేషం. ఇందులో దిగుమతుల విలువ సుమారు 101.7 బిలియన్ డాలర్లు. దీంతో రోజురోజుకూ ఆ దేశంతో వాణిజ్య లోటు పెరుగుతూ వస్తోంది. ఇదే అంశాన్ని ఆర్థిక సర్వే ప్రస్తావించింది. అయితే సోలార్ ప్యానెళ్లు, బ్యాటరీల తయారీ విషయాల్లో చైనా పెట్టుబడి నిబంధనలను ప్రభుత్వం సరళీకరించొచ్చంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పీయూష్ గోయల్ తన స్పందనను తెలియ చేయడం విశేషం.


# అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 30:** దేశీయ స్టాక్ మార్కెట్లలో దాదాపు దశాబ్ద కాలం తర్వాత తిరిగి లైమ్ లైట్‌లోకి వచ్చిన అనిల్‌అంబానీ తన సోదరుడితో సమానంగా సంపద ఉన్న స్థాయి నుంచి దివాలా స్థాయికి చేరుకున్నారు. వాస్తవానికిఆయన పెట్టిన కంపెనీలకు చెందిన రంగాలు ప్రస్తుతం దేశంలో ప్రధానరంగాలుగా మారాయి. అయితే భారీఅప్పులు కంపెనీలకు చేటు చేశాయి. ఈ క్రమంలో అనిల్ వ్యాపారాలు ప్రస్తుతం వరకు కొనసాగి ఉంటే అదానీ స్థానంలో ఉండేవారేమో. అయితే అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు గత కొన్ని రోజులుగా భారీ పతనం తర్వాత బుల్ ర్యాలీలో చేరాయి. దీంతో షేర్ ధర మళ్లీ రూ.200 మార్కును దాటింది. మంగళవారం ఇంట్రాడేలో స్టాక్ 3 శాతం పెరిగి రూ.205.70 స్థాయిలకు చేరింది. గడచిన నాలుగేళ్లలో స్టాక్‌తన పెట్టుబడిదారులకు ఏకంగా 2100 శాతం కంటే ఎక్కువ రాబడిని అందించింది. ఈ క్రమంలో స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.308 వద్ద ఉండగా, కనిష్ట ధర రూ.143.70గా ఉంది. స్టాక్ ధర జనవరి 4, 2008లో అత్యధికంగా రూ.2510.35 వద్ద ఉంది. అక్కడి నుంచి అనిల్ అంబానీ స్టాక్ 99శాతం పడిపోయి మార్చి 27, 2020లో రూ.9.20కి పడిపోయింది. ఇక మూడేళ్ల కాలాన్ని పరిశీలిస్తే, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ షేర్లు 167శాతం కంటే ఎక్కువ రాబడిని అందించాయి. జులై 30, 2021న అనిల్ అంబానీకి చెందిన కంపెనీ షేర్లు రూ.76.45 రేటు నుంచి జులై 30, 2024న కంపెనీ షేర్లు రూ.205.70 పెరిగాయి. 2024లో కంపెనీషేర్ల ధర జూన్5న కనిష్టమైనరూ.143.70 కి దిగజారింది. అక్కడి నుంచి తిరిగి బుల్స్ జోరులో చేరిన రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ షేర్లు దాదాపు 40శాతానికిపైగా ఎగబాకాయి. అలాగే 6 నెలల కాలంలో స్టాక్ దాదాపు 12శాతం పడిపోయాయి. మంగళవారం ఎన్ఎస్ఇలోస్టాక్‌ధర ఒక్కోటి రూ.202 వద్దకొనసాగింది. ప్రస్తుతంకంపెనీ మార్కెట్ విలువ రూ. 7,984గా ఉంది.




# ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మా ఐపిఒ షురూ..

**ముంబై, జులై 30:** ప్రముఖ ఔషధ తయారీ సంస్థ ఏకమ్స్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ ఐపిఒ ప్రారంభమైంది. ఆగస్టు 1 వరకు ఇన్వెస్టర్లు షేర్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఐపిఒ షేరు ధరల శ్రేణిని రూ.646-679గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,857 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. రూ.680 కోట్ల విలువ చేసే కొత్త షేర్లతో పాటు రూ.1,177 కోట్ల విలువతో కూడిన 1.73 కోట్ల ఈక్విటీలను ఆఫర్ ఫర్ సేల్ కింద ఐపిఒలో ఏకమ్స్ డ్రగ్స్ అందుబాటులో ఉంచింది. రూ.15 కోట్ల విలువ చేసే షేర్లను తమ ఉద్యోగులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేసింది. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, నిర్వహణ మూలధన అవసరాలకు ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. మరికొన్ని నిధులను ఇతర కంపెనీల కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగిస్తామని వెల్లడించింది. మిగిలిన వాటిని కార్పొరేట్ అవసరాలకు వాడుకుంటామని పేర్కొంది. పబ్లిక్ ఇష్యూ పూర్తయిన తర్వాత ఏకమ్స్ డ్రగ్స్ కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ రూ.10,697 కోట్లుగా ఉంటుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేశాయి. ఐపిఒ పరిమాణంలో




75శాతం అర్హత గత సంస్థాగత ఇన్వెస్టర్లు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లు, మిగిలిన 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు ఇవ్వనున్నట్లు కంపెనీ తెలిపింది. ఇన్వెస్టర్లు రూ.14,938తో కనీసం 22 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐసిఐసిఐ సెక్యూరిటీస్, యాక్సిస్ కేపిటల్, సిటీ గ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, యాంబిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ కంపెనీ ఐపిఒకి లీడ్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 30:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా ఫ్లాట్‌గానే ముగిసాయి. గరిష్టాల వద్ద మరోసారి అమ్మకాల ఒత్తిడి ఎదురవడంతో ఉదయం లాభాల్లోకి వెళ్లిన సూచీలు, స్వల్ప లాభాలకే పరిమితమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు దీనికి తోడయ్యాయి. ముఖ్యంగా అమెరికా ఫెడ్ సమావేశం వేళ వడ్డీరేట్లపై ఫెడ్ ఏం నిర్ణ యం తీసుకుంటుదనేది అంతర్జాతీయ మార్కెట్లు ఆసక్తిగా గమనిస్తు న్నాయి. ఈ సారికి వడ్డీరేట్లలో కోత ఉండకపోవచ్చన్నది మార్కెట్ విశ్లేషకుల అంచనా. చివరికి సెన్సెక్స్ 99.56 పాయింట్లు పెరిగి 81,45540 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 21.20 పాయింట్లు పెరిగి 24,857.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.80గా ఉంది. టాటా మోటార్స్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీ ఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో చమురు ధర కాస్త దిగొచ్చింది. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 79.73 డాలర్లు పలుకుతోంది. బంగారం ఔన్సు 2388 డాలర్ల వద్ద ట్రేడయింది.



# వాణిజ్యం

# ఇన్వెస్టర్ల ప్రశ్నలకు సెబి ఎఐతో జవాబులు

**ముంబై, జులై 30:** దేశంలో రిటైల్ ఇన్వెస్టర్ల పార్టి సిపేషన్ పెరుగుతున్న వేళ దానికి తగినట్లుగా వారి కోసం మార్కెట్ రెగ్యులేటర్ సాంకేతికతను ప్రవేశపెడుతోంది. ప్రజలకు ఉండే అనేక అనుమానాలను నివృత్తి చేసేం దుకు తాజాగా ఏఐ టెక్నాలజీని అందిపుచ్చు కుంది. వివరాల్లోకి వెళితే మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్‌ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) పెట్టుబడిదారుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ 'సేవా'ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన బీటా వెర్షన్ ఇటీవలే ప్రారంభించబడింది. ఇన్వెస్టర్ల భద్రత ను దృష్టిలో పెట్టుకుని దీనిని సెబి రూపొందించింది. స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లు తమకు ఉన్న అనుమానాలు, ప్రశ్నలకు ఈ చాట్‌బాట్ సమాధానాలను క్షణాల్లో అందిస్తోంది. మోసాల గురించి నివేదించడం, వాటా పరిష్కారాలకు సంబంధించిన ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ ఇన్వెస్టర్లకు తన సమాధానాల ద్వారా గైడ్ చేయనుంది. కొత్తగా అందుబాటు లోకి వచ్చిన 'సేవా' చాట్‌బాట్‌ను వినియోగ దారులు సెబి వెబ్‌సైట్‌లో ఉపయోగించవచ్చు. సెబి జూన్‌లో సారథి యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్‌లో ఫైనాన్షియల్ కాలిక్యులేటర్ కూడా ఉంది. వీటిలో కెవైసి విధానాలు, మ్యూచువల్ ఫండ్స్, ఇటిఎఫ్‌లు, స్టాక్ మార్కెట్‌లో షేర్ల కొనుగోలు అమ్మకం, పెట్టుబడిదారుల ఫిర్యాదుల పరిష్కార విధానం, ఆన్‌లైన్ వివాద పరిష్కారం మొదలైనవి ఉన్నాయి. అలాగే ఇన్వెస్టర్లకు పర్సనల్ ఫైనాన్స్ ప్లానింగ్‌లో సహాయంచేయడానికిరూపొందించబడిన యాప్‌లో అనేక వీడియోలు కూడా అందుబాటులో ఉన్నాయి.




# విస్తారా ఉద్యోగులకు వీఆర్ఎస్

**న్యూఢిల్లీ, జులై 30:** టాటా గ్రూప్, సింగపూర్ ఎయిర్ లైన్స్ జాయింట్ వెంచర్‌అయిన విస్తారా విమానయాన సంస్థ ఉద్యోగులకు వాలెంటరీ రిటైర్మెంట్ స్కీమ్‌ను (వీఆర్ఎస్) ప్రకటించింది. దీంతో పాటు వాలెంటరీ సెపరేషన్ స్కీమ్‌నూ తీసుకొచ్చింది. నాన్ ఫ్లయింగ్ స్టాఫ్‌కు దీన్ని వర్తింపచేయనుంది. ఎయిరిండియాతో విలీనం వేళ ఈ స్కీమ్‌లను ప్రకటించడం విశేషం. వీటికి దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 23 వరకు ఉద్యోగులకు అవ కాశం ఇచ్చింది. విస్తారాలో పర్మి నెంట్, కాంట్రాక్ట్ ఉద్యో గులు కలుపుకొని 6,500 మంది వరకు ఉంటా రు. వీరిలో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న నాన్ ఫ్లయింగ్ పర్మినెంట్ స్టాఫ్‌కు వీఆర్ఎస్‌ను ప్రకటించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బందిని మినహాయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనిపై విస్తారా అధికారికంగా స్పందించలేదు. విలీనంవేళ ఎయిరిండియా ఈ నెలలోనే ఈతరహా వీఆర్ఎస్‌ను ప్రకటించగా, తాజాగా విస్తారా కూడా ఈ స్కీమ్‌ను ప్రకటించడం విశేషం. ఎయిరిండియా, విస్తారాలో కలిపి 23 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. ఈ రెండు సంస్థల విలీనం సుమారు 600 మంది నాన్ ఫ్లయింగ్‌స్టాఫ్‌పై ప్రభావం పడనుందని తెలుస్తోంది. ఇలా ఉద్యోగం కోల్పోయిన వారికి ఎయిరిండియా గ్రూప్, టాటా కంపెనీల్లో ఉద్యోగా వకాశాలు కల్పిస్తారు. మరో వైపు విలీనం అనంతరం ఎయిరిండియా అతిపెద్ద విమానయాన సంస్థగా అవతరించనుంది. అందులో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు 25.1 శాతం వాటా దఖలుపడనుంది. ఇప్పటికే ఈ విలీనానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.